RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam





# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 10 || సంచిక : 179 || గుంటూరు || బుధవారం, డిసెంబర్ 11, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12

# నేటి నుంచి కలెక్టర్ల సమావేశం



- పాలనాధికారులకు రెండు రోజుల పాటు దిశా నిర్దేశం చేయనున్న సీఎం
- ఆరు నెలల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్, నూతనంగా తీసుకొచ్చిన పాలసీలు, వంటి అంశాలపై సీఎం దిశానిర్దేశం
- రానున్న నాలుగున్నరేళ్ళ ఏ విధమైన లక్ష్యాలతో ముందుకెళ్లాలన్న అంశంపై చర్చ
- 26 జిల్లాల కలెక్టర్లు, 40 శాఖల అధిపతులతో జరిగే ఈ సదస్సులో వారి అభిప్రాయాలను తెలుసుకోనున్న సీఎం
- గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం ఒకే ఒకసారి మాత్రమే కలెక్టర్లతో సమావేశం నిర్వహించగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఆరు నెలల్లోనే రెండవ సారి సమావేశం కావడం విశేషం

**అమరావతి**

కలెక్టర్ల సమావేశం వెలగపూడి సచివాలయంలో సీఎం చంద్ర బాబు నాయుడు అధ్యక్షతన బుధ, గురువారాల్లో ఈ సదస్సు జరగనుంది. ఆరు నెలల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్, నూతనంగా తీసుకొచ్చిన పాలసీలు, వంటి అంశాలపై సీఎం దిశానిర్ధేశం చేయనున్నారు. రానున్న నాలుగున్నరేళ్ళ ఏ విధమైన లక్ష్యాలతో ముందుకెళ్లాలన్న అంశంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. 26 జిల్లాల కలెక్టర్లు, 40 శాఖల అధిపతులతో జరిగే ఈ సదస్సులో వారి అభిప్రాయాలను సీఎం తెలుసుకోనున్నారు. అయితే గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం ఒకే ఒకసారి మాత్రమే కలెక్టర్లతో సమావేశం నిర్వహించగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఆరు .



## అసలు జగన్‌కు మతిస్థిమితం ఉందా

- అసలు దిశాచట్టం అమలులో ఉందా?
- వైసీపీ హయాంలో ఎన్ని ట్రయిల్స్ జరిపారు? ఎంత మందికి శిక్ష వేశారు?
- కార్మిక శాఖామంత్రి మంత్రి వాసంశెట్టి సుభాష్
- అసెంబ్లీలో తీర్మానం చేసి చప్పట్లు కొట్టారు తప్ప గత ప్రభుత్వం దిశాచట్టం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదు

**అమరావతి**

మాజీ సీఎం వైఎస్ జగన్ దిశాచట్టం గురించి మాట్లాడుతూ మంత్రి లోకేష్, హెూంమంత్రి గురించి మాట్లాడారని.. అసలు దిశాచట్టం అమలులో ఉందా? వైసీపీ హయాంలో ఎన్ని ట్రయిల్స్ జరిపారు? ఎంత మందికి శిక్ష వేశారు? అని కార్మిక



## 17న మంగళగిరికి రాష్ట్రపతి

### విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సీఎస్ ఆదేశం

**అమరావతి**

ఈనెల 17వతేదీన మంగళగిరి ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రథమ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రానున్న నేపథ్యంలో అందుకు సంబంధించి విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సిఎస్ ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ దేశ ప్రథమ పౌరురాలైన రాష్ట్రపతి రాష్ట్ర పర్యటన విజయవంతం చేసేందుకు ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం ఏ చిన్నపాటి పొరపాట్లకు ఆస్కారం లేని రీతిలో కట్టుదిట్టమైన .



## రాజ్యసభ స్థానాలకు నామినేషన్ వేసిన కూటమి అభ్యర్థులు

- ఏపీలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలు
- నిన్న కూటమి అభ్యర్థులను ప్రకటించిన సీఎం చంద్రబాబు
- నామినేషన్ వేసిన బీదా మస్తాన్ రావు, సానా సతీశ్, ఆర్.కృష్ణయ్య
- ఏకగ్రీవంగా ఎన్నిక కానున్న కూటమి అభ్యర్థులు



## ఉత్తరాదిపై చలి పంజా

- పడిపోయిన ఉష్ణోగ్రతలు
- ఢిల్లీ సహా పలు ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు చలికి గజగజ
- పలుచోట్ల దట్టమైన పొగమంచు
- గరిష్టంగా 10 డిగ్రీల సెల్సియస్, కనిష్టంగా మైనస్ 2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు



## ఇప్పటికైనా మీ ముసుగు తీయండి సార్

- ఏపీ సీఎం చంద్రబాబుపై షర్మిల ధ్వజం
- కడప స్టీల్ ప్లాంట్ కడతారా ? కట్టరా?
- ప్రతిపాదన వస్తే ఆలోచన చేస్తామని చెప్పడం ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలతో బీజేపీ చెలగాటం ఆడుతుంది
- అసలు ప్లాంట్ ప్రతిపాదనే తమ దగ్గర లేదని అపహాస్యం చేసినట్లు మాట్లాడటం నిజంగా సిగ్గుచేటు

**విజయవాడ**

కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై కేంద్ర మంత్రి %ఎణ% కుమారస్వామి చేసిన వ్యాఖ్యలు మరోసారి ఏపీ ప్రజలను అవమానించినట్లే అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఆ వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. అసలు ప్లాంట్ ప్రతిపాదనే తమ దగ్గర లేదని అపహాస్యం చేసినట్లు మాట్లాడటం నిజంగా సిగ్గుచేటు అని విమర్శించారు. ప్రతిపాదన వస్తే ఆలోచన చేస్తామని చెప్పడం ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలతో బీజేపీ చెలగాటం ఆడుతుంది అనడానికి నిదర్శనమని చెప్పారు. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ఎంపీలు మౌనంగా ఉండటం వారి చేతకానితనానికి అద్దం పడుతుందని ధ్వజమెత్తారు.

# ఆ బాధ్యత మీరే తీసుకోవాలి



- పవన్ కల్యాణ్‌కు ఉండవల్లి రిక్వెస్ట్
- బీజేపీతో కలిసి అధికారంలో ఉండటంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సినవన్నీ రాబట్టుకోవడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- సుప్రీంకోర్టులో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర విభజన అంశాన్ని కూడా ఒక కొలిక్కి తీసుకురావాలని విజ్ఞప్తి
- పార్లమెంటు ఉభయ సభల్లోనూ విభజన జరిగిన తీరు, తద్వారా మనకు జరిగిన అన్యాయంపై చర్చకు నోటీసులు ఇప్పించాలి

**అమరావతి**

రాష్ట్ర విభజన కారణంగా ఏపీకి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే బాధ్యతను తీసుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ కోరారు. బీజేపీతో కలిసి అధికారంలో ఉండటంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సినవన్నీ రాబట్టుకోవడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ మేరకు నాలుగు పేజీలతో కూడిన సుదీర్ఘ లేఖను పవన్‌కల్యాణ్‌కు ఉండవల్లి రాశారు. సుప్రీంకోర్టులో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర విభజన అంశాన్ని కూడా ఒక కొలిక్కి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు ఏవిధంగా అన్యాయం జరిగిందో దేశ ప్రధాని, హెూంమంత్రిలు పలుపార్లు పార్లమెంటులో ప్రస్తావించారు కానీ.. మన రాష్ట్ర ఎంపీలు మాత్రం దీనిపై .



## కేబినేట్ భేటి ముందుకు జమిలి ఎన్నికల బిల్లు

- రానున్న సాధారణ ఎన్నికలు.. జమిలిగానే జరపాలని ప్రధాని మోదీ వ్యూహాత్మంగా అడుగులు
- తదుపరి ఎన్నికలపై ఇప్పటికే ప్రధాని మోదీ కార్యచరణ ప్రారంభించారని ఎన్డీఏలోని కీలక భాగస్వామి, టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం
- ఒకే దేశం.. ఒకే ఎన్నికకు సంబంధించిన ముసాయిదా బిల్లును కేంద్ర న్యాయ శాఖ రూపకల్పన చేసే పనిలో నిమగ్నం
- ఇక 2027లో దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించేలా మోదీ సర్కార్ పావులు



## రాజ్యసభ ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

- పార్లమెంటరీ చరిత్రలోనే తొలిసారి.. 71 మంది ఎంపీల సంతకాలతో నోటీసు
- పక్షపాతంగా వ్యవహరిస్తున్నారంటూ ఆక్షేపణ
- తీర్మానం ఆమోదానికి అవకాశం లేనట్టే
- 14 రోజుల ముందుగా నోటీసు ఇస్తేనే ఛాన్స్
- మరో 8 రోజుల్లోనే ముగిసిపోనున్న ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలు

# సంపాదకీయం

## కేరళ ప్రజలకు అండగా నిలుద్దాం

నూరు శాతం అక్షరాస్యత, 77 ఏళ్ళ ఆయు: ప్రమాణం సాధించిన, మహిళా సాధికారత, విద్యా, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన, స్థానిక సంస్థలకు విధులు, నిధులు వికేంద్రీకరించి సుపరిపాలన అందించడంలో దేశంలో అగ్ర స్థానంలో పయనిస్తున్న రాష్ట్రం కేరళ. సిపిఎం నాయకత్వంలోని వామపక్ష ప్రభుత్వం ప్రజానుకూల విధానాలను అమలు చేస్తున్నది. ఆర్‌ఎస్ఎస్ అండదండలతో వివిధ రాష్ట్రాలపై మతోన్మాదాన్ని రుద్ది రాజకీయ పబ్బం గడపుకొనేందుకు పూనుకుంటున్న మనువాదులకు కేరళ వామపక్ష ప్రభుత్వం కొరకరాని కొయ్యగా ఉంది. అందుకే ఆ రాష్ట్రంపై కేంద్ర బిజెపి ప్రభుత్వం కక్షగట్టి లక్ష కోట్లకు పైగా రావాల్సిన న్యాయమైన వాటా ఇవ్వకుండా ఆ రాష్ట్ర అభివృద్ధిని అస్థిర పరిచేందుకు కుయుక్తులు పన్నుతున్నది. దేశాన్నే కలిచివేసిన వయనాడ్ వరదల్లో మరణించిన వారికి కేంద్రం పైసా ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో ఈ 11వ తేదీన దేశ వ్యాప్తంగా వివిధ ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక వాదుల నాయకత్వంలో జరుగుతున్న కేరళ సంఘీభావ కార్యక్రమానికి అన్ని తరగతుల ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఏర్పడింది. 1957లో భారతదేశంలోనే మొట్టమొదట కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిన రాష్ట్రం కేరళ. ఈఎంఎస్ నంబూద్రిపాద్ నాయకత్వంలో భూసంస్కరణలు అమలు చేసి 36 లక్షల మంది పేదలకు, కౌలురైతులకు భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టు ప్రభుత్వానిది. కమ్యూనిస్టు పాలనను ఓర్వలేని, భూస్వాముల తొత్తుగా ఉన్న ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ళు తిరగక ముందే వామపక్ష ప్రభుత్వాన్ని రద్దు చేసింది. అయినా ప్రజలు తిప్పికొట్టి వామపక్ష ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తెచ్చుకున్నారు. అందుకే నాటి నుండి నేటి వరకు కేరళలో కమ్యూనిస్టులు ఓడినా, గెలిచినా ప్రజల కోసం పనిచేస్తున్నారు. కేరళ గత 7 సంవత్సరాలుగా అన్ని రంగాల్లో పురోగమిస్తూ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలుస్తోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రణాళిక బడ్జెట్‌లో 28 శాతం స్థానిక సంస్థల నిధులు కేటాయిస్తుంది. ఇవిగాక సాధారణ పరిపాలన కోసం రెవెన్యూ ఆదాయంలో 6.5 శాతం వాటా పంచాయతీలకు ఇస్తుంది. ఏ రాష్ట్రంలో లేని విధంగా స్థానిక సంస్థలకు విధులు, నిధులు కేటాయించి గ్రామ పంచాయతీలను స్థానిక ప్రభుత్వ సచివాలయాలుగా మార్చివేసింది. అన్ని రాష్ట్రాలలో కనీసం తాగునీటికి, విద్యుత్ బల్బులకు నిధులు లేక కునారిల్లుతుంటే కేరళలో ప్రతి పంచాయతీకి కోట్లలో రాష్ట్ర బడ్జెట్ నుండి నిధులు సమకూరుతున్నాయి. ప్రతి పంచాయతీ ఆఫీస్‌లో 18 నుండి 20 మంది వరకు ప్రభుత్వ సిబ్బంది ఉన్నారు. మన రాష్ట్రంలోని ఆర్డీవో ఆఫీస్ స్థాయిలో అక్కడి పంచాయతీ కార్యాలయం ఉంటుంది. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ మహిళలకు కేటాయించి సర్వ అధికారాలు ఇస్తున్నారు. అందుకే ఎక్కడా లేనంతగా మహిళా సాధికారత కేరళలో కన్పిస్తుంది. ఒకనాడు ఆహార ధాన్యాల కొరత ఎదుర్కొన్న రాష్ట్రం కేరళ. పరిమితమైన భూమి, కొండకోనల్లో సుగంధ ద్రవ్యాలు, వాణిజ్య పంటలకే పరిమితమైన రాష్ట్రం నేడు ఆ రాష్ట్ర ప్రజలకు ఆహార ధాన్యాలు, కూరగాయలు ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడానికి కృషి చేస్తున్నది. 2019లో ఎకరాకు 2,547 కేజీల వరి పండిస్తే నేడు 3,073కు పెరిగింది. కూరగాయలు 7.25 మెట్రిక్ టన్నుల నుండి 14.9 మెట్రిక్ టన్నులకు పెరిగింది. రైతాంగానికి ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటీ సహాయం వల్లనే ఇది సాధ్యమైంది. నేడు వరికి రూ.2800 మద్దతు ధర ఇస్తుందంటే రైతుల పట్ల, రాష్ట్ర ప్రజల పట్ల వామపక్ష ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతుంది. 2020-21లో ప్రపంచాన్నే వణికించిన కరోనా సమయంలో దేశంలో ఎక్కడా లేని విధంగా 2013లో ఆహార భద్రతా చట్టం అమలు చేసిన రాష్ట్రం కేరళ. 'అతిజీవనం కేరళీయం' పథకాన్ని ప్రవేశ పెట్టి 80 లక్షల కుటుంబాలకు 17 రకాల నిత్యావసర సరుకులు అందించి ప్రజల ప్రాణాలను కాపాడింది. ఆ రాష్ట్ర ప్రజలనే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వెళ్ళిన వారిని వలస కార్మికులు అనకుండా గెస్ట్ వర్కర్లుగా నామకరణం చేసి అందరికీ తమ ప్రజల మాదిరిగానే నిత్యావసర సరుకులు అందించి ఆదర్శంగా నిలిచింది.

వ్యవసాయ కార్మికులకు, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తున్నది. గుజరాత్ మోడల్ అని చెప్తున్న బిజెపి పాలిత రాష్ట్రంలో సగటు వేతనం రూ.300 ఉంటే కేరళలో రూ.720 ఉంది. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం ద్వారా రైతు, కూలీల మధ్య సుహృద్భావ సంబంధాలు ఏర్పరించింది. కూలీలు పని చేసిన రోజే రైతు దగ్గర డబ్బులు లేకపోతే పంచాయతీలే కూలీలకు వేతనాలు చెల్లిస్తాయి. రైతు తమ దగ్గర ఉన్నప్పుడు పంచాయతీకి చెల్లిస్తాడు. ప్రతి రైతు సంక్షేమ బోర్డుకి 10 నుంచి 15 రూపాయలు నిధి చెల్లించాలి. కూలీ రూ.2 చెల్లించాలి. ప్రభుత్వం తమ వాటా చెల్లిస్తుంది. ఈ డబ్బుతో వ్యవసాయ కార్మిక కుటుంబాలకు ఆర్థిక సహాయం, 60 ఏళ్ళు దాటిన వారికి పెన్షన్ సంక్షేమ బోర్డు ద్వారా అందిస్తారు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమ పాళ్లలో అమలు జరపడానికి 83 వేల కోట్లతో నవ కేరళ నిర్మాణాన్ని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం చేపట్టింది. సహకార రంగానికి పెట్టింది పేరైన కేరళలో స్థిరమైన అభివృద్ధిని నిర్ధారించే ఉద్దేశంతో సహకార రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నది. లక్ష కోట్లతో కేరళ కోఆపరేటివ్ బ్యాంక్‌ను ప్రారంభించింది. గ్రామీణ పేదలకు వేల కోట్లు అప్పులు ఇస్తున్నారు. కాని ఈ వ్యవస్థను దెబ్బ తీయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. దేశంలో గుజరాత్ మోడల్ అని చెప్తున్న మోడీ ఆ రాష్ట్రంలో 10 వేల లోపు ఉద్యోగాలు ఇస్తే కేరళలో విజయన్ ప్రభుత్వం 3 లక్షల ఉద్యోగాలు కల్పించింది. మన దేశానికి కావాల్సింది కేరళ మోడల్. లౌకికతత్వానికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు కేరళ మార్గదర్శకంగా నిలుస్తున్నది. కుల, మతాలకు అతీతంగా సోదరభావంతో మెలిగే కేరళ ప్రజల మధ్య కలహాలు సృష్టించడానికి ఆర్‌ఎస్ఎస్, బిజెపి ఎన్ని కుట్రలు పన్నినా వారి ఆటలు సాగడం లేదు. గ్రామీణ భారతంలో అంటరానితనం విలయ తాండవం చేస్తుంటే కేరళ అందుకు భిన్నంగా దళితులను దేవాలయ పూజారులుగా నియమించి చరిత్ర సృష్టించింది. దళిత వ్యక్తిని దేవాదాయ శాఖ మంత్రిగా నియమించింది. ఇటువంటి రాష్ట్రాన్ని ఛిన్నాభిన్నం చేయడానికి ఆర్‌ఎస్ఎస్ కనుసన్నల్లో నడుచుకునే కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ప్రజలకు అంకితమై పని చేస్తున్న కేరళ వామపక్ష ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలందరిపైనా ఉంది. ఆ రాష్ట్రానికి సంఘీభావం తెలియచేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ, రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రతిఘటనకు పూనుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

# పల్నాటి వీరుల ఆరాధన ఉత్సవాలను రాష్ట్ర పండగలా నిర్వహించాలి



చరిత్రలో యుద్ధాలెన్ని జరిగినా, కారెంపూడిలో 12వ శతాబ్దంలో జరిగిన పల్నాటి యుద్ధం మాత్రం నేటికీ ప్రజల హృదయాంతరాల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంది. ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు అంటే పౌరుషం గుర్తుకు రాక మానదు. పౌరుషలకు ప్రతీకగా పల్నాటి సీమకు పేరుంది. అధికారం కోసం, ఆధిపత్యం కోసం జరిగిన పల్నాటి యుద్ధం చరిత్రలో నిలిచిపోయింది. మాచర్ల, గురజాల రాజ్యల దాయాదుల పోరే పల్నాటి యుద్దానికి ప్రధాన కారణం. వెయ్యేళ్ల నాటి చారిత్రక దర్పణం పల్నాటి యుద్ధం.పల్నాడు అనే పేరు రావడానికి అనేక కారణాలు ప్రచారంలో ఉన్నాయి. తొలుత పల్లవులు పాలించిన ప్రాంతం కాబట్టి పల్నాడు అన్నారని కొందరు, పలు గ్రామాల సమూహం కనుక పల్నాడు అయ్యిందని ఇంకొందరు చెబుతున్నారు. 17వ శతాబ్ది మధ్యభాగంలో జీవించిన వీరభద్ర కవి పల్నాటి యుద్ధ చరిత్రను కావ్యంగా రాశారు. సి.పి. బ్రౌన్ వీరుల గాథను తాళపత్ర రూపంలో కొంత సేకరించారు. శ్రీనాథ విరచిత పల్నాటి చరిత్రను అక్కిరాజు ఉమాకాంతం 1911లో ప్రచురించారు. ఆ తర్వాత 1961లో పింగళి లక్ష్మీకాంతం శ్రీనాథ కావ్య మూలంగా పల్నాటి చరిత్ర ద్విపదను వెలువరించారు.

1962కి ముందు పల్నాడు పేరుతో అసెంబ్లీ నియోజకవర్గం కూడా ఉండేది. అప్పట్లో కాసు బ్రహ్మానందరెడ్డి పల్నాడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఇప్పుడు గురజాల, మాచర్ల నియోజకవర్గ ప్రాంతాలుగా ఉన్న వాటిని పల్నాడు నియోజకవర్గంగా పేర్కొన్నారు. ప్రస్తుతం కారంపూడిగా పిలుస్తున్న కార్యంపూడి కేంద్రంగా క్రీ. శ 1176 నుంచి 1182 వరకూ యుద్ధం జరిగినట్టుగా చరిత్ర చెబుతోంది. దానినే పల్నాటి యుద్ధంగా భావిస్తారు. వారసత్వ విషయంలో నలగామరాజు తో పాటుగా నరసింహ, మలిదేవుల మధ్య కూడా మనస్పర్ధలు వస్తాయి. ఈ నేపథ్యంలో ఇరు వర్గాలకు బ్రహ్మనాయుడు, నాగమ్మ చెరోవైపునా నాయకత్వం వహిస్తారు. నేటికీ మాచర్ల ప్రాంతంలో బ్రహ్మనాయుడిని ఆరాధిస్తుంటే, గురజాలలో నాగమ్మని పూజిస్తారు. నాగమ్మ పుట్టినిల్లు తెలంగాణలో ప్రస్తుత ధర్మపురి నియోజక వర్గంలో పెగడపెల్లి మండలంలోని ఉన్న ఉన్న కొండగట్టు సమీపంలోని ఆరవిల్లి కావడం గమనార్హం.వైష్ణవం ద్వారా ప్రజలలో సమసమాజ స్థాపనకు బ్రహ్మన్న కృషి చేస్తే, శైవమతాన్ని ప్రబోధిస్తూ నాగమ్మ పల్నాడులో ముఖ్య స్థానం సంపాదించింది. ఈ క్రమంలో పల్నాటి రాజ్యం రెండు ముక్కలు అయింది. అలుగురాజు మొదటి భార్య సంతానమైన నలగామరాజుకు గురజాల, రెండవ భార్య సంతానమైన మలిదేవులకు మాచర్ల రాజ్యాంగా పంపకాలు జరిగాయి. మాచర్ల రాజ్యానికి మంత్రిగా బ్రహ్మనాయుడు గురజాల రాజ్యానికి నాయకురాలు నాగమ్మ మంత్రిగా పనిచేసింది. నాయకురాలు నాగమ్మ, బ్రహ్మనాయుడు రాగద్వేషాల మధ్య దాయాదుల మధ్య పోరే మహాభారతాన్ని తలపించేదే పల్నాటి యుద్ధం. పల్నాడులో వీరుల ఆరాధనోత్సవాలు. రాజుల దాయాదుల పోరు, అమాత్యుల మతాల పోరు పల్నాటి యుద్ధ నేపథ్యం. కారంపూడిలో యుద్ధం జరిగిన ప్రదేశంలో మరణించిన వీరుల పేరుతో గుడి ఉంది. దానిని వీర్ల గుడి అని పిలుస్తారు. రోమ్ చరిత్ర తర్వాత యుద్ధ వీరులను పూజించే సంప్రదాయం పల్నాడులోనే ఉంటుందని కొందరు చెబుతుంటారు. నాటి రాజులు వాడిన కత్తులు వారి గుర్తుగా నాటిన వీర నాయకుల శిలాలు కారెంపూడిలోనే వీర్ల దేవాలయంలో పలనాటి చరిత్రకు సజీవ సాక్షులుగా దర్శనమిస్తుంటాయి. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం లోని కారంపూడి కేంద్రంగా పౌరుషాల పురిటిగడ్డ పలనాటి సీమ నాటి రణ క్షేత్రమే ఒకప్పటి కార్యమపూడి నేటి కారంపూడి యుద్ధంలో అసురుబాసిన వీరులను స్మరించుకుంటూ ఆనాటి యుద్ధ విశేషాలను పల్నాటి వీరారాధన ఉత్సవాల పేరుతో ఐదు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తారు. తెలుగు రాష్ట్రాలలోని 11 జిల్లాల నుండి వీరాచారవంతులు, కన్నమనీయుడులు, పెన్న పెద్దలు ఈ ఉత్సవాలలో పాల్గొంటారు. కారంపూడి చేరుకొని నాగులేరులో స్నానమాడి వీర్ల గుడిలో చెన్నకేశవ స్వామి గుడి, అంకాళమ్మ గుడిలో మొక్కులు తీర్చుకుంటారు. కారంపూడి నాగులేరు వద్దనే గల రణభూమిలో పల్నాటి యుద్ధ సమయంలో కార్తీక అమావాస్య నుండి ఐదు రోజుల పాటు యుద్ధం జరిగింది. ఈ నేపథ్యంలోనే పల్నాటి వీరారాధన ఉత్సవాలు ఐదు రోజులు జరుగుతాయి. కార్తీకపౌర్ణమి నాడు పోతురాజుకు పడిగాం కట్టి ఉత్సవాలకు అంకురార్పణ ప్రారంభం అవుతుంది. ఆ తరువాత కార్తీక అమావాస్య రోజున ఈ ఉత్సవాలను ప్రారంభిస్తారు. రచగావు, రాయబారం, మందపోరు, కోడిపోరు, కల్లిపాడు అనే నామాలతో ఈ ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతాయి. బ్రహ్మనాయుడు ఆశయసిద్ది కోసం యుద్ధంలో మరణించిన 66 వీరనాయుకులకు గుర్తులుగా 66 వీరకల్లును ప్రతిష్ఠించి వీరాచార పీఠాన్ని స్వయంగా బ్రహ్మనాయుడే స్థాపించి ఆ బాధ్యతను పిడుగు వంశం వారికే అప్పచెప్పినట్లు చరిత్ర చెబుతోంది. ఇప్పటికీ పిడుగు వంశం వారే పీఠాధిపతులుగా వ్యవహరిస్తున్నారు. వంశపారంపర్యంగా పిడుగు వంశం వారే ఈ ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. వీరాచారపీఠం ఉన్నదే గుంటూరు జిల్లా పల్నాడు ప్రాంతంలోని కారంపూడి పట్టణంలో నాగులేరు ఒడ్డున ఉన్న వీర్లదేవాలయం. ఈ గుడి

యుద్ధంలో వీరులుగా నిలిచిన అమరులను స్మరించుకునేందుకు వీర్లదేవాలయం నిర్మించారని, అర్చకులుగా మాలదాసరులైన పిడుగు వంశీకులను, చాకలి, మంగలి, గొల్లలను సేవకులుగాను నియమించినట్లు, వీరుల ఉత్సవాల బాధ్యతను పిడుగు వంశం వారికే సాక్షాత్తు బ్రహ్మనాయుడు అప్పగించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తుంది. కారెంపూడి గ్రామంలోని నాగులేరు గ్రామం ఒడ్డున 1182 లో సోదరులు నలగామ రాజు మలిదేవ రాజు మధ్య జరిగిన ప్రసిద్ధ పల్నాటి యుద్ధం గుర్తుగా ఈ ఉత్సవాలు ఏటా నిర్వహిస్తారు. పల్నాటి ఉత్సవాలు ఐదు రోజుల పాటు జరుగుతాయి. మొదటి రోజైన పోతురాజుకు మేకపోతు నైవేద్యం సమర్పించడంతో రాచగావు ప్రారంభం అవుతుంది. రెండవ రోజు రాయబారం పేరుతో... : అరణ్యవాసనంతరం తమ మాచర్ల రాజ్యాన్ని తమకు అప్పగించాలని బ్రహ్మన్న మలిదేవదులు నాగమ్మ నలగామరజుల వద్దకు అలరాజును రాయబారిగా పంపడమే రాయబారం. మూడవ రోజు మంద పోరు... బ్రహ్మన్న మళ్లీ దేవాదుల అరణ్యవాసం చేస్తున్న సమయంలో వారి గోసంపదను నాగమ్మ వర్గీయులు తరలించకపోవడమే మంద పోరు. నాలుగవ రోజు కోడిపోరు... పల్నాటి వీరారాధన ఉత్సవాల్లో ముఖ్య ఘట్టం కోడి పోరు. పాడిపంటలతో తులతూగుతున్న బ్రహ్మనాయుని మాచర్ల రాజ్యాన్ని కైవసం చేసుకునేందుకు నాగమ్మ జరిపిన కుట్రే కోడిపోరు. అయిదవ రోజు కల్లిపాడు... ఉదయాన్నే పూజారులు లంకను ప్రాణం లేని ఒక వ్యక్తిగా ఒక విద్యావంతునిగా తయారు చేసి ఒకచోట పడుకోబెట్టగా పీఠాధిపతి వచ్చి లంకన్నకు ప్రాణ ప్రతిష్ట చేస్తారు.



రామ కిష్టయ్య సంగన భట్లు...

సాయంత్రం దైవాలు అలంకరణ చేసి గంగదారి మడుగులో స్నానమా చరించి శంకు తీర్థ మండపంలో పీఠాధిపతి వద్దకు వచ్చి తీర్థం తీసుకొని కల్లిత్వరణం ద్వారా యుద్ధ భూమికి వెళ్లి పోతురాజు గుట్టపై ఉన్న కల్లి తంగేడ మండలపై పల్నాటి వీరారాధన ఉత్సవాలు ముగుస్తాయి. ఇంతటి ఘన చరిత్ర కలిగి, ఏటా క్రమం తప్పకుండా జరిపే ఈ ఉత్సవాలను రాష్ట్ర పండగలా నిర్వహించాలి.

# దివ్యమార్గాన్ని నిర్దేశించేది భగవద్గీత

భారత యుద్ధ ముఖస్థంలో అర్జునుడు, కాగల బంధు వధకు శంకించిన సందర్భంగా, శ్రీకృష్ణుడు, పార్థునికి తత్వోపదేశం చేశాడు. ఆ ఉపదేశమే భగవద్గీత. భగవద్గీతా జయంతిని పలు ప్రాంతాలలో మార్గశీర్ష శుక్ల పక్ష ఏకాదశి తిధి నాడు జరుపు కుంటారు. భగవద్గీత ఒకశాస్త్రం. ఒక ఐతిహ్యం. జీవ న్ముక్తికి మార్గదర్శి. ద్వాపరంలో సంప్రాప్తించి, ఆచంద్రార్కం మాన వాళిని నడిపే జీవిత నావ. కార్తీక బహుళ అమావాస్య నాడు భారత యుద్ధ ప్రారంభ దినంగా భావించ బడుతుంది. కార్తీక మాసంలో రేవతీ నక్షత్రం నాడు శ్రీకృష్ణుడు, కౌరవుల వద్దకు రాయబారానికి పయనమై నట్లు భారతంలో ఉంది. కార్తీక పౌర్ణమి నాడు కృత్తికా నక్షత్రం అవుతుంది. కృత్తికా నక్షత్రానికి మూడవ పూర్వపు నక్షత్రం రేవతి. ఆనాటి గణనలో రేవతీ నక్షత్రం శుద్ధ త్రయోదశి అవుతుంది. రాయ బారిగా వెళ్ళిన కృష్ణుడు హస్తినా పురంలో కొద్ది రోజులున్నాడు. వస్తూ కర్ణునితో మాట్లాడాడు. సదరు సంభాషణలో శ్రీకృష్ణుడు జ్యేష్ఠా నక్షత్రంతో కూడిన అమా వాస్య నాడు యుద్ధం ప్రారంభం కాగలదని కర్ణునికి చెపుతాడు. భీష్ముడు అంపశయ్యపై యాభై ఎనిమిది రోజులున్నట్లు భారతంలో స్పష్టపరచ బడింది. భీష్మా చార్యులు యుద్ధం చేసింది పది రోజులు. భారత యుద్ధ ప్రారంభ మైన కార్తీక బహుళ అమావాస్య నుండి 68 రోజులు లెక్కిస్తే వచ్చేది మాఘ శుద్ధాష్టమి. అదీగాక భారత యుద్ధ ప్రారంభంలో అర్జునుడు బంధు వధకు శంకిస్తాడు. ఆ సందర్భం లోనే శ్రీకృష్ణుడు, విజయు నికి తత్వోపదేశం చేస్తాడు. ఆ ఉప దేశమే భగవద్గీత. కర్తవ్య విమూఢు డైన అర్జునుడికి జ్ఞానం బోధించి, కర్తవ్యం వైపు నడిపించడం అనేది గీత లక్ష్యం. ఈ ఉపదేశం యుద్ధం ప్రారంభ దినాన జరిగింది. ఆ దినాననే గీతా జయంతి (భగవద్గీత పుట్టిన దినం)గా జరపడం కొన్ని చోట్ల ఉంది. అయితే మార్గశిర శుక్లపక్ష త్రయోదశి నుండి పుష్య శుద్ధ పాడ్యమి వరకు 18దినాలు భారత యుద్ధం జరిగిందని, శుద్ధ త్రయోదశికి రెండు దినాల ముందు ఏకాదశి నాడు భగవద్గీత చెప్ప బడిందని, ఆరోజే గీతా జయంతి జరపడం సమంజమని దక్షిణా త్యుల విశ్వాసం. అందువల్ల మార్గశీర్ష శుక్ల ఏకాదశి నాడే గీతా జయంతిని పలు ప్రాంతాలో జరపడం అనవాయితీగా వస్తున్నది. లక్ష శ్లోకాల మహా భారత గ్రంథంలో భీష్మ పర్వంలో 24 నుండి 41వరకు 18 అధ్యాయాలుగా వున్న భాగమే “భగవద్గీత”. సాక్షాత్తు కృష్ణ భగవానుడు బోధించిన జ్ఞానము గనుక ఇది హిందువుల పరమ పవిత్ర గ్రంథాలలో ఒకటి. భగవద్గీత ఉపనిషత్తుల సారమని, గీతా పఠనం కర్తవ్య నిర్వహణకు, పాప హరణకు మార్గమని హిందువుల విశ్వాసం. కర్మ యోగము, భక్తి యోగము, జ్ఞాన యోగము అనే మూడు జీవన మార్గాలు, భగవం తుని తత్వము, ఆత్మ స్వరూపము ఇందులో ముఖ్యాంశములు. సిద్ధాంత గ్రంథమైన భగవద్గీత యందు వేద, వేదాంత, యోగ విశేషాలున్నాయి. భగవద్గీతలో మొత్తం 18 అధ్యాయాలున్నాయి. ఒక్కొక్క అధ్యాయాన్ని ఒక్కొక్క “యోగము” అని చెబుతారు. అర్జున విషాద యోగము 2) సాంఖ్య యోగము 3) కర్మ యోగము 4) జ్ఞాన యోగము 5) కర్మ సన్యాస యోగము 6) ఆత్మ సంయమ యోగము 7) విజ్ఞాన యోగము 8) అక్షర పరబ్రహ్మ యోగము 9. రాజ విద్యా రాజగుహ్య యోగము 10) విభూతి యోగము 11) విశ్వరూప సందర్శన యోగము 12) భక్తి యోగము 13) క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగ యోగము 14) గుణత్రయ విభాగ యోగము 15) పురుషోత్తమ ప్రాప్తి యోగము 16) దైవాసుర సంప ద్విభాగ యోగము 17) శ్రద్ధాత్రయ విభాగ యోగము 18) మోక్ష సన్యాస యోగము. వీటిలో 1నుండి 6 వరకు అధ్యాయాలను కలిపి “కర్మ షట్కము” అని అంటారు. 7 నుండి 12 వరకు అధ్యాయాలను “భక్తి షట్కము” అని అంటారు. 13 నుండి 18 వరకు”జ్ఞాన షట్కము”. భగవద్గీతను తరచుగా “గీత” అని సంక్షిప్త నామంతో పిలుస్తారు. దీనిని “గీతోపనిషత్తు” అని కూడా అంటారు. భగవద్గీత పదమూడవ అధ్యాయంలో మానవ శరీరం ఏ విధంగా ఆవిర్భవించింది. దాని ప్రాముఖ్యత, లక్షణాలు గురించి వివరంగా పేర్కొన్నారు. సత్వ, రజ, తమో గుణాల ప్రాబల్యం వలన మానవుని, నడవడి లోని మార్పులు, వాని ప్రవృత్తులు, శరీర స్పందన గురించి విశదంగా వ్యాఖ్యానించారు. మానవుని జీవిత నడవడికి భగవద్గీత భగవంతుడు ప్రసాదించిన ఒక అద్భుతమైన సందేశం. పంచమ వేదంగా ప్రసిద్ధి కెక్కిన మహా భారతం లోని భగవద్గీతకు ప్రత్యేక స్థానముంది. భగవద్గీత లోని అక్షరాలకు అనంత శక్తి ఉంది. భగవద్గీత కేవలం భక్తి బోధనే కాదు. హిందూ సంస్కృతి వికాసానికి మూలా ధారాలు అందులో ఉన్నాయి. మహాభారత యుద్ధం ఒక ప్రధానమైన సంఘటన. భారత యుద్ధం జరిగిన తర్వాత 36 సంవత్సరాలకు ద్వాపర యుగం అంతమై కలియుగం ప్రారంభ మైనట్లు చెపుతారు...కలియుగం ప్రారంభమై 5125 స వత్సరాలు గడిచాయి.

దీనికి 36 సంవత్సరాలు కలిపితే 5161 సంవత్సరాలు. ఇప్పుడు మనం 5162 వ గీతా జయంతిని జరుపు కుంటు న్నాము..

# పిల్లల జీవన ప్రమాణ పెంపుకు యునిసెఫ్ కృషి



అభివృద్ధి చెందుతున్న దేశాలలో పిల్లలు, వారి తల్లుల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి ఈ సంస్థ కృషి చేయడమే లక్ష్యంగా యునిసెఫ్ ఏర్పాటు జరిగింది. ఐక్య రాజ్య సమితి సంబంధితఅంతర్జాతీయ బాలల అత్యవసర నిధి లేదా ఐక్య రాజ్య సమితి అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి- యునిసెఫ్ - 1946 డిసెంబరు 11న సంస్థ ఏర్పాటైంది. ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉంది. మొదట దీనిని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పిల్లల అత్యవసర నిధి (యునిసెఫ్) అని పిలిచారు. ప్రస్తుతం దీని పేరులో “అంతర్జాతీయ “, “అత్యవసర “ అనే పేర్లను తొలగించి ఐక్య రాజ్య సమితి బాలల నిధి అని వ్యవహరిస్తున్నారు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం 1946 నుండి 1950 వరకు, “అత్యవసర అవసరాల విధానం” అంటే పిల్లల ఆహారం, దుస్తులు, ఆరోగ్య అవసరాలను, ముఖ్యంగా ఐరోపాలో యునిసెఫ్ పన్నెండు దేశాలలో ఐదు మిలియన్ల పిల్లలకు వివిధ రకాల దుస్తులను పంపిణీ చేసింది. క్షయవ్యాధికి వ్యతిరేకంగా ఎనిమిది మిలియన్లకు టీకాలు వేసింది. పాల ప్రాసెసింగ్, పంపిణీ సౌకర్యాలను పునర్నిర్మించింది. ఐరోపాలో మిలియన్ల మంది పిల్లలకు రోజువారీ అనుబంధ భోజనాన్ని అందించింది. 1951-1960 మధ్య కాలంలో, యునిసెఫ్ అత్యవసర అవసరాలను తీర్చడం కొనసాగించింది. అదే సమయంలో దీర్ఘకాలిక ప్రాయోజిత కార్యక్రమాలకు చేపట్ట నిర్ణయించింది. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటానికి, యునిసెఫ్ క్షయ, కుష్టు వ్యాధి, మలేరియాకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించింది. పర్యావరణ పారిశుద్ధ్యం కోసం నిబంధనలు రూపొందించింది. తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణ విద్యను ప్రోత్సహించింది. పిల్లలకు పోషక ప్రమాణాలను పెంచడానికి, యునిసెఫ్ దేశాలకు తక్కువ-ధర, అధిక ప్రోటీన్ కలిగిన ఆహార పదార్థాలను ఉత్పత్తి చేయడానికి, అలాగే పంపిణీ చేయడానికి సహాయ పడింది. ప్రజలను వారి ఉపయోగంలో అవగాహన కల్పించడానికి ప్రోత్సహించింది. పిల్లల సాంఘిక సంక్షేమం కోసం, యునిసెఫ్ పిల్లల పెంపకం, గృహ మెరుగుదలపై తల్లులకు అనధికారిక శిక్షణ, డే కేర్, పొరుగు కేంద్రాలు, కుటుంబ సలహా, యువజన క్లబ్‌ల ద్వారా పిల్లలకు సహాయక సేవలను ఏర్పాటు చేసింది. 1961-1970 కాలంలో యునిసెఫ్ పిల్లలకు దేశ అభివృద్ధికి సహాయం చేసే భావనను పెంపొందించే కార్యక్రమాలకు అనుసరించింది. జాతీయ విధానం, పిల్లలకు సహాయపడే కార్యక్రమాల మధ్య పరస్పర సంబంధాన్ని గుర్తించి, “దేశం విధానం” అని పిలువబడే ఈ విధానం, యునిసెఫ్ పిల్లల అవసరాలను తీర్చడంలో ప్రతి దేశం తాను ఏర్పాటు చేసిన ప్రాధాన్యతలను తగిన మార్గాల్లో అమలు చేయడానికి అనుమతించింది. పర్యవసానంగా, పిల్లల మేధో, మానసిక, వృత్తిపరమైన అవసరాలతో పాటు వారి శారీరక అవసరాలను తీర్చడం, యునిసెఫ్ ఉపాధ్యాయ విద్య, పాఠ్యాంశాల సంస్కరణలకు సహాయం అందించింది, పూర్వ వృత్తి శిక్షణ కోసం నిధులు కేటాయించింది. సాంకేతికం విద్యను, సమాచారాన్ని ప్రోత్సహించింది. డెబ్బైల దశాబ్దంలో, యునిసెఫ్ అభివృద్ధి చెందుతున్న దేశాలలో పిల్లల జీవన ప్రమాణాలను పెంచడానికి ప్రయత్నించింది. దాని ప్రయత్నాలను సంబంధిత ప్రభుత్వాలతో సమన్వయం చేసింది. అంతర్జాతీయ, బహుళజాతి, ఆదాయ వనరుల సమ కూర్పుకు ప్రభుత్వేతర ఏజెన్సీల నుండి మద్దతును పొందాలని యునిసెఫ్ భావించి, తదనుగుణ చర్యలు చేపట్టింది.యునిసెఫ్ 70 సంవత్సరాల చరిత్రకు సంబంధించిన గణాంకాలు సాధించిన నిర్మాణాత్మక పనిని స్పష్టం చేస్తుంది. కోట్లాది మంది పిల్లలు పరీక్షించ బడ్డారు. చికిత్స పొందారు. చికిత్స కోసం పరీక్షించ బడ్డారు. క్షయవ్యాధికి నివారణ టీకాలు, మలేరియా, కుష్టు వ్యాధి నుండి అనేక మిలియన్ల మంది రక్షించ బడ్డారు. గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, ప్రసూతి వార్డులు, ఉపాధ్యాయ శిక్షణా పాఠశాలలు, ప్రాథమిక మరియు మాధ్యమిక పాఠశాలలు, ప్రీ-వృత్తి శిక్షణా పాఠశాలలు, ప్రీ-వొకేషనల్ బోధకులకు శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలు, ఆహార సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలుబీ పోషకాహార కేంద్రాలు మరియు కమ్యూనిటీ గార్డెన్స్, పాఠశాల తోటలు, క్యాంటీన్లుబీ డే కేర్ సెంటర్లు, మహిళా క్లబ్‌లు మరియు కమ్యూనిటీ సెంటర్లకు ఇచ్చిన పరికరాలుబీ బిలియన్లలో దుస్తు పంపిణీ, అనుబంధ భోజనంబీ వరదలు, భూకంపాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలకు గురైన లక్షలాది మందికి అత్యవసర సహాయం అందించబడింది.యునిసెఫ్ పిల్లల ప్రదర్శనల కోసం సినిమాలను విడుదల చేసింది. ఈ చిత్రాలలో ఆంగ్లంలో నాలుగు ఉన్నాయి. పిల్లలను ప్రభావితం చేసే పట్టణీకరణ సమస్యలపై ఒక డాక్యుమెంటరీ, డిజైన్ నుండి అమ్మకం వరకు యునిసెఫ్ గ్రీటింగ్ కార్డ్ కథలో ఒకటి ఉన్నాయి. 2019 లో, యునిసెఫ్ యొక్క 137 ప్రభుత్వ భాగస్వాములతో పాటు, ఇంటర్ గవర్నమెంటల్ సంస్థలు, అంతర్-సంస్థాగత ఏర్పాట్ల ద్వారా 4.7 బిలియన్ల డాలర్లు అందించాయి. ప్రైవేటు రంగాలతో భాగస్వామ్యాలు ప్రాముఖ్యతను పెంచుకుంటూ, 1.5 బిలియన్ల డాలర్లను అందించాయి. కోవిడ్-19 మహమ్మారితో సహా అత్యవసర పరిస్థితుల్లో రెగ్యులర్ వనరుల నిధులతో ప్రపంచవ్యాప్త పిల్లలకు సహకరించింది.యునిసెఫ్ వార్షిక నివేదిక 2019 ద్వారా 2019 చివరి నాటికి, యునిసెఫ్ యొక్క 2018%-%2021 వ్యూహాత్మక ప్రణాళిక మిడ్-టర్మ్ మార్క్, నిర్దేశించిన లక్ష్యాలలో 74 శాతం సాధించ బడింది. ఇందులో 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 307 మిలియన్ల మంది పిల్లలు పోషకాహార లోపాన్ని నివారించడానికి, 17 మిలియన్ల మంది పాఠశాల నుండి బయట పిల్లలుబీ నైపుణ్యాల అభివృద్ధితో 4 మిలియన్ల పిల్లలు, యువకులు లాభోక్తులైనారు. సురక్షితమైన తాగునీరు 18.3 మిలియన్ల ప్రజలుబీ ప్రాథమిక పారిశుధ్య సేవలతో 15.5 మిలియన్లు, 96 దేశాలలో 281 అత్యవసర పరిస్థితుల్లో మానవతా సహాయం పొందారని నివేదిక స్పష్టం చేసింది.

# అంకిత భావంతో నిజాయతీగా ప్రజలకు సేవలు అందించాలి

## జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 10(వుదయం ప్రతినిధి) నూతనంగా కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన వీసీలు అంకిత భావంతో, నిజాయితీగా విధులు నిర్వర్తించి ప్రజలకు సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 9 నెలల బేసిక్ శిక్షణను పూర్తిచేసుకుని జిల్లాకు వచ్చిన పోలీసు కానిస్టేబుల్లతో ఎస్పి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం అనేది నిత్యం ఒత్తిడి తో కూడుకున్న ప్రొఫెషన్ అని, ప్రతికూల పరిస్థితులలో కూడా ఉద్యోగం చేయవలసి ఉంటుందని అన్నారు. జిల్లా నుండి పోలీస్ శాఖకు మొత్తం 52 మంది అభ్యర్థులు ఎపికయ్యారని, 6 మంది సివిల్, 46 మంది సాయుధ దళ (ఆర్) కానిస్టేబుళ్లు ఉన్నారన్నారు. పోలీసు శాఖ ప్రధానంగా ప్రజల రక్షణ కోసం పనిచేస్తుందని, పౌరుల హక్కులు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. అలాగే శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ రాష్ట్ర పోలీసులకు దేశంలో గుర్తింపు ఉన్నదని, యూనిఫాంలో నూతన కానిస్టేబుళ్లు చేసే పనులను ప్రజలు గమనిస్తుంటారని, మంచి నడవడికతో పోలీసు ప్రతిష్టను పెంపొందించడానికి కృషి చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, నగేష్, రత్నం, కిరణ్, శ్రీకాంత్ నూతన కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




నాగర్ కర్నూల్ డిసెంబర్ 12(వుదయం ప్రతినిధి)స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12వ తేదీ లోపు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రాజకీయ పార్టీలను కోరారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరములో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టర్ పర్యవేక్షణలో ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ నెల 7 వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో ముసాయిదా జాబితాను ప్రకటించామని గుర్తు చేశారు. జిల్లాలో మొత్తం 464, గ్రామ పంచాయతీలు, 4140, వార్డులు ఉండగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ 4140, పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని వివరించారు. ఈ పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 12 వ తేదీలోపు తెలుపవచ్చని, 12న అన్ని మండలాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీఓలు నిర్వహించే సమావేశంలోనూ అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13వ తేదీన పరిష్కరించడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ ఆమోదం అనంతరం ఈ నెల 17న అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటించబడుతుందని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్ రావు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు గురైన పలువురిని పరామర్శించిన మాజీ ఎంపీపీ వేములపల్లి.



ఖానాపురం డిసెంబర్10(వుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇటీవల ప్రమాదాల బారిన బడి కోలుకున్న నాయకులను కార్యకర్తలను వ్యక్తులను మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం అనారోగ్యంతో మృతి చెందిన పోల్కం సోమయ్య మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఇటీవల ప్రమాదాలకు గురైన వారు పసునూరి నరసయ్య, షేక్ రసీద్,ఆకుల భానుప్రసాద్, మాంపెల్లి వెంకటయ్య తదితరులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎస్.కె యాకుబ్ పాషా, బంధారపు శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఎస్కే మౌలానా,బూస అశోక్ యాదవ్,సుదగాని మురళి, పసునూరి వెంకటేశ్వర్లు,షేక్ యాకూబ్, ఎస్.కె జానీ, తండ వీరన్న, కస్నూత్ వీరన్న, కోడి సోమలింగ%శీ% తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టి అధ్వర్యంలో తెలంగాణ తల్లి కీ పాలాభిషేకం



కొత్తగూడ డిసెంబర్ 10(వుదయం ప్రతినిధి ): - భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు అధ్యక్షతన మండల కేంద్రంలో పాలాభిషేకం నిర్వహించారు.ఈసందర్భంగా మండల అధ్యక్షులు కొమ్మెనబోయిన వేణు మాట్లాడుతూతెలంగాణ తల్లీ చేతిలోఉన్న బతుకమ్మ ను,కిరీటాన్ని,కాళ్ల కడియలను ఆబరనాలను తీసివేసి తెలంగాణ తల్లినీ అవమానపరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా కాలగర్భంలో కలిసిపోతాడని, ఆయన చేసే వెకిలి చేష్టలు కరెక్ట్ కాదని హెచ్చరించారు.తెలంగాణ బతుకమ్మ ప్రపంచం లో ఎక్కడా లేని విధంగా పువ్వులను పూజిస్తూ బతుకమ్మ రూపంలో బతుకునిచ్చే తల్లిగా కొలిచే బతుకమ్మ రూపాన్ని తీసివేయడం హేయమైన చర్య గా భావిస్తున్నాము.భారత మాతకు, తెలుగు తల్లికి కిరీటం ఉన్నప్పుడు భారత మాతబిడ్డ అయిన తెలంగాణ తల్లి కీ కిరీటం ఎందుకు ఉండ కూడదు అని అడుగుతున్నాము.ఇప్పటికీ అయినా రేవంత్ రెడ్డి అనాలోచిత పనులు పక్కకు పెట్టీ మీరు ఇచ్చిన ఆరు గ్యారంటీల మీద దృష్టి సారించాలని హితవు పలికారు.ఈ క కొత్తగూడ మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి, మాజీ సర్పంచులు బాణోత్ సుగుణ కిషన్ నాయక్, పుల్సం నారాయణ,అజ్మీరా రజిత రమేష్ నాయక్, మాజీ ఎంపిటిసి లు మోకాళ్ల సంతోష రాణి వెంకటేష్, ననుబోతుల స్వప్న లింగన్న యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉల్లెంగుల బాలకోమురం, బొల్లు రవి, పిడబోయిన వీరస్వామి, మండల నాయకులు వాసం వెంకన్న,జిమ్మిడి వెంకటేశ్వర్లు, అజ్మీరా రాజన్న, గుగులోత్ సురేశ్ నాయక్, పెండ్లి సదయ్య, లెంకల పెల్లి శ్రీనివాస్, కాసాని అయిలయ్య, మాలోతు రంగన్న నాయక్, ,కార్యకర్తలు, తది తరులు పాల్గొన్నారు.

# బాసర మండల్ లెవెల్ సిఎం కప్ పోటీల్లో సత్తా చాటిన నాగభూషణ విద్యాలయం విద్యార్థులు





బాసర డిసెంబర్ 10 ( వుదయం ప్రతినిధి) తెలంగాణలో ఇటీవల అట్టహాసంగా నిర్వహిస్తున్న సిఎం కప్ పోటీల్లో నిన్న బాసర మండల లెవెల్ పోటీలలో పాల్గొని విజేతగా నిలిచి బాసరలోని శ్రీ నాగభూషణ విద్యాలయం విద్యార్థులు సత్తా చాటారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే బాబురావు ప్రత్యేకంగా అభినందించారు. వీరు ముందు ముందు జరిగే జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ పోటీలు బాసర లోని స్థానిక జెడ్ పీ ఎస్ ఎస్ హై స్కూల్ గ్రౌండ్ లో జరిగాయి. ఈ కార్యక్రమంలో బాసర ఎంపీడీఓ అశోక్ బాసర తహసీల్దార్, ఏంఈవో మైశాజి, నాగభూషణ విద్యాలయం పీఈటీ నవీన్ మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలుఇవ్వకూడదని

### వాహనాలకు తప్పకుండా ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి ఎస్ఐ రాజ్ కుమార్



పినపాక నియోజకవర్గం డిసెంబర్10(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంబయ్యారంలో వాహనాలకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఇన్సూరెన్స్ చేయించాలని ఈ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ సూచించారు. మంగళవారం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. అనంతరం ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ వాహనాల తనిఖీ సమయంలో ప్రతి వాహనదారుడు తమ వాహనాలకు సంబంధించిన అన్ని రకాల సరియైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, అత్యధిక వేగంతో వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయకూడదని తెలిపారు. వాహనదారులు ఇట్టి చర్యలను ఉల్లంఘించిన చట్టపరంగా చర్యలు తీసుకోబడుననిఎస్ఐ రాజ్ కుమార్ హెచ్చరించారు. అనంతరం ఆటో యూనియన్ నాయకులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, టీఎస్పీఎస్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశ కార్యకర్తలపై అమర్యాద గా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి



కొత్తగూడ డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి ):- తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఆశా కార్యకర్తలపై అమర్యాదగా ప్రవర్తించిన పోలీసులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆశా కార్యకర్తల సంఘం మండల అధ్యక్షులు కొట్టెం విజయ, కార్యదర్శి ధరావత్ నీలమ్మ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆశా కార్యకర్తల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల సంఘం అధ్యక్ష కార్యదర్శులు విజయ, నీలమ్మలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి 18000 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమను కార్మికులుగా గుర్తించి కార్మిక చట్టం పరిధిలోకి తీసుకురావాలన్నారు. కనీస వేతనం నిర్ణయించాలని ఆందోళన చేస్తుంటే నిర్లక్ష్యం చేసి అందరినీ రోడ్డున పడేస్తున్నారని విమర్శించారు. కరోనా సమయంలో దేవతల్లా కనిపించిన ఆశా కార్యకర్తలు కనీస వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేస్తే ప్రభుత్వం నుండి కనీస స్పందన లేదన్నారు. కనీస వేతనం 18000 వచ్చేవరకు మా పోరాటం ఆపేది లేదన్నారు. ప్రభుత్వం వెంటనే ఆశా కార్యకర్తల సమస్యలను చర్చించి సరైన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు భూక్య పున్ని, ఈక శ్రీకళ, బానోత్ అరుణ, సుమలత, రాజేశ్వరి, సుశీల, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి.. డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్:

## వందకు పైగా కుటుంబాలకు ఆర్థిక సహాయం తక్కువ ఖర్చుతో పేదలకు వైద్యం



తుంగతుర్తి నియోజకవర్గం, డిసెంబర్ 10, (వుదయం ప్రతినిధి): అతి తక్కువ ఖర్చుతో వైద్యం,100కు పైగా కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు,


బిసి డాక్టర్స్ ఫోరం కన్వీనర్, పవన్ సాయి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ పేదల పాలిట పెన్నిధిగా మారాడు. తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలిగౌరారం మండలం, తుడిమిడి గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ పేదరికంలో పుట్టి, పట్టుదలతో చదివి ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ అయ్యారు. హైదరాబాదులోని ఎల్బీనగర్లో పవన్ సాయి హాస్పిటల్ ను ఏర్పాటు చేసి తుంగతుర్తి, నకిరేకల్ నియోజకవర్గాలలోని పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతోనే వైద్య సేవలు అందిస్తున్నాడు.దీనితోపాటు అనేక కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి తన మానవత్వాన్ని చాటుకుంటున్నాడు.గత కొంతకాలంగా రాష్ట్రంలో బీసీ ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నిస్తున్నాడు.రాష్ట్ర జనాభాలో 60 శాతం పైన ఉన్న బీసీకు విద్యా, ఉద్యోగ, రాజకీయాలలో తగిన ప్రాతినిధ్యం లేదని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని,గత 75 సంవత్సరాల నుండి బీసీ ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై రాష్ట్ర బిసి నాయకులతో కలిసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నాడు.బీసీల కోసం పాటుపడుతున్న డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ కి బీసీ ప్రజల పూర్తి మద్దతు లభిస్తే బీసీల కోసం మరెన్నో కార్యక్రమాలు చేసే అవకాశం ఉంటుంది.

# తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ ఎస్ నేతలు పాలాభిషేకం...



రాయపర్తి డిసెంబర్ 10( వుదయం ప్రతినిధి):మండలం శివరామపురం గ్రామంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి మండల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నరసింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగకుమార్ గౌడ్ కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కవులు కళాకారులు ఉద్యమ నాయకులు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సిఎం కెసిఆర్ దేశానికి అన్నపూర్ణగా మార్చిన అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని బిఆర్ ఎస్ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి నయీమ్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంతోష్ గౌడ్,స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు జగన్, స్థానిక మాజీ సర్పంచ్ చెడుపక కుమార్ స్వామి, మండల పార్టీ నాయకులు నాగపూరి సోమన్న, కుందూరు యాదగిరి రెడ్డి, అనిరెడ్డి యాకుబ్ రెడ్డి, దేదావత్ వెంకన్న, సంకినేని ఎల్లస్వామి, చిల్వేర్ సాయి గౌడ్, యాకుబ్ రెడ్డి, కుమార్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించండి మంత్రి కోమటిరెడ్డిని కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు టౌన్ డిసెంబర్10(వుదయం ప్రతినిధి): పటాన్చెరు నియోజకవర్గంలో రహదారులను విస్తరించడంతోపాటు, మరమ్మత్తు పనులకు నిధులు కేటాయించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి ని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. మంగళవారం బంజారాహిల్స్ లోని మంత్రి నివాసంలో కలిసి, వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు రోడ్ల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకమైన పరిశ్రమలు ఉండటంతో పాటు ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండటంతో రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని.. దీంతో వివిధ కాలనీల ప్రజలు, ఈ ప్రాంతంలో ఉన్న ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు నిత్యం ప్రమాదాలబారిన పడుతున్నారని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.ప్రధానంగా....పటాన్ చెరు నుంచి శంకర్ పల్లి వరకు ఉన్న డబుల్ లైన్ రోడ్డును నాలుగు లైన్లుగా విస్తరించాలని.. ఇందుకోసం 84 కోట్ల రూపాయలు కేటాయించాలని..

పటాన్చెరు నుండి ఇంద్రేశం, పెద్ద కంజర్ల మీదుగా బేగంపేట వరకు రహదారి విస్తరణకు 56 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థన పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. అతి త్వరలో రహదారుల అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం రోడ్ల మరమ్మత్తులు, విస్తరణ విషయంలో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోతుందని మంత్రి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

# ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు ఈ పాస్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేయాలి

ఖమ్మం, డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి):జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా, మండల ప్రజా పరిషత్, మున్సిపాలిటీ, మునిసిపల్ కార్పొరేషన్, ప్రభుత్వ సహాయ పాఠశాలల్లో చదువుతున్న ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు మంజూరు నిమిత్తం ఈ పాస్ వెబ్సైట్ http://telanganaepass.cgg.gov.in నందు దరఖాస్తు నమోదు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఐదవ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుతున్న వారికి లిన్యూ స్కీం క్రిందలి బాలురకు సంవత్సరానికి వెయ్యి, బాలికలకు సంవత్సరానికి పదిహేను వందల రూపాయలు, లిరాజీవ్ విద్య దీవెన క్రిందలి 9, 10వ తరగతి చదివే విద్యార్థినీ, విద్యార్థులకు సంవత్సరానికి మూడు వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు.ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు మీ సేవ నుండి పొందిన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలతో పాటు స్కూల్ బోనఫైడ్, బ్యాంక్ అకౌంట్ పత్రాలు ఆన్ లైన్ దరఖాస్తుకు జత చేసి సంబంధిత పాఠశాల ద్వారా జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.ఇతర వివరాలకు ఖమ్మం డివిజన్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సెల్ నెంబర్ 9848674535, మధిర, సత్తుపల్లి డివిజన్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సెల్ నెంబర్ 9440581134, 9951232149, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సెల్ నెంబర్ 6302309725 నందు సంప్రదించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విశ్వ బాలల ఆత్మీయ నేస్తం

ప్రపంచ బాలల ఆత్మీయ నేస్తం
మాతాశిశు శ్రేయస్సే ధ్యేయం
వ్యాధులకు కట్టడికే టీకా గోడలు
బాల కార్మిక దురాచార శత్రువు
చిన్నారుల చిరు నవ్వుల వేదిక
ఆప్యాయత పంచే మాతృమూర్తి
భయం గుప్పిట్లో ధైర్యానిచ్చే నాన్న
ఆటపాటల్లో తోటి ప్రాణ స్నేహితుడు
తడబడిన చిట్టి చేతులకే మేనమామ
ఆకలి కేకలను ఆపే అక్షయపాత్ర
చిన్నారుల నొప్పికి తనో లేపనం
బాలల అక్రమ రవాణాకే అడ్డుకట్ట
సంటోళ్లను అక్కున చేర్చుకునే అమ్మఒడి
విశ్వ బాలల ఆనందాల కోవెల
రేపటి ఉజ్వల తరం నవ నిర్మాత
వరల్డ్ ఫేమస్ యూనిసెఫ్ వేదిక
యూనిసెఫ్‌కు బర్త్ డే గ్రీటింగ్స్ !



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## ఉమ్మడి కొండపాక మండల వ్యాప్తంగా సీఎం కప్పు క్రీడలను ప్రారంభించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంటా నర్సారెడ్డి



కుకునూర్ పల్లి డిసెంబర్10(ప్రుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా కొండపాక మండలం కేంద్రంలోని వేద ఇంటర్నేషనల్ పాఠశాల ఆవరణలో వెంకటేశ్వర్లు తహసిల్దార్ దిలీప్ నాయక్ మల్లికార్జున్ రెడ్డి విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరెడ్డి సత్తయ్యల ఆధ్వర్యంలో మండల సీఎం కప్ క్రీడలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా డీసీసీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుమ్ముకుంట నర్సారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి వాసరి లింగరావు జ్యోతి ప్రజ్వలన చేసిన కార్యక్రమాన్ని అట్ట హసంగా ప్రారంభించారు. అనంతరం అధికారులు వర్సెస్ ప్రజా ప్రతినిధులుగా విద్యార్థుల్లో మమేకమై ఆటలాడారు వాళ్ళ చిన్నతనాన్ని గుర్తు చేసుకుని సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి పేదవాడికి చేదోడు వధుదుగా ఉండేందుకు అనేక గ్యారెంటీలను ఏర్పాటు చేస్తుందన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు చదువుతో పాటు క్రీడాలలో ను ప్రోత్సహిస్తుందన్నారు. పిడి లు భాస్కర్ రెడ్డి, ఉప్పలయ్య, రాజ్ కుమార్ ల ఆధ్వర్యంలో ఉమ్మడి మండలంలోని వలు పాఠశాలల విద్యార్థులు కబడ్డీ పోటీలలో చురుగ్గా పాల్గొన్నారు. పాటలలో చిరుగాడి గెలుపొందిన తప్పు ప్రధానం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 15 న ప్రగతి శీల యువజన సంఘం (పి.వై.ఎల్ ) నిర్మాణ జనరల్ బాడిని జయప్రదం చేయండి

### పి.వై.ఎల్ మండల నాయకులు తాళ్లపెల్లి ప్రభాకర్




కొత్తగూడ డిసెంబర్ 10(ప్రుదయం ప్రతినిధి ):ఈ నెల 15 న కొత్తగూడలో జరిగే కొత్తగూడ గంగారం మండలాల పి. వై. ఎల్ నిర్మాణ జనరల్ బాడీ ని జయప్రదం చేయాలనీ కోరుతూ తాళ్లపల్లి ప్రభాకర్ (రాయుడు ) స్థానిక సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయం లో నిర్వహించిన సమావేశం లో మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్న అవినీతి అసమానతలను కూకటి వేళ్ళతో తుంచి వేసే కర్తవ్యం యువతపై నేడు ఎంతైనా ఉందని వారు అన్నారు. అందుకనే డిసెంబర్ 15న కొత్తగూడ మండల కేంద్రంలో జరుగు ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ కొత్తగూడ గంగారం మండలాల నిర్మాణ జనరల్ బాడీకీ అన్ని గ్రామాల నుండి యువత అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో పి. వై. ఎల్. నాయకులు ఈసం రామస్వామి,, భూక్య స్వామి,బిచ్చు,అనిల్, దేవేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

## మార్పు అంటే ప్రజలను మభ్యపెట్టడం కాదు.. కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి



తుంగతుర్తి/అడ్డగూడూర్, డిసెంబర్ 10, (ప్రుదయం ప్రతినిధి): మార్పు అంటే తెలంగాణ ప్రజలకు మాయ మాటలు చెప్పి మభ్యపెట్టడం కాదని అడ్డగూడూరు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం రోజు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం అడ్డగూడూరు మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..అభివృద్ధి పనులను ప్రక్కతోవ పట్టించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని, కాంగ్రెస్ పార్టీ సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు.ఈ కార్యక్రమంలోమోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొంతం యాకుబ్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మోత్కూరు మండల పార్టీ అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్ తో పాటు మాజీ యంపిటీసీలు పూలపెల్లి జనార్ధన్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు నాగులపెల్లి దేవగిరి, కార్యదర్శి గజ్జెల్లి రవి, బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు, మర్రి అనిల్, మల్లేష్ , సింగిల్ విండో డైరెక్టర్ పోగుల నర్సిరెడ్డి, బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పయ్యావుల రమేష్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు మానుకోవాలి

### -బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం



రామకృష్ణాపూర్/డిసెంబర్10(ప్రుదయం ప్రతినిధి) రామకృష్ణాపూర్ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలభిషేకం చేసి పూలమాలలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 4కోట్ల మంది ప్రజల అస్తిత్వానికి ప్రతిరూపమైన తెలంగాణ తల్లి విగ్రహాలు మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేసి విగ్రహాన్ని మార్చిందని,ఉద్యమ సమయంలో మేధావులు ఉద్యమకారులు ఎందరో నివాళులర్పించిన విగ్రహం తెలంగాణ తల్లి విగ్రహం అని అన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా విగ్రహాలు మార్చడం, పేర్లు మార్చడం వల్ల ఉపయోగం లేదని అన్నారు.ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు మానుకొని పాత విగ్రహాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు జాడి శ్రీనివాస్,పోగుల మల్లయ్య,రేవల్లి ఓదెలు,జీలకర మహేష్.నాయకులు రాజన్న, కుమార్,శేషి కుమార్,వేంకటేష్,నతీష్,విద్యార్థి నాయకులు మూర్తి,నతీష్,లక్ష్మి కాంత్,కిరణ్,సాయికృష్ణ,రాజేందర్,మనీ తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో కుటుంబ కలహాలతో భాధ..



వినపాక నియోజకవర్గం డిసెంబర్10(ప్రుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లామణుగూరులో సింగరేణి నందు విధులు నిర్వహిస్తున్న బొట్ల. వినోద్ కుమార్ బాంబే కాలనీ. %%2 279 లో నివాసం ఉంటుండగా తన సోదరుడైన బోట్ల . సునీల్ కుమార్ ఇల్లందు ఏరియా నుంచి గత మూడు రోజుల క్రితం తన సోదరుడు నివాసం ఉండే బాంబే కాలనీ కి రావడం జరిగింది..వివాహితుడైన బోట్ల . సునీల్ కుమార్ గత కొన్ని రోజులుగా తన ఇంట్లో కుటుంబ కలహాలతో భాధ పడుతున్నట్టు సమాచారం.. ఆయన కుటుంబ కలహాల వల్ల తన సోదరుడి ఇంటికి వచ్చినట్టు సమాచారం.. తన సోదరుడైన బోట్ల వినోద్ కుమార్ తన తండ్రికి కంటి ఆపరేషన్ కోసం హైద్రాబాద్ కు వెళ్ళడం జరిగింది.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన సోదరుడు నివాసం ఉండే క్వార్టర్ లోనే ఫ్యాన్ కు ఉరి వేసుకొని మృతి చెందినట్టుగా తెలుస్తుంది... మృతుడు కు ఒక కుమారుడు.. మృతుడు ఇల్లందు ఏరియా లో ఓ పత్రిక విలేఖరికి అసిస్టెంట్ విలేకరిగా పని చేస్తున్నట్టు సమాచారం

## ధర్మసాగర్ జూనియర్ కాలేజీలోసీఎం కప్ క్రీడల పోటీలు.






ధర్మసాగర్ ప్రుదయం ప్రతినిధి 2024 మంగళవారం 10 ధర్మసాగర్ జూనియర్ కాలేజీలో ఈరోజు ప్రజాపాలన ప్రజా విజయోత్సవంలో భాగంగా క్రీడ పోటీల కన్వీనర్ మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో సీఎం కప్పు-2024 మండల స్థాయిలో ఉదయం 9:00 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో బాలికల మార్చ్ ఫాస్ట్ తో ప్రారంబించడం జరిగింది . మొదటి రోజు క్రీడ పోటీలలో భాగంగా మండలములోని గ్రామాలలో జరిగిన క్రీడ పోటీలలో సెలెక్ట్ అయిన బాలికలు హాజరు కావడం జరిగినది, ఇట్టి కార్యక్రమంలో మండల ఎంపీడీవో అనిల్ కుమార్, ఎమ్మార్వో సదానంద్ సీఎం కప్-2024 క్రీడల మండల ప్రత్యేక అధికారి ప్రశాంత్, సిఐ, ఎస్సై , జూనియర్ కాలేజీ ప్రధానోపాధ్యాయులు, ఎం పి ఓ అఫ్జల్, ధర్మసాగర్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబధిత పాఠశాలల పిడి లు పిఈటి విద్యార్దులు పాల్గొనడం జరిగినది.

## ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్

**కార్పొరేషన్ చైర్మన్ పదవినిలి ఎరుకల హక్కుల పోరాట సమితికె ఇవ్వాలి**
**మహబూబ్ నగర్ జిల్లాతెలంగాణ రాష్ట్ర ఎరుకల ఉపా అధ్యక్షులు**
**ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి డిమాండ్**



(గద్వాల డిసెంబర్10 ప్రుదయం ప్రతినిధి)ఎరుకల హక్కుల పోరాట సమితి నేతృత్వంలో ఎరుకల ప్రజల హక్కుల కోసం, ఎరుకల తెగ ప్రజలు చేసిన సుదీర్ఘ కాల పోరాటాల ఫలితమే ఎరుకల తెగ ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం 14-03- 2024 న జీవో ఎంఎస్ నెంబర్ .5 ద్వారా ప్రకటించిన ఏకలవ్య కో- ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయాన్ని ఆహ్వానిస్తున్నాం అని అదేవిధంగా కార్పొరేషన్ చైర్మన్ పదవిని కూడా ఎరుకల హక్కుల పోరాట సమితికే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా%శీ% అన్నారు. ఎరుకల హక్కుల పోరాట సమితి సంఘంలో పనిచేసే నాయకత్వం అనేక త్యాగాలు చేశారన్నారు. ఎరుకల తెగ ప్రజలకు సామాజిక రాజకీయ చైతన్యాన్ని కల్పించాలన్నారు. ఎరుకల తెగ ప్రజలకు విద్యా, ఉద్యోగ సంక్షేమ ఆర్థిక రాజకీయ సామాజిక సాంస్కృతిక రంగాలలో ఎరుకల జాతికి జరుగుతున్న సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉన్నాము అన్నారు.
ఎరుకల జాతికి సంస్కృతిక రంగంలో జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి ఏకలవ్యున్ని నాంచారమ్మల చరిత్రలను వెలుగులోకి తెచ్చిందన్నారు. ఎరుకల హక్కుల పోరాట సమితి 1997 ఆగస్టు 3 న ఏర్పడి నేటి వరకు 2024 ఆగస్టు 3 కు 27 సంవత్సరాలు పూర్తి కావస్తుందన్నారు. ఈ యొక్క 27 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో పూర్తిగా ఎరుకల ప్రజల హక్కుల సాధన కోసమే సంఘం పనిచేసిందన్నారు. 1998 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పల్లె పల్లెకు కుర్రు పాదయాత్రను 1000 కిలోమీటర్లు చేసి ఎరుకల జాతికి వెలకట్టలేని సామాజిక గౌరవాన్ని తీసుకురావడం జరిగినదన్నారు.నాటి ఉమ్మడి రాష్ట్రంలో 1999 సంవత్సరం నుంచి ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ వరంగల్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలో వేలాది మందితో జిల్లా సదస్సులు బహిరంగ సభలను నిర్వహించి ఎరుకల జాతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడం జరిగినదన్నారు.
ఎరుకల తెగ ప్రజల జీవనోపాధి వృత్తులను కాపాడుకోవడానికి పోరాటం చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా ఎరుకల ప్రజలపై జరుగుతున్న అన్ని విధాల దాడులకు వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగిందన్నారు.1999 సంవత్సరంలో దేశవాళీ పందులను ప్రభుత్వం చంపివేతకు వ్యతిరేకంగా చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపు నిచ్చి లక్షలాది మంది ప్రజల జీవనోపాధిని కాపాడడం జరిగింది
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఈరోజు తేదీ10-12-2024 నా వాల్మీకి కమ్యూనిటీ హాలులో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పలుగుమాను బలరాం ఎరుకల ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు పాల్గొని ఎరుకల ప్రజల సమస్యలపై పూర్తిస్థాయి చర్చలు జరిపి జిల్లాలో మండల కమిటీలు వేయాలని తీర్మానించడం జరిగింది
ఈ సమావేశంలో వలుగు మాన్ ఆంజనేయులు ఎరుకల గద్వాల జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుమర్తి ఎల్లప్ప ఎరుకల జిల్లా ఉపాధ్యక్షులు వల్గుమాన్ మణిగిల్ల ఎరుకల జిల్లా కార్యదర్శి చిలుమర్తి కొండన్న ఎరుకల ఎరుకలి వెంకటేశు ఎరుకలి భీమన్న మంగురాయి ఎల్ల స్వామి చిలుమర్తి సుంకన్న ఎరుకలి నరసింహ తదితరులు పాల్గొన్నారు

## మాజీ సర్పంచుల పోరుబాటకు మద్దతు

చొప్పదండి, డిసెంబర్10(ప్రుదయం ప్రతినిధి): కరీంనగర్ జిల్లా సచివాలయం ఎదురుగా పెండింగ్ బిల్లుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు తాజా మాజీ సర్పంచులు పోరుబాటపట్టారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ దాదాపు ఏడాది నుంచి బిల్లుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వివిధ కార్యక్రమాలను చేపట్టిన మాజీ సర్పంచులు, వారి సమస్య పరిష్కారం కాకపోవడంతో పోరాటాన్ని మరింత ఉధృతంగా చేస్తున్నారని వారికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు.

## జిల్లా కోర్టు ప్రారంభం కక్షిదారులకు సౌలభ్యం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాప్రుదయం ప్రతినిధి బోడ పాటి వరప్రసాద్ రామచంద్రపురం కోర్టుల ప్రాంగణంలో మంగళవారం వైభవోపేతంగా అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు ప్రారంభమైంది వర్చువల్ గా హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ ప్రారంభించారు. వర్చువల్ విధానంలో ఆయన మాట్లాడుతూ రామచంద్రపురం లో అదనపు జిల్లా కోర్టు నెలకొరపడం చాలా సంతోషించడానికి కక్షిదారులకు గతంలో నై వారిని 60 కిలోమీటర్లు దూరం వెళ్లి కోర్టుకు వెళ్ళవలసి వచ్చేదని ఈ కోర్టు ఏర్పాటుతో ఆ సమస్యకు ఆ సమస్య పరిష్కారం అయిందని ఆయన అన్నారు ఎందరో మహానుభావులు అల్లూరి సీతారామరాజు లాంటి స్వాతంత్ర సమరయోధులు చదువుకున్న ప్రాంతం రామచంద్రపురం అని కొనియాడారు ఇక్కడ జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేసిన జస్టిస్ జగన్నాథ రాజు జస్టిన్ ఇమ్మంది పాండురంగారావు హైకోర్టుకి పదోన్నతి పందాలు అన్నారు జిల్లా పోర్టుఫోలియో జడ్జి అయినాల జయసురి మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులకు ఈ కోర్టు పునాది వేసిందని తెలిపారు భవిష్యత్తులో న్యాయవాదులందరూ కచ్చిదారులకు న్యాయం చేసి కేసులు త్వరగా తిని పూర్తి చేస్తారని ఆశిస్తున్నామన్నారు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత గంధం మాట్లాడుతూ దశాబ్దాలుగా ఇక్కడ జిల్లా కోర్టు నెలకొల్పాలని న్యాయవాదులు చేస్తున్న పోరాటానికి నేటితో తెరపడిందన్నారు న్యాయవాదులందరూ ఐకమత్యంగా ఉండి న్యాయ సహాయాన్ని అందించాలన్నారు సుమారు 10 పోలీస్ స్టేషన్ల కి సంబంధించి అనపర్తి ఆలమూరు కోర్టులకు సంబంధించి ఆపిల్స్ అన్ని ఈ కోర్టులోనే ఇకపై దాఖలు చేసుకోవచ్చని ఆమె తెలిపారు తొలుత మంగళ వాయిద్యాలు వేదమంత్రాలు తో జిల్లా ప్రధాన న్యాయమూర్తిని బార్ అసోసియేషన్ కార్యవర్గం సీనియర్ జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు స్థానిక న్యాయమూర్తులు స్వాగతం పలికారు న్యాయదేవత విగ్రహానికి ఆమె పూలమాల లు వేశారు. అనంతరం రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి గౌరవ జస్టిస్ ఠాకూర్ డిజిటల్ ఇనాగరేషన్ జరిపి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కాకినాడ నాలుగవ అదనపు కోర్టు న్యాయమూర్తికి ఈ కోర్టు నిర్వహించే బాధ్యతలు అప్పగించారు. ఈ ఈ కార్యక్రమంలో అదనప జిల్లా జడ్జి ఎం హరి నారాయణ సీనియర్ సిటి సివిల్ జడ్జి కె వెంకటేశ్వరరావు జూనియర్ సివిల్ జడ్జి నిజాంశారద ఎడిషనల్ జూనియర్స్ వి నాగేశ్వరరావు నాయక్ బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ సాయి ప్రసాద్ వాడ్రేవు ఉపాధ్యక్షులు పలివెల సత్యనారాయణ డి ఎస్ ఎస్ శర్మ సంయుక్త కార్యదర్శి వీరెడ్డి , కోశాధికారి జె చక్రవర్తి, జూనియర్స్ న్యాయవాదుల ప్రతినిధి పిల్లా పృథ్వి మహిళా న్యాయవాదుల ప్రతినిధి కె వి సత్యవాణి, సీనియర్ న్యాయవాదులు ఎం సర్వారాయుడు డిపి శాస్త్రి సుబ్రహ్మణ్యం,, కోటిపల్లి లావరాజు, ఆ.ర్వి. జి సుబ్బారావు పోలిశెట్టి శ్రీనివాస్ వాకలపూడి జయశంకర్ తదితర జూనియర్ సీనియర్ మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని కబ్జా కాకుండా కాపాడాలి....

### అధికారులకు కాంగ్రెస్ పార్టీ నాయకుల వినతి...



( గద్వాల డిసెంబర్ 10 ప్రుదయం ప్రతినిధి)గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు అనేక పత్రికలలో వార్తలు వస్తున్న విషయం పట్ల స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మార్కెట్ యార్డ్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి వి.నర్సింహులు కి వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని కాపాడాలని వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకవేళ అదే జరిగితే రైతలపక్షణ కబ్జాదారుల మీద ఎంతటి పోరాటం చేయడానికి సరితమ్మ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉన్నదని కబ్జాదారులను హెచ్చరిస్తున్నామని,గద్వాల వ్యవసాయ మార్కెట్ రైతులకు గుండెకాయ లాంటిది అలాంటి ఆక్రమణదారులు ఎంతటి వారైనా రైతుల పక్షాన యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నామని, దొంగలు దొంగలు కలిసి గట్లు పంచుకున్నట్టు గత పది సంవత్సరాల నుండి ఈ తతంగం నడుస్తూనే ఉన్నది..జిల్లా నడిబొడ్డున ఇంత తతంగం నడుస్తున్న సంబంధిత అధికారులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు,ఈ ఆక్రమణదారులకు కొమ్ముకాస్తున్నది ఎవరు..? వారికి ముట్టిన వాటా ఎంత ఇవన్నీ గద్వాల రైతులకు తెలియాలి వ్యవసాయ మార్కెట్ కాంపౌండ్ కూలగొట్టిన ఇంతవరకు చర్యలు లేవంటే సంబంధిత అధికారులకు వాటా ముట్టిందేమోననిపిస్తుంది, మార్కెట్ అధికారులు స్పందించకపోతే రైతుల పక్షాన సరితమ్మ నాయకత్వంలో పెద్ద ఎత్తున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖరరెడ్డి,భాస్కర్ యాదవ్, డి.ఆర్.శ్రీధర్, ఖలీం, కృష్ణమూర్తి, జాంపల్లి కపత్రాల వెంకట్రాములు,నందిన్నె రాజశేఖర్,నారాయణ, వద్దే కృష్ణ తదితరులు ఉన్నారు...

# జీతం పెంపుపై హోంగార్డ్స్ హర్షం



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 10(వుదయం ప్రతినిధి) హోంగార్డుల రోజువారి వేతనం 1000 కి పెంపు చేయడంతో పాటు, ప్రమాదవశాత్తు చనిపోతే 5 లక్షల ఎక్స్ గ్రేషియా, వీక్లీ పరేడ్ అలవెన్స్ ను రూ. 200కు పెంచడంతోపాటు, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని 2025 జనవరి 1 నుంచి హోంగార్డులకు వర్తింప చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి, ఈ నెల 6 న హోంగార్డుల రైజింగ్ డే సందర్భంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా జిల్లా కేంద్రం లోని జిల్లా ఆర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో హోంగార్డులు హర్షం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో హోంగార్డు నాయకులు మొగిలి, వెంకటేష్, శ్యాం, సౌమ్య, లాలయ్య, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# దేశంలో దశాబ్దాలుగా కులం ఆధారంగానే మనసులపై కుల వివక్ష



రామకృష్ణాపూర్ /డిసెంబర్ 10(వుదయం ప్రతినిధి)విద్యా,వైద్య అవకాశాలు అందరికీ సమానంగా లభించకపోవడం కూడా మానవ హక్కుల ఉల్లంఘనే అని, ప్రజల హక్కుల పరిరక్షణకు మానవ హక్కుల కమిషన్ మరింత సమర్థవంతంగా పని చేయాలని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, మానవ హక్కుల కార్యకర్త డాక్టర్ రాజలింగు మోతె అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మనిషి మనిషిగా జీవించడానికి హక్కులు అత్యంత అవసరమని, కానీ భారతదేశంలో శతాబ్దాలుగా కులం ఆధారంగా మనుషులపై వివక్ష కొనసాగుతుందని ఆయన అన్నారు. ఇప్పటికి కూడా జైల్లో కూడా కులవివక్ష కొనసాగుతుందన్నారు. ఇటీవల ఈ విషయాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టిందన్నారు. ఖైదీల చేతనే మరుగుదొడ్లు కడిగించడం,ట్యాంకులు శుభ్రం చేయించడం వంటి పనులపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందన్నారు. దీన్ని బట్టి భారతదేశంలో కులం పేరుతో మానవహక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు. స్త్రీలు,బాలికలు, వృద్ధులపై హింస పెరుగుతున్నాయని అన్నారు. విద్యా,,వైద్య అవకాశాలు అందరికీ సమానంగా లభించక, దేశ సంపద కొందరి చేతుల్లోనే ఉండడం కూడా మానవ హక్కుల ఉల్లంఘనే అని అన్నారు. ప్రభుత్వాలు అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, ప్రజాస్వామిక వాతావరణాన్ని ప్రోత్సహించాలని అన్నారు. అప్పుడే హక్కులు కాపాడబడి ప్రజలు ఆత్మగౌరవంతో జీవించగలరని అన్నారు. కార్యక్రమం లో సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ నాయకులు అడెపు సురెంధర్, కాగితపు సునీల్,నడిపెల్లి సునీల్ రావు,హనుమండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు

# చీఫ్ మినిస్టర్స్ 'కప్ 2024 క్రీడలను ప్రారంభించిన సెయింట్ జోసెఫ్ హై స్కూల్



భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 10 ( వుదయం ప్రతినిధి )రుద్రంపూర్ సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో చీఫ్ మినిస్టర్ కప్ 2024 క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల స్థాయి అధికారులు, చుంచుపల్లి మండల తహసిల్దార్, ఎంపీడీవో, ఇన్చార్జ్ ఎంపీవో, మండల స్థాయి విద్యాధికారి సెయింట్ జోసెఫ్ హై స్కూల్ హెచ్ఎం, రాజశేఖర్ రెడ్డి పాల్గొని క్రీడలను ప్రారంభించారు. అతిథులుగా వచ్చిన మండల స్థాయి అధికారులు మాట్లాడుతూ యువత వ్యసనాల వైపు వెళ్లొద్దు వేసనాలు జీవితంలో మిమ్మల్ని ఏ తీరానికి చేర్చలేవు తల్లిదండ్రుల దుఃఖం తప్ప. మీ కుటుంబానికి కష్టాలు తప్ప. అదే క్రీడల్లో రాణిస్తే మీ జీవితంలో గొప్ప వ్యక్తులుగా గుర్తింపు పొందడమే కాకుండా మీ కుటుంబాలకు గౌరవం తెస్తారు. అంతేకాకుండా దేశ ప్రతిష్టను ప్రపంచంలోనే ఇనుమడించే క్రీడాకారులుగా రాణిస్తారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కలుగుతాయని అన్నారు.

# మధ్యాహ్న భోజన వంటకాలను పరిశీలించిన అధికారులు.



.(వుదయంప్రతినిది) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజన వంటకాలను మండల ప్రత్యేక అధికారి నాగరాజ్ ఎంపీడీవో రాణి ఎంపీవో వెంకట నరసయ్య తదితరులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి నాగరాజ్ భోజనాల వంటకాలను పరిశీలించిన అనంతరం మధ్యాహ్న భోజన కార్మికులకు పలు సూచనలు చేశారు. బియ్యంలో పురుగులు గాని పప్పులో పురుగులు గాని కూరగాయల్లో పురుగులుగాని శుభ్రంగా ఉన్నప్పుడే వంటకాలు జరపాలని సూచించారు. చెడిపోయిన వాటితో వంటకాలు జరుపకూడదని ఆదేశించారు. వండిన వంటకాలను చూసి అధికారులు సంతృప్తి చెందారు..

# ఇసుక అక్రమ రవాణాపై ఊటూరు గ్రామస్తుల ఆందోళన అధిక లోడుతో వెళ్తున్న ఇసుక లారీల అడ్డగింత లోడింగ్ నిలిపివేత అధికారుల నిర్లక్ష్యం ఇసుక క్వారీ పై చర్యలు శూన్యం



మానకొండూరు13 (వుదయం ప్రతినిధి): మానకొండూర్ మండలంలో ఇసుక అక్రమ రవాణాపై ఊటూరు గ్రామస్తులు కన్నెర్ర జేశారు. ఊటూరు క్వారీ నుంచి పెద్ద ఎత్తున ఓవర్ లోడింగ్ తో ఇసుక అక్రమ రవాణా వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండిపడటమే కాకుండా రోడ్లు దెబ్బతింటున్నాయంటూ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. సోమవారం నుంచి చేపట్టిన ఈ ఆందోళన మంగళవారం కూడా కొనసాగింది. దీంతో ఇసుక లారీల రాకపోకలు స్తంభించింపోయాయి. ఊటూరు-పచ్చునూరు గ్రామాల మధ్య వందలాది ఓవర్ లోడ్ తో ఉన్న లారీలతోపాటు లోడింగ్ కోసం వెళ్లే లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు రోడ్డుపై నిలిచిపోయాయి. దీంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించే ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇసుక అక్రమ రవాణాకు గురించి ముఖ్యంగా అధిక లోడ్ తో జరుగుతున్న ఇసుక రవాణ గురించి పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వచ్చినా ఎవరూ పట్టించుకోకపోవడం లేదు అని ఊటూరు,పచ్చునూరు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సోమవారం నుంచి చేపట్టిన ఆందోళన గురించి సమాచారం ఉన్నప్పటికీ పోలీసులు, రెవెన్యూ అధికారులుగాని, మైనింగ్ అధికారులు గాని ఇప్పటి వరకు ఇటు వైపు రాకపోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక మాఫియాదారుల నుంచి మామూళ్ల పుచ్చుకోవడం వల్లనే వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే అనుమానాలను ఆ గ్రామాల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.ఇసుక అక్రమ రవాణా, ఓవర్ లోడింగ్ వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతు న్నా, ఓవర్ లోడింగ్ తో వెళ్లే భారీ వాహనాల వల్ల రోడ్లు దెబ్బతిని ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకోరా అని వారు అధికారులను సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఇసుక అక్రమ రవాణాను ను అరికట్టేందుకు సంబంధితశాఖల అధికారులు వెంటనే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అలాగే ఓవర్ లోడింగ్ ను నియంత్రించా లని, తనిఖీలు ముమ్మరం చేయాలని ఊటూరు, పచ్చునూరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.లేనిపక్షంలో తమ ఆందోళనను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



చెన్నూరు డిసెంబర్10(వుదయం ప్రతినిధి): రాజసం ఉట్టిపడే తెలంగాణతల్లి రూపాన్ని మార్చిన కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాలరాసేలా అతిపెద్ద అపచారం చేసిందని, పరిహారంగా యావత్ తెలంగాణతల్లికి పాలాభిషేకం చేయాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు చెన్నూరు నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ తల్లి వద్దురా.. తెలంగాణ తల్లి ముద్దురా అంటూ నినదించారు. ఉద్యమకాలంలో స్ఫూర్తిని రగిలించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో పలువురు బి ఆర్ యస్ నాయకులు పాలొగొన్నారు

# సింగరేణి కాపర్, ఇనుప వస్తువుల స్వాధీనం



బెల్లంపల్లి, డిసెంబరు10 (వుదయం ప్రతినిధి) సింగరేణి సంస్థకు సంబంధించిన ఇనుప వస్తువులు స్క్రాప్ షాప్ వాళ్లు కొనుగోలు చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని సింగరేణి అధికారులు హెచ్చరించారు. తాండూరు మండలం బోయపల్లి పరిధిలో స్క్రాప్ షాపులో మంగళవారం అధికారులు సోదాలు నిర్వహించి 170 కిలోల కాపర్, 5క్వింటాలు ఇనుప వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ఎస్%డ% పిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి పాత విగ్రహానికి (చిత్రపటానికి) పాలభిషేకం



వెల్దండ డిసెంబర్ 10 (వుద యం ప్రతినిధి) మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ తల్లి పేరుతో విగ్రహనీ ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈ ప్రభుత్వ అరాచకానికి నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టరామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు శేఖర్, అంజయ్య, ఉప సర్పంచ్ లు , నిరంజన్, నరసింహ,మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి, మండల నాయకులు పోలే అశోక్, మధుసూదన్ రెడ్డి,జోగయ్య,హనుమంతు,కొండల్,శేఖర్, ఈదులపల్లి శ్రీను, ,బాలకృష్ణ, నాగాయ్య, లాలయ్య దశరథ,శ్రీను గౌడ్, శక్రు, రవికుమార్,రాజు,శ్రీను,అంజయ్య,రామచందర్, క సైదులు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ హన్మకొండ డివిజన్ అధ్యక్షులు గా నార్లగిరి మహేందర్ ..



ఎల్కతుర్తి డిసెంబర్ 10(వుదయం ప్రతి నిది) మంగళవారం నాడు హన్మకొండ లోని ప్రెస్ క్లబ్ లో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిధి గా బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ పాల్గొన్నారు. హన్మకొండ డివిజనల్ అధ్యక్షులుగా ఎల్కతుర్తి మండలం వీరానారాయణపూర్ గ్రామానికి చెందిన నార్లగిరి మహేందర్ ను నియమించినట్లు ప్రకటించారు. నార్లగిరి మహేందర్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నన్ను నియమించిన వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ కు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్ కు కృతజ్ఞతలు తెలిపారు.జనాభాలో సగభాగమైన బిసిలు అన్ని రంగాల్లో వెనుకబడి పోతున్నారని బిసిల కొరకు పోరాటం చేస్తామని తెలిపారు.

# మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



రాయపర్తి డిసెంబర్ 10( వుదయం ప్రతినిధి ):మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలల్లో,తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన విజయోత్సవాలల్లో భాగంగా విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడానికి,ఈ రోజు సీఎం కప్,మండల స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో ఇరిగేషన్ డిఈ నాగమణి,ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ నాయక్, తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఎంఈఓ రంగయ్య ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులల్లో విద్యతో పాటు క్రీడా స్ఫూర్తిని పెంచలనే లక్ష్యంతో ప్రభుత్వం క్రీడలను నిర్వహిస్తుందని, క్రీడాకారులకు కరచాలనం చేసి శుభాకాంక్షలు తెలిపారు, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసానికి తోడ్పడతాయని అన్నారు,నేడు ప్రభుత్వ పాఠశాలు కార్పొరేట్ స్థాయి పాఠశాలలతో పోటీపడగలుగుతున్నాయని,ప్రభుత్వం అనేక సంక్షేమాలను మరికొద్ది రోజులలో ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య,మండల యుత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్, రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్,మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, పెండ్లి మహేందర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి, ముద్రబోయిన వెంకన్న, ఎండి ఉస్మాన్,పట్టణ యూత్ అధ్యక్షులు వీరని ప్రవీణ్,చిర్ర శ్రీధర్,ఎస్కే రఫీ,రామ, నాగరాజు,మరియు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం.



.(వుదయంప్రతినిది) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలో మంగళవారం జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆధ్వర్యంలో పాత తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మార్పు తెస్తామని చెప్పిన కాంగ్రెస్ తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం అవివేకమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి యావత్ తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించిందన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లు, మాజీ ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు బి ఆర్ స్ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో పాల్గొంటే మానసికల్లాసంగా ఉంటారు.

## సీఎం కప్ మండల స్థాయి క్రీడలు ప్రారంభం. సైనిక్ స్కూల్ కళాశాల ప్రిన్సిపల్ గట్ల సురేందర్.



ఖానాపురం డిసెంబర్10(వుదయం ప్రతినిధి): విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు వివిధ రకాల ఆటోలో పాల్గొంటే మానసికల్లాసంగా ఉత్సవంగా ఉంటారని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కళాశాల ప్రిన్సిపాల్ గట్ల సురేందర్ తెలిపారు. మండలంలోని అశోక్ నగర్ గ్రామంలోని సైనిక్ స్కూల్ కళాశాల ఆవరణలోని సీఎం కప్ మండల స్థాయి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సీఎం కప్ మండల స్థాయి క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడల పోటీలకు ఎంపిక కావాలని విద్యార్థిలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సునీల్ కుమార్, సైనిక్ స్కూల్ ఉపాధ్యాయ బృందము వివిధ గ్రామాల పాఠశాల ఉపాధ్యాయులు, పీఈటీలు క్రీడాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల భవన నిర్మాణ స్థల సేకరణ పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తిప్పర్తి మండల కేంద్రంలో పర్యటన



నల్లగొండ డిసెంబర్ 10(వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నల్గొండ జిల్లా తిప్పర్తి మండలానికి జూనియర్ కళాశాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

కాగా జూనియర్ కళాశాల భవన నిర్మాణ స్థల సేకరణ విషయమై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలో పర్యటించి పలు ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ముందుగా సర్వేనెంబర్ 515, 516 లో మోడల్ స్కూల్ పక్కన ఉన్న 3 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణానికి తనిఖీ చేశారు. అనంతరం 827 సర్వేనెంబర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఆ తర్వాత రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న 555 556, 560 సర్వే నెంబర్లలో ఉన్న స్థలాలను ఆమె పరిశీలించి రెవెన్యూ అధికారులకు సూచనలు చేశారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు అనువైన స్థలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని ఎంపిక చేయాల్సి ఉందని, గుర్తించిన స్థలాలకు సంబంధించి పూర్తి వివరాలను సమర్పించాలని తహసిల్దార్ పుష్పను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మండల స్పెషల్ ఆఫీసర్,మార్కెటింగ్ ఎ డి ఛాయాదేవి, ఎంపీడీవో వెంకటరమణారెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఆగదు

**మందకృష్ణ మాదిగ లివిమర్శిస్తే ఊరుకునేది లేదు**

**30 ఏండ్లుగా మందకృష్ణ మాదిగ గారిది నల్ల కందువానేలి!**

**ఎస్సీ వర్గీకరణ A,B,C,D అమలు చేశాకే ఉద్యోగం నోటిఫికేషన్ ఇవ్వాలి**

**వీరస్వామి మాదిగ సీనియర్ నాయకులు**

కల్వకుర్తి డిసెంబర్ 10 ((వుద యం ప్రతినిధి )ఎస్సీ వర్గీకరణ అంతిమ దశకు చేరుకుందని ఎన్ని శక్తులు అడ్డు తగిలిన వర్గీకరణ ఆగదని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భీముని వీరస్వామి మాదిగ పేర్కొన్నారు మంగళవారంవెల్దండమండల కేంద్రంలో దుబ్బ నాగేష్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా:భీమని వీరస్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు.. 30 ఏళ్లుగా మందకృష్ణ మాదిగ నల్ల కందువా నే ధరించి ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి ఏబిసిడి వర్గీకరణ సాధించారని సందర్భంగా గుర్తు చేశారు..ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ చట్టబద్ధ సాధన కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నగారు మూడు దశాబ్దాలుగా ప్రభుత్వాలపై ఉద్యమాలు పోరాటాలు చేయడం జరుగుతుంది కానీసుప్రీంకోర్టు ఆగస్టు ఒకటో తారీకు నాడుఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చని హామీ ఇవ్వడం జరిగిందనీ అన్నార్. సీనియర్ పాత్రికేయులు దుబ్బా నగేష్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంఎస్సీ లో ఉన్న 59 కులాలకుఏబిసిడి వర్గీకరణ చేస్తాంకొత్త పాత ఉద్యోగ నోటిఫికేషన్లలో రిజర్వేషన్లు కల్పిస్తాంప్రత్యేక ఆర్డినెన్స్ తెచ్చివిద్య ఉద్యోగ సాంఘిక సంక్షేమ రంగాలలోమాదిగ మాది ఉపకులాల విద్యార్థులకు న్యాయం చేస్తామనిహామీ ఇవ్వడం జరిగిందిదాదాపు నాలుగు నెలలు గడుస్తున్నాఎస్సీ వర్గీకరణ అంశం గురించి ముఖ్య మంత్రి రేవంత రెడ్డిప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంఎస్సీ వర్గీకరణ విషయంలో జాప్యం చేయడం సిగ్గుచేటుగా భావిస్తున్నాం మాదిగల పైన ప్రేమ ఉంటే చిత్తశుద్ధితోటి ఎస్సీ వర్గీకరణ చేసిఎస్సీ లో ఉన్న 59 కులాలకు రిజర్వేషన్లు ఏబిసిడి వర్గీకరణ చేసిఅన్ని రంగాలలో కూడా జనాభా దామాశిక ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాటిక రామస్వామి గారు MRPS సీనియర్ నాయకులుతుడుం కిరణ్ మాదిగ MRPS రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు



మీసాల అంజన్న మాదిగ , మండల మాదిగ ఐక్యవేదిక అధ్యక్షులు పోలే రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పుల్లయ్య మాదిగ, బెంచి అంజయ్య మాదిగ, శ్రీను మాదిగ, బైరాపూర్ జంగయ్య మాదిగ, భరత్ మాదిగ, క్రిస్టల్ మాదిగ, పెద్దయ్య మాదిగ, తిరుపతయ్య మాదిగ, జై మాదిగ ,పోలి అశోక్ మాదిగ, జంగయ్య మాదిగ, రాజు మాదిగ, నారాయణ మాదిగ, శ్రీను మాదిగ, బాల్ జంగయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక ఇబ్బందులతోనే ఆ నలుగురు ఆత్మహత్యాయత్నం

బెల్లంపల్లి, డిసెంబరు10 (వుదయం ప్రతినిధి) మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం దారుణం జరిగింది. కుమారుడు ఆన్ లైన్ ట్రేడింగ్ లో పెట్టుబడి పెట్టడం.. వాటి ద్వారా అప్పులు పెరిగిపోవడంతో ఓ చిరు వ్యాపారి కుటుంబం మొత్తం మంగళవారం ఆత్మహత్యాయత్నం చేసింది. పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకోవాలనుకున్న ఈ కుటుంబంలోని నలుగురు ప్రస్తుతం ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. తాండూర్ మండలం కాసిపేట గ్రామంలో జరిగిన ఈ విషాద ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.కాసిపేట గ్రామంలో సముద్రాల మొండయ్య కిరాణా షాప్ తో పాటు పాల ప్యాకెట్లు నిర్వహిస్తూ భార్య శ్రీదేవి, కుమారుడు శివ ప్రసాద్, కూతురు చైతన్యతో కలిసి నివసిస్తున్నాడు. కుమారుడు శివప్రసాద్ అప్పులు చేసి ఆన్‌లైన్ యాప్‌ల్లో ట్రేడింగ్ లో భారీగా పెట్టుబడి పెట్టాడు. కానీ వాటిల్లో లాభం రాకపోగా.. పెట్టిన సొమ్ము కూడా పోయింది. దీంతో కుమారుడు చేసిన అప్పులు చెల్లించలేక మంగళవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో కుటుంబంలోని నలుగురు క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. విషం తాగిన అనంతరం మొండయ్య భార్య శ్రీదేవి తన తమ్ముడు రమేష్‌కు ఫోన్ చేసి విషయం చెప్పింది. వెంటనే రమేష్ బావ ఇంటికి వచ్చి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వారిని 108 వాహనంలో బెల్లంపల్లి ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మంచిర్యాలకు తరలించారు. వారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడినుంచివారిని హుటాహుటిన వరంగల్‌కు ఎం జీఎం కు తరలించగా చికిత్స పొందుతున్నారు.

## పంట భీమ మరియు పంట నమోదు పై అవగాహన.

తిరుపతి జిల్లా,చంద్రగిరి, యర్రా వారిపాలెం, డిసెంబర్10(వుదయం ప్రతినిది): యల్లమంద, ఉస్తికాయలపెంట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఖాదర్ బాషా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంటల ఇన్సూరెన్స్ (ప్రధాన మంత్రి ఫసల్ భీమ యోజన) పథకం గురించి వివరించారు, వరి కి ఇన్సూరెన్స్ కోసం ఒక ఎకరాకు ప్రిమియం 630 రూపాయలు చెల్లించాలి చివరి తేది డిసెంబర్ 31 లోగా, వేరుశనగ కి ప్రిమియం 450 రూపాయలు చెల్లించాలి చివరి తేది డిసెంబర్ 15 లోగా %జుజు% సెంటర్ లో క్రాప్ ఇన్సూరెన్స్ రైతులు నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేసారు, సాగు విస్తీర్ణం తగ్గినందుకు గల కారణాలు రైతులని అడిగి తెలుసుకునీ వాటికి ఏమి చేస్తే రైతులని మేలు జరుగుతుంది అని వివరించారు, ఓయన్డిసి గురించి వివరించారు వేరుశెనగ, ఉలవల పొలాలను పరిశీలించి గ్రామసభలు నిర్వహించి పంటలలో





పాటించవలసిన మెలకువలు వివరించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని వారి శాఖలలో అమ లవుతున్న పథకాలు వివరించారు. వ్యవసాయ అధికారి జి. ఖాదర్ బాషా మాట్లాడుతూ ఈ రబి సీసన్ పంట నమోదు, మట్టి నమూన సేకరణ, వివిధ పంటలో విత్తన శుద్ధి, ఎరువుల యాజమాణ్యం, పురుగులు, తెగులు నివారణ చర్యలు గురించి వివరించారు. హార్టికల్చర్ ఆఫీసర్ శివకుమారి మామిడి లో పూత కొరకు తీసుకోవాలిసిన మెలకువలు తెలిపి, మామిడి పంటను క్రాప ఇన్సూరెన్స్ రూ1750/- ఒక ఎకరాకు ప్రీమియం చేలించి %జుజు% నందు డిసెంబర్ 15 తేదీ లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం నుంచి రవి ఘనజీవామృతం, బీజా మృతం తయారు చేసే విధానం ప్రకృతి సాగు చేయటంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు , రైతు సేవాకేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మొదలగురు పాల్గొన్నారు.

## ఘనంగా సేట్ రాంప్రసాద్ ఇనానీ జయంతి వేడుకలు.



(వుదయంప్రతినిది) కామారెడ్డి జిల్లా మద్నూర్ గ్రామ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన సెట్ రాంప్రసాద్ హినాని జయంతి సందర్భంగా మంగళవారం మద్నూర్ గ్రామ పెద్దలు రాజకీయ నాయకులు వ్యాపారులు ఉద్యోగులు, యువకులు ఇచ్చిన గౌరవం పట్ల ఇనాని కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఇనాన్ని జన్మదినం సందర్భంగా మద్నూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ వేడుకలు నిర్వహించారు. అనంతరం పలువురు గ్రామ పెద్దలు రాజకీయ నాయకులు ఉద్యోగస్తులు ఇనాని కుటుంబం అందించిన సేవలు గురించి కొనియాడారు. మా కుటుంబం పట్ల మీ గౌరవానికి మా ప్రత్యేక ధన్యవాదాలు రాంప్రసాద్ హినాని కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో విద్యా వైద్యం అభివృద్ధి కోసం ఎకరాల కొద్ది స్థలం అందజేయడం ఈ కుటుంబ సేవలు మూలంగా మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు బాలుర రెసిడెన్షియల్ పాఠశాల కళాశాల ఏర్పాటు ప్రభుత్వ ఆస్పత్రికి అందజేసిన భూదాతకు గ్రామస్తులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల పట్ల విగ్రహం చుట్టుపక్కల పరిసరాలను ప్రత్యేకంగా శుభ్రపరచిన గ్రామ కార్యదర్శి సందీప్ కుమార్ కు ఆ కుటుంబ సభ్యులతో పాటు పలువురు రాజకీయ నాయకులు అభినందించారు. ఈనాని జయంతి వేడుకల్లో ఎంపీడీవో రాణి, గ్రామ కార్యదర్శి సందీప్ కుమార్, పశు వైద్య డాక్టర్ బండి వార్ విజయ్, రాజకీయ నాయకులు మాజీ ఎంపీపీ ప్రజ్ఞా కుమార్, హనుమాన్లు స్వామి, మాజీ సర్పంచ్ సురేష్ కృష్ణ పటేల్, తెప్ప తుకారం, వ్యాపార వేత్తలు కంకాని గోవింద్, సెట్ మోదని సురేష్, సెట్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువకులు, ఇనాని కుటుంబ సభ్యులు పెద సంఖ్యలో పాలొన్నారు.

# రెవిన్యూ సదస్సులో పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.

**– రైతుల సమస్యల పరిష్కారానికే "మీ భూమి – మీ హక్కు" కార్యక్రమం.**

**– చంద్రగిరి వారిపల్లి పరిసర ప్రాంతాల్లో పంటలను ధ్వంసం చేస్తున్న ఏనుగులు.**

తిరుపతి జిల్లా,చంద్రగిరి, పాకాల, డిసెంబర్10 (వుదయం ప్రతినిది): రైతుల సమస్యల పరిష్కారానికి "మీ భూమి–మీ హక్కు" రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు.చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం వల్లివేడు గ్రామ సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెవెన్యూ సదస్సులో పాల్గొనటానికి వల్లివేడు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇది ప్రజలందరి ఆశలు, ఆకాంక్షల మేరకు ఏర్పాటైన ప్రజా ప్రభుత్వమన్నరు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంతో పాటు ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించే బాధ్యత చేపట్టిందని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రజల భూములకు రక్షణ లేకుండా భయభ్రాంతులకు గురి చేసింది అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండో సంతకంతోనే రద్దు చేసిందని గుర్తు చేశారు. 'మీ భూమి–మీ హక్కు' నినాదంతో భూములకు రక్షణ కల్పించేలా ల్యాండ్ గ్రాబింగ్ (ప్రొహిబిషన్) యాక్ట్ - 2024ను ప్రవేశపెట్టామని,దీనికి కొనసాగింపుగా ఈ నెల 6వ తేదీ నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో 33 రోజుల పాటు రెవెన్యూ సదస్సులు నిర్వహించడానికి షెడ్యూల్ తయారు చేసిందన్నారు. రైతులకు భూమితో ఉండే అనుబంధం విడదీయరానిదని,ప్రతీ కుటుంబానికి భూమి అనేది ఒక భరోసా,ఒక ఆస్తి,ఒక భవిష్యత్తు ఆధారమని వివరించారు. ముఖ్యంగా రెవిన్యూ సదస్సు తూతూ మంత్రంగా చెయడం లేదు.ఇప్పుడు ఇచ్చిన వినతులు 3 నెలల్లో పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటాం.మండల స్థాయిలో రెవిన్యూ సదస్సు వినతులు పరిష్కారం కాకపోతే ఆర్డీవో, జిల్లా సబ్ కలెక్టర్, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేవిధంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నడూ లేనట్టుగా సృష్టించిన భూ సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తలపెట్టారని, దానికి అనుగుణంగా గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలపై బాధితులు ప్రభుత్వం చుట్టూ తిరగడం కాదని, ప్రభుత్వమే( అధికారులు) ప్రజల వద్దకు వచ్చి సమస్య పరిష్కరించాలనేది రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమని చెప్పారు.రైతు యొక్క సమస్యలు,భూ కొలతల్లో తేడాలు,సర్వే నెంబర్లలో మార్పులు, వారసత్వం పేర్ల నమోదు, సరిహద్దు సమస్య,భూ విస్తీర్ణంలో తేడాలు,రీసర్వే రికార్డుల్లో నమోదైన తప్పులు,కబ్జాలతో ప్రజలు కోల్పోయిన భూములు, అసైన్డ్,చుక్కల భూముల పరాధీనం వంటి వాటిపై వినతులు తీసుకుని పరిష్కారం చూపుతారని వివరించారు. గత ప్రభుత్వం అహంకారంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బొమ్మలు ముద్రించుకుని ఆనందం పొందాలని చూసిన గత పాలకులు. కూటమి ప్రభుత్వం




వచ్చిన వెంటనే పాసు పుస్తకాలను రద్దు చేసి, కూటమి ప్రభుత్వం రాజముద్రతో ముద్రించిన కొత్త పాసు పుస్తకాలు ఇచ్చే ప్రక్రియకు ఇప్పటికే శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం . గత ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ యాక్ట్ లో సుమారు 1లక్ష 14 వేల ఎకరాల ప్రజల భూమిని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లోని ఎమ్మెల్యేలు, మంత్రులు ఫ్రీ హోల్డ్ లాండ్స్ పేరుతో అమ్ముకోవడం జరిగిందని తెలిపారు. వాటి విలువ సుమారు 20 వేల కోట్లు అని ఎంఎల్ఏ పేర్కన్నరు.గత ప్రభుత్వం హయాంలో భూ సర్వే పేరుతో రాళ్ళు నాటడానికి సుమారు 500 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే స్థానిక నాయకులు, గ్రామస్తులను,
ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వల్లివేడు గ్రామంలోని సమస్యలు మినరల్ వాటర్ ప్లాంట్, ఎస్సీ కాలనీకి శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలి, చంద్రగిరివారిపల్లి ఎస్టీ కాలనీ ప్రజలకు ఇంటి పట్టాలు మంజూరు, ముఖ్యంగా పాకాల మండలంలోని వల్లేవేడు పంచాయతీ సమీప గ్రామాలలో ఏనుగులు పంట పొలాలను ధ్వంసం ఏనుగుల నుండి పంటలను రక్షించాలని సమీప గ్రామాలైన చంద్రగిరివారిపల్లి, వల్లివేడు, ఇపాలగుట్టవారిపల్లి, వరదప్పునాయుడుపేట గ్రామ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన గ్రామస్తులు. కలెక్టర్ మరియు ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని రైతులకు తెలిపిన ఎమ్మెల్యే. వల్లివేడు పంచాయతీలో సత్వరమే పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం రెవెన్యూ సదస్సుకు విచ్చేసిన గ్రామ ప్రజలు వద్దనుండి విన్నతులు స్వీకరించారు. వినతి పత్రాలు స్వీకరించిన అధికారులు తక్షణమే మీ ఫిర్యాదును స్వీకరించినట్టు ఒక రసీదు కూడా ఇవ్వడం జరుగుతుందని రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రామాపురం నాలుగవ వార్డులో బోర్ వేయించిన మాజీ ఎంపీపీ

**నీటి ఎద్దడిని తెలుసుకొని వెంటనే బోరు పాయింట్ పట్టించిన కొట్టే పద్మాసైదేశ్వరరావు**



మేళ్లచెరువు/ హుజూర్నగర్ డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామంలో నాలుగవ వార్డు ప్రజలు నీటి ఎద్దడి ఎదుర్కొనగా వెంటనే సమస్యను తెలుసుకుని తన సొంత ఖర్చులతో బోరు పాయింట్ పట్టించిన మాజీ ఎంపీపీ కొట్టే పద్మ సైదేశ్వర రావు.వెంటనే మోటర్ కూడా బిగిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. దీనికి సుమారు ఒక లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు.రామాపురం గ్రామంలో ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.బోరు వేపించినందుకు నాలుగో వార్డు ప్రజలు కొట్టే పద్మసైదేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలోమండల పార్టీ నాయకులు రంగిశెట్టి. వెంకయ్య,యువ నాయకులు కొట్టే. మాధవరావు,మాజీ వార్డ్ మెంబర్లు హైమావతి, సైదేశ్వరరావు, కొడారి. నాగయ్య,నూకల. గోవిందయ్య ,నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# వేముల విపుల్ కు స్వాగతం పలికిన యూత్ కాంగ్రెస్ నాయకులు



చిట్యాల డిసెంబర్ 10(వుదయం ప్రతినిధి) విదేశాలకు చదువు కోసం వెళ్లి లండన్ నుండి స్వదేశానికి విచ్చేసిన యువ నేత వేముల విపుల్ (సన్నీ) శంషాబాద్ విమానాశ్రయంలో నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికిన యూత్ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు ఉగ్గిడి శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుగుడు రవి యాదవ్,నార్కట్ పల్లి,కేతేపల్లి,రామన్నపేట మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా పృథ్వీ,మున్నా అశోక్ యాదవ్,బట్టె సంతోష్ కుమార్,చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పానుగుళ్ల శివ నాయకులు ఆవుల సుందర్,కొసనం అశోక్,బంగి మహేష్,రెముడాల నర్సింహ్మా,అభినయ్,సామిడి సాయికృష్ణ రెడ్డి,జక్కలి రాజు, మర్రి శేఖర్, మేడబోయిన సురేష్, చీమల సతీష్,రూపని అజిత్,మేడబోయిన సిద్దు, ఫనీ, తరుణ్, అఖిల్, నాగరాజు, రియాజ్, శిగ శంకర్, సాయితేజ,ఆదర్శ్,సుజీత్, మేడి మనోజ్,అఫ్ రోజ్,గద్దపాటి గణేష్,చింత రఘు,శనిగారపు గణేష్,చిన్నపాక చందు,మోరాజ్ సురేష్,శ్యామ్ సుందర్ రెడ్డి,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేముల విపుల్ కు స్వాగతం పలికిన యూత్ కాంగ్రెస్ నాయకులు



చిట్యాల డిసెంబర్ 10(వుదయం ప్రతినిధి) విదేశాలకు చదువు కోసం వెళ్లి లండన్ నుండి స్వదేశానికి విచ్చేసిన యువ నేత వేముల విపుల్ (సన్నీ) శంషాబాద్ విమానాశ్రయంలో నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికిన యూత్ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు ఉగ్గిడి శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుగుడు రవి యాదవ్,నార్కట్ పల్లి,కేతేపల్లి,రామన్నపేట మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా పృథ్వీ,మున్నా అశోక్ యాదవ్,బట్టె సంతోష్ కుమార్,చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పానుగుళ్ల శివ నాయకులు ఆవుల సుందర్,కొసనం అశోక్,బంగి మహేష్,రెముడాల నర్సింహ్మా,అభినయ్,సామిడి సాయికృష్ణ రెడ్డి,జక్కలి రాజు, మర్రి శేఖర్, మేడబోయిన సురేష్, చీమల సతీష్,రూపని అజిత్,మేడబోయిన సిద్దు, ఫనీ, తరుణ్, అఖిల్, నాగరాజు, రియాజ్, శిగ శంకర్, సాయితేజ,ఆదర్శ్,సుజీత్, మేడి మనోజ్,అఫ్ రోజ్,గద్దపాటి గణేష్,చింత రఘు,శనిగారపు గణేష్,చిన్నపాక చందు,మోరాజ్ సురేష్,శ్యామ్ సుందర్ రెడ్డి,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు

## ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలి :జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాచలం నియోజకవర్గం డిసెంబర్10(వుదయం ప్రతినిధి): ముక్కోటి మహోత్సవాలు సజావుగా ప్రశాంతంగా జరిగేందుకు అధికారులకు అప్పగించిన విధులను అంకితభావంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ భద్రాచలం ఆర్డీవో కార్యాలయం లో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణ పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మహోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ భద్రాచలం ఆర్డీవో, బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ శాఖ చేపట్టాలని చెప్పారు. లాడ్జి, హోటల్ యజమానలనులతో సమావేశం నిర్వహించి ధరల నిర్ణయించాలని సబ్ కలెక్టర్‌కు సూచించారు.ఆలయ పరిసరాల్లో సీసీటీవీ లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భద్రాచలం, దుమ్ముగూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని, హంస వాహనం తనిఖీ చేసి ధృవీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈ ఈ ని ఆదేశించారు. హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు నాణ్యతను తనిఖీ చేసి నివేదిక అందజేయాలని ఆహార తనిఖీ, తూనికలు కొలత శాఖల అధికారులను ఆదేశించారు.

భద్రాచలం పట్టణంలో మరియు పర్ణశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. దుమ్ముగూడెంలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి సెక్టార్‌కు ఏర్పాట్లు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని చెప్పారు. భక్తులకు బస్సులు, రైల్వే సమయాలను, అలాగే జిల్లాలోని ప్రముఖ దర్శనీయ స్థలాలను తెలియజేయు చార్టులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులు వాహనాలను పార్కింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. భద్రాచలం కరకట్ట వద్ద మరుగుదొడ్ల నిర్మాణం లో ప్రణాళికలు సిద్ధం చేయడంలో అలసత్వం వహించిన అధికారుల పట్ల అసహనం వ్యక్తం చేశారు.తెప్పోత్సవం వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలతో పాటు ఈసారి భద్రాచలం పర్యాటక కేంద్రం అభివృద్ధి పరచుటకు గాను రాష్ట్రస్థాయి కళాకారులచే భద్రాచలం ప్రాముఖ్యత తెలిపే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు మరియు గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలో అన్ని విమానాశ్రయాల్లో భద్రాచలం యొక్క ప్రాముఖ్యత తెలిపే విధంగా గోడ పత్రికలు ఏర్పాటు అయ్యే విధంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలంలో పర్యాటకరంగా అభివృద్ధి పరుచుటకు గాను గిరిజన మ్యూజియం మరియు దుమ్ముగూడెంలో పర్యాటకులు గిరిజనుల యొక్క సాంప్రదాయం ఉట్టిపడేలా మరియు పర్యాటకులు ఆహ్లాదకరంగా గడిపే విధంగా నిర్మించడం జరుగుతుందని అదేవిధంగా కిన్నెరసాని లో పుట్టి ప్రయాణం మరియు కాటేజీల నిర్మాణం చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు.

భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో గుంతలు పడిన రోడ్డును రెండు రోజుల్లో వెట్ మిక్సర్ తో పుడ్చాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలోజిల్లా ఎస్పీ రోహిత్ రాజ్,ఐటీడీఏ పీవో రాహుల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీవో దామోదరరావు మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు నియామకం



అలంపూర్ డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలంలో మంగళవారం 18మంది పోలింగ్ అధ్యక్షులకు నియమించారు. అనంతరం భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎన్ రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ దినదినాభివృద్ధి చెందుతుందని తెలిపారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 36% ఓట్లు భారతీయ జనతా పార్టీ పడ్డాయని తెలిపారు. ఇప్పుడు గతంలో 10 సంవత్సరాలు పాలన చేసిన టిఆర్ఎస్ పార్టీ కేవలం మూడు స్థానాలకే పరిమితమైంది. 16% ఓట్లు మాత్రమే టిఆర్ఎస్ పార్టీకి వచ్చినాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలు పూర్తిగా విరక్తి చెందారని, 6 గ్యారంటీలు 426 మోసాలతో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి, బస్సు సంస్థలకు డబ్బు చెల్లించే పరిస్థితి ప్రభుత్వం కు లేదని తెలిపారు. కల్లబొళ్ళు మాటలు చెప్పి మహిళలందరికీ రూ. 2500/- ఇవ్వలేదు. అదేవిధంగా రెండు వేల పెన్షన్ 4000 చేస్తానని ఇప్పటివరకు చేయలేదు. రైతులందరికీ రుణమాఫీ చేస్తానని 40 శాతం మంది రైతులకు మాత్రమే అయింది. మిగతా 60 శాతం రైతుల పరిస్థితి ఏంది? అదేవిధంగా మీరు రైతు భరోసా ఇస్తానని రైతులందరికీ మోసం చేసి ఓట్లు వేయించుకున్నారు. కానీ రైతు భరోసా లేదు రైతు బంధు లేదు. అదే విధంగా దీంతోపాటు నిరుద్యోగ భృతి లేదు. అదే విధంగా ప్రతి హామీ కూడా నిలబెట్టే పరిస్థితి లేదు. పెళ్లయిన ప్రతి ఒక్కరికి తులం బంగారు, లక్ష రూపాయలు అన్నారు. ఇంతవరకు దాని ఊసే లేదు. రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో జోగులాంబ గద్వాల జిల్లాలో భారతీయ జనతా పార్టీ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుంటుందన్నారు. ఒక సంవత్సరం లోపలే కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో వ్యతిరేకత వచ్చింది. రేవంత్ రెడ్డి మీద కాంగ్రెస్ పార్టీ మీద ప్రతి ఒక్కరు కూడా అసంతృప్తిగా వున్నారు. విద్యార్థులు, రైతులు, కార్మికులు, కర్శకులు, మహిళలు, ఏ ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదు. కావున ప్రజలు రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని ఆదరిస్తారు. స్థానిక సంస్థలకు ఇచ్చే ప్రతి రూపాయలో నరేంద్ర మోడీ 90 పైసలు అంటే 90% నరేంద్ర మోడీ గారి ఇస్తే పది శాతం కూడా రాష్ట్రం ఇచ్చే పరిస్థితి లేదు. గ్రామపంచాయతీ లో జరిగే సిసి రోడ్లు, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, టాయిలెట్లు, ఐదు కేజీల బియ్యం, ఏది చూసినా నరేంద్ర మోడీ తప్ప గతంలో బిఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం వాటిని అమలు చేసే పరిస్థితి కూడా లేదు. కాంగ్రెస్ వాళ్లకు కచ్చితంగా ఓడిపోతుందనే భయం ఉందని జిల్లా అధ్యక్షులు రామచంద్రా రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా జోగులాంబ గద్వాల జిల్లాలో 50వేల మంది పైన సభ్యులు భారతీయ జనతా పార్టీలో చేరారు. అదేవిధంగా ప్రతి పోలింగ్ బూత్ లో పెద్ద ఎత్తున కమిటీలు ఇవ్వడం జరుగుతుంది. దానిలో భాగంగా రాజోలి మండల కేంద్రంలో విచ్చేసి పోలింగ్ బూత్ అధ్యక్షులు నియమించడం జరిగింది. అతి త్వరలో మండల అధ్యక్షులు, జిల్లా కమిటీలు ఉంటాయని జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంజీవరెడ్డి, మండలం రిటర్న్అధికారి ఓంకార్, శశి మల్లేష్, రాజేష్, అంకతిరావు, గట్టు రాము, బస్వది అంజి, భీమన్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టించుకోని ప్రభుత్వం.. కొనసాగుతున్న సమ్మె

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె



నల్గొండ, డిసెంబర్ 10, (వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెబాట పెట్టారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మెను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు 19300, నల్లగొండ జిల్లాలో దాదాపు 1100 మంది వివిధ విభాగాలలో పనిచేస్తున్నారని తెలిపారు .గత 20 సంవత్సరాలుగా విద్యాశాఖలో పనిచేస్తున్న మాకు సరైన వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నామని , 2023 హనుమకొండలో జరిగిన ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేసే అందరిని రెగ్యులర్ చేసి పేస్కేల్ ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించారని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో నిరవధిక సమ్మె కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధులు క్రాంతి కుమార్, కంచర్ల మహేందర్, డి నిలాంబరి,జిల్లా అధ్యక్షుడు మొలుగూరి కృష్ణ, కార్యదర్శి బొమ్మగాని రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్ , మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి సావిత్రి , కోశాధికారి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలను పరిశీలించిన కలెక్టర్



మెదక్, ( 2024 డిసెంబర్ 10 వుదయం ప్రతినిధి : మంగళవారం మెదక్ జిల్లా కేంద్రం పిల్లకొటల లో వైద్య మెడికల్ కాలేజ్ క్యాంటీన్, హాస్టల్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రత్యక్ష తరగతులు సోమవారం నుండి ప్రారంభం కానున్నట్టు తెలిపారు. వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రత్యేక చొరవతో విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్, క్యాంటీన్ మెస్ వసతులు కల్పించడం జరిగిందన్నారు. నిరుపేదలకు వైద్యం అందించే దిశగా ఒక మెదక్ ప్రాంతంలో మెడికల్ కాలేజీని ప్రభుత్వం తరపున సంపూర్ణంగా వైద్య సేవలకు ఈ ప్రాంతవాసులు వినియోగించుకునేలాగా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రవీందర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లెడ బండ గ్రామంలో తెలంగాణ ప్రజా వీరుడు పండుగల సాయన్న 134 వ వర్ధంతి



(గద్వాల డిసెంబర్ 10 వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా జిల్లెడ బండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోరాట యోధుడు, తెలంగాణ ప్రజా వీరుడు పండుగల సాయన్న ముదిరాజ్ గారి 134వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. నిజాం నిరంకుశ పాలనలో వర్గాల పక్షాన పోరాటం చేసి భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, పెట్టుబడిదారీ ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేయడమే కాకుండా ప్రజలు పట్టెడన్నం కోసం పరితపిస్తున్న రోజులలో ఊరురా కందురల పేరుతో ఉత్సవాలను నిర్వహించి భోజనాలను పెట్టించి పండగ వాతావరణాన్ని నెలకొల్పి పేదల ఆకలిని తీర్చిన మహానుభావుడు పండుగల సాయన్న, అదేవిధంగా ఆ కాలంలోనే ప్రజలు కూడు, గూడు, గుడ్డ కొరకు ఇబ్బంది పడుతున్న రోజులలో సామూహిక వివాహాలు నిర్వహించి ప్రజలలో సామాజిక చైతన్యాన్ని నింపిన సామాజిక ఉద్యమకారుడు పండుగల సాయన్న గారిని స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నది కావున ఆయన పోరాట సామజిక స్ఫూర్తితో ప్రజలు ముందుకెళ్లాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జోగులాంబ గద్వాల జిల్లా గౌరవ అధ్యక్షులు ర్యాలంపాడు నరసింహులు ముదిరాజ్ ,జిల్లెడ బండ పరుశరాముడు ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి లక్ష్మన్న ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపాలెం సురేష్ ముదిరాజ్,జిల్లా ప్రధాన కార్యదర్శిజి బీచుపల్లి ముదిరాజ్ , జిల్లెడ బండ మద్దిలేటి ముదిరాజ్, వీరన్న ముదిరాజ్ ,రవి ముదిరాజ్, వెంకట రాములు ముదిరాజ్,కార్యవర్గ సభ్యులు రేకులపల్లి సవరన్న ముదిరాజ్, ఉమిత్యాల వీరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీ.




నర్సంపేట డిసెంబర్10(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలో భాగంగా జిల్లా స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి నర్సంపేట పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాలు మరియు పాఠశాలలను సందర్శించడం జరిగింది. దీనిలో భాగంగా రామాలయం ప్రాథమిక పాఠశాల మరియు పాఠశాల ఆవరణలో గల అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. తనిఖీలో ఆహార పదార్థాల నిలువలు, స్టాక్ చేసుకునే పద్ధతి, వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి తో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, ఉపాధ్యాయులు రవీందర్, వెంకటేశ్వర్లు, పద్మ, అంగన్వాడీ టీచర్లు నల్లా భారతి, బత్తిని శిరీష, గౌసియా, ఆయా సునీత తదితరులు ఉన్నారు.

# 43వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి



మెదక్, ( 2024 డిసెంబర్ 10 వుదయం ప్రతినిధి : ఏబీవీపీ 43 వ రాష్ట్ర మహాసభల గోడపత్రికను మంగళవారం రామాయంపేట పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 23, 24, 25 తేదీలలో సిద్దిపేటలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి సుమారు 1500 మంది యూనివర్సిటీ విద్యార్థి నాయకులు ప్రొఫెసర్లు ప్రముఖులు, రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థి నాయకులు హాజరుకానున్నారు. మహాసభలలో విద్యారంగ సమస్యల పైన విద్యారంగ స్థితి, రాష్ట్ర సమస్యల పైన రాష్ట్ర స్థితి అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ కొరకు, డ్రగ్స్ మహమ్మారి నిర్మూలన ఏ విధంగా చేయాలనేటువంటి విషయాలపైన విద్యార్థులతో చర్చించి తీర్మానాలు ప్రవేశపెట్టనున్నారు.

ఈ యొక్క రాష్ట్ర మహాసభల యొక్క ముఖ్య ఉద్దేశం పంచ పరివర్తనం. కావున ఒక రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హరి, సంయుక్త కార్యదర్శి నవీన్, అర్జున్, మహిళా కన్వీనర్ నికిత, సోషల్ మీడియా కన్వీనర్ భరత్ సింగ్, కార్యకర్తలు సంపత్, ఆదర్శ్, వంశి, విష్ణు, శివదత్త, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్



# యూపీఐ ట్రాన్సాక్షన్..

## జనవరి 1 నుంచి కీలక మార్పులు..




జనవరి 1 నుండి యూపీఐ డబ్బు లావాదేవీ పరిమితులు మాత్రమే కాకుండా కొన్ని కొత్త నియమాలు కూడా అమలులోకి వస్తాయి. దీని ప్రకారం, UPI 123 పే ద్వారా చేసే లావాదేవీలకు ఎటువంటి సేవా ఛార్జీ విధించరు. అంతేకాకుండా. 2024 సంవత్సరం ముగుస్తుంది. 2025 సంవత్సరం రాబోతోంది. ఈ పరిస్థితిలో యూపీఐ లావాదేవీలకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముఖ్యమైన నోటిఫికేషన్‌లను విడుదల చేసింది. కొత్త ఆర్‌బీఐ ద్రవ్య విధానం 2025 జనవరి నుంచి అమల్లోకి రానుంది. యూపీఐ సేవను ఉపయోగించే పబ్లిక్ ఈ నియమాలను తెలుసుకోవడం అత్యవసరం. యూపీఐ లావాదేవీలకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన కొత్త నియమాలు, వాటి ద్వారా జరిగే మార్పులను వివరంగా చూద్దాం. భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రకటించిన కొత్త నిబంధనలు డిజిటల్ మనీ లావాదేవీలపై ప్రత్యక్ష ప్రభావం, మార్పును చూపుతాయి. ముందుగా యూపీఐ లావాదేవీ పరిమితులకు తీవ్రమైన మార్పులు చోటు చేసుకోనున్నాయి. అంటే జనవరి 1 నుండి UPI 123 చెల్లింపు లావాదేవీ పరిమితిని పెంచారు. గతంలో UPI చెల్లింపు పరిమితి కేవలం రూ.5,000 కాగా, ఇప్పుడు దానిని రూ.10,000కి పెంచారు. రిజర్వ్ బ్యాంక్ ఈ కొత్త నిబంధనలను ప్రకటించినప్పటికీ, బ్యాంకులు, సర్వీస్ ప్రొవైడర్లు ఈ నిబంధనలను పాటించడానికి, వినియోగదారులకు సేవలను అందించడానికి సమయం ఇచ్చారు. ఈ వ్యవధి డిసెంబర్ 31తో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో జనవరి 1 నుంచి ఈ కొత్త నిబంధనలను అమలు చేయాలని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ నిర్ణయించింది. అలాగే, జనవరి 1 నుండి కొత్త యూపీఐ చెల్లింపులు చెల్లింపు లావాదేవీ పరిమితిని అనుసరించాలని బ్యాంకులకు సూచించింది. జనవరి 1 నుండి యూపీఐ డబ్బు లావాదేవీ పరిమితులు మాత్రమే కాకుండా కొన్ని కొత్త నియమాలు కూడా అమలులోకి వస్తాయి. దీని ప్రకారం, UPI 123 పే ద్వారా చేసే లావాదేవీలకు ఎటువంటి సేవా ఛార్జీ విధించరు. అంతే కాకుండా ఇంటర్నెట్ సర్వీస్ లేకుండా రెమిటెన్స్ సర్వీస్ కూడా అందించబోతోంది. అంటే బీచర్ ఫోన్ల ద్వారా ఐవీఆర్ (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్) నంబర్‌ను ఉపయోగించి డబ్బు లావాదేవీలు చేయవచ్చు. మీరు ఇంటర్నెట్ సేవతో మొబైల్ ఫోన్‌లను కలిగి ఉండవలసిన అవసరం లేదు.




# దేశంలో స్టార్టప్‌ల జోరు.. ఉద్యోగాల కల్పనలో తగ్గేదేలే.!

దేశంలోని యువత వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతున్నారు. చదువు పూర్తయిన వెంటనే సొంతంగా వ్యాపారం చేయాలని ఆలోచిస్తున్నారు. కొత్త ఆలోచనలతో సరికొత్త సంస్థలకు అంకురార్పణ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో స్టార్టప్ ల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఒక వ్యాపారానికి సంబంధించిన ముందు రూపమే స్టార్టప్ అని చెప్పవచ్చు. వీటికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం కూడా చాలా బాగుంది. దేశంలో గుర్తింపు పొందిన స్టార్టప్ లు దాదాపు 55 పరిశ్రమల్లో 16.6 లక్షల ఉద్యోగాలు అందించాయి. పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రమోషన్ విభాగం (డీపీఐఐటీ) తెలిపిన వివరాల ప్రకారం..

స్టార్టప్ లు సాంకేతికతకు అతీతంగా పనిచేస్తున్నాయి. దేశంలో పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయి. వాటి సంఖ్యలో వేలల్లో కాదు, లక్షల్లో ఉండడం విశేషం. 2024 అక్టోబర్ 31 నాటికి అనేక ఉద్యోగాలు కల్పించాయి. ఐటీ సేవల్లో 2,04,119, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ లో 1,47,639, నిర్మాణ రంగంలో 88702, విద్యకు సంబంధించి 90,414, ఆహారం పానీయల రంగంలో 88,468, గ్రీన్ టెక్నాలజీలో 27,808, పునరుత్పాదక ఇంధనంలో 41,523, ప్రొఫెషనల్ సేవల్లో 94,060, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ లో 23,918, రోబోటిక్స్ రంగంలో 5,956 ఉద్యోగాలు అందించాయి. కేంద్ర ప్రభుత్వం 2016 జనవరి 1న స్టార్టప్ ఇండియా అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇది ఎన్నో స్టార్టప్ లకు అంకురార్పణ గా నిలిచింది. వాటికి పెట్టుబడులను సమీకరించడంలో కీలకంగా వ్యవహరించింది. 19 అంశాల యాక్షన్ ప్లాన్ ను అమలు చేస్తూ స్టార్టప్ ల వికాసానికి చేయూత అందిస్తోంది. వాటికి రాయితీల కల్పన, ప్రోత్సాహకాల పంపిణీ, పెట్టుబడుల సమీకరణ, పరిశ్రమ వర్గాల సహకారం లభించేలా చర్యలు తీసుకుంటోంది. స్టార్టప్ ల ప్రగతి కోసం నిర్మాణాత్మక ఫ్రేమ్ వర్కును స్టార్టప్ ఇండియా చేపట్టింది. స్టార్టప్ ల కోసం ఫండ్స్ ఫండ్స్ (ఎఫ్ఎఫ్ఎస్), స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీమ్ (ఎస్ఐఎస్ఎఫ్ఎస్), క్రెడిట్ గ్యారంటీ స్కీమ్ (సీజీఎస్ఎస్)ను అమలు చేస్తోంది. దేశంలోని స్టార్టప్ లకు ర్యాంకులు, నేషనల్ అవార్డులు అందజేస్తూ, ఇన్నోవేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రోత్సాహం అందిస్తోంది.

# అదిరే ఆఫర్ ప్రకటించిన బజాజ్



సాధారణంగా మోటారు సైకిళ్లన్నీపెట్రోలుతో నడుస్థాయి. ఏ కంపెనీ వాహనం తీసుకున్నా దానిలో పెట్రోలు పోయించాల్సిందే. ఇటీవల ఎలక్ట్రిక్ స్కూటర్ల సందడి నెలకొంది. ఇంట్లోని విద్యుత్ తో వీటి బ్యాటరీలను చార్జింగ్ చేసుకుని వినియోగించుకోవచ్చు. అయితే బజాజ్ ఆటో కంపెనీ ఫ్రీడమ్ 125 పేరుతో సీఎన్ జీ (కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్)తో నడిచే మోటారు సైకిల్ ను విడుదల చేసింది. పెట్రోలు వాహనాలతో పోల్చితే దీనికి నిర్వహణ ఖర్చులు 50 శాతం తగ్గుతాయని తెలిపింది. గత జూలైలో రూ.95 వేల (ఎక్స్ ఫోరూమ్)కు విడుదల చేసింది. ప్రస్తుతం మరో పదివేల తగ్గింపు అమలు చేస్తుంది. ప్రపంచంలో పెట్రోలు, ఎలక్ట్రిక్ కాకుండా సీఎన్ జీ తో నడిచే మొట్టమెదటి మోటారు సైకిల్ ఫ్రీడమ్ 125. దీంతో ఈ బైక్ విడుదలకు ముందే వార్తల్లో నిలిచింది. దేశ మార్కెట్ లోకి జూలైలో ఘనంగా విడుదలైంది. ఐదు నెలల్లోనే రూ.పది వేల తగ్గింపుతో అందుబాటులోకి వచ్చింది. సీఎన్ జీతో పాటు పెట్రోలుతో కూడా ఈ బండి నడిచేలా ఏర్పాట్లు చేశారు. వాహన యజమాని తన అవసరాలన్ని బట్టి వినియోగించుకోవచ్చు. దేశంలోని డీలర్లకు దాదాపు 80 వేల ఫ్రీడమ్ 125 సీఎన్ జీ మోటారు సైకిళ్లను కంపెనీ సరఫరా చేసింది. ఐదు నెల్లల్లో దాదాపు 35 వేల వాహనాల అమ్మకాలు జరిగాయి. అయితే ధర తగ్గింపు వెనుక గల కారణాన్ని కంపెనీ మాత్రం వెల్లడించలేదు. సంవత్సరం పూర్తి కానున్నడంతో పెండింగ్ జాబితాను క్లియర్ చేసుకోవడానికి ఈ చర్యలు తీసుకుందని భావిస్తున్నారు. బజాజ్ ఫ్రీడమ్ 125 సీఎన్ జీ మోటారు సైకిల్ మూడు రకాల వేరియంట్లలో విడుదలైంది. వాటికి డ్రమ్, డ్రమ్ ఎల్ఈడీ, డిస్క్ ఎల్ఈడీ అని పేర్లు పెట్టారు. వీటిలోని మొదటి రెండు వేరియంట్లకు ధరలను కంపెనీ తగ్గించింది. డ్రమ్ వేరియంట్ ధర రూ.95 వేలు కాగా, దానిపై రూ.5 వేలు తగ్గించి, రూ.90 వేలకు అందుబాటులోకి తీసుకువచ్చింది. డ్రమ్ ఎల్ఈడీ రూ.1.05 లక్షలు కాగా, దానిపై రూ.పదివేల తగ్గింపు ప్రకటించింది. దీంతో బండి రూ.95 వేలకు అందుబాటులోకి వచ్చింది. ఇవన్నీ ఎక్స్ షోరూమ్ ధరలు. ఈ మోటారు సైకిల్ సీటు కింద సీఎన్ జీ ట్యాంక్ అమర్చారు. దీనిలో పాటు 125 సీసీ పెట్రోలు ఇంజిన్ కూడా ఏర్పాటు చేశారు. ఈ ఇంజిన్ నుంచి 9.4 బీహెచ్ పీ, 9.7 ఎన్ఎం టార్క్ విడుదల అవుతుంది.

# సేవింగ్ ఖాతాలో ఎంత డిపాజిట్ చేయొచ్చు..

## ఆదాయపు పన్ను కొత్త నిబంధనలు

సేవింగ్స్ ఖాతాలలో పెట్టుబడి పెట్టే ప్రతి వ్యక్తి ఆదాయపు పన్ను శాఖ పైన పేర్కొన్న నిబంధనలను అనుసరించి డిపాజిట్ చేయాలి. ఈ పరిమితులకు మించి లావాదేవీలు జరిగితే సంబంధిత బ్యాంకులు ఐటీ శాఖకు రిపోర్ట్ చేస్తాయి. ప్రజలు తమ బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకునేందుకు




సంబంధించి ఆదాయపు పన్ను శాఖ కీలక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ప్రజలు తమ బ్యాంకు సేవింగ్స్ ఖాతాల్లో రోజుకు ఎంత డబ్బు జమ చేసుకోవచ్చో.. ఏడాదిలో ఎంత డబ్బు జమ చేసుకోవచ్చో కొత్త నోటిఫికేషన్ విడుదల చేసింది. నోటిఫికేషన్‌లో పేర్కొన్న పరిమితిని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, జరిమానాలు విధిస్తామని ఆదాయపు పన్ను శాఖ స్పష్టం చేసింది.

ఈ సందర్భంలో బ్యాంకు సేవింగ్స్ ఖాతాల్లో డిపాజిట్ చేయడానికి ఆదాయపు పన్ను శాఖ ప్రకటించిన కొత్త పరిమితులు ఏమిటి, డిపాజిట్ ఉల్లంఘిస్తే ఎలాంటి చర్యలు తీసుకుంటారు మరియు ఎంత జరిమానా విధిస్తారో వివరంగా చూద్దాం. ఇంతకు ముందు ప్రజలు తాము సంపాదించిన డబ్బును కరెన్సీ నోట్ల రూపంలో తమ ఇళ్లలో ఉంచుకునేవారు. కానీ బ్యాంకుల ప్రవేశంతో తమ అవసరాల కోసం మాత్రమే కొంత మొత్తాన్ని ఇంట్లో ఉంచుకుని మిగిలిన మొత్తాన్ని బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నారు. డిపాజిట్ చేసిన సొమ్మును తమ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. మరికొందరు తమ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాము సంపాదించిన డబ్బును పొదుపు పథకాల్లో పెట్టుబడి పెడుతుంటారు. ఈ పరిస్థితిలో ఆదాయపు పన్ను శాఖ బ్యాంకు పొదుపు ఖాతాలలో డబ్బు డిపాజిట్ చేయడానికి సంబంధించి కొన్ని ముఖ్యమైన నోటిఫికేషన్‌లను విడుదల చేసింది. సేవింగ్స్ ఖాతాలలో పెట్టుబడి పెట్టే ప్రతి వ్యక్తి ఆదాయపు పన్ను శాఖ పైన పేర్కొన్న నిబంధనలను అనుసరించి డిపాజిట్ చేయాలి.

# కార్లు యజమానులు గమనించాల్సిన అంశాలు ఇవే.!.

వీటిని ఇన్ స్టాల్ చేసుకోవడం కూడా చాలా సులభం. ఎల్ఈడీ బల్బుల వల్ల కొన్ని సందర్భాల్లో డ్రైవర్లకు ఇబ్బంది కలుగుతుంది. వాహనం నడపడం కష్టంగా మారుతుంది.



దేశంలో కారును వినియోగించేవారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. సురక్షిత ప్రయాణం, వ్యక్తిగత అవసరాలు తదితర వాటి కోసం దీన్ని కొనుగోలు చేస్తున్నారు. ఎలాంటి సమయంలోనైనా ప్రయాణం చేయడానికి వీలుగా కారును సిద్ధంగా ఉంచుకోవాలి. వీటిలో పగటి పూటి ప్రయాణానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ రాత్రి సమయంలో జర్నీకి మాత్రం లైట్లు కీలకంగా మారతాయి. వీటి నుంచి కాంతి బాగా వచ్చినప్పుడే ప్రయాణం సాఫీగా జరుగుతుంది. రోడ్డుపై గుంతలు, గోతులు స్పష్టంగా కనిపిస్తేనే వాహనం నడపడం సౌకర్యంగా ఉంటుంది. దీంతో చ్చాలామంది తమ కార్లలోని హాలోజెన్ హెడ్ ల్యాంపులను తీసివేసి ఎల్ ఈడీ బల్బులు ఏర్పాటు చేసుకుంటున్నారు. వీటివల్ల కాంతి ఎక్కువగా వస్తుంది. అయితే హెడ్ ల్యాంపులను ఇలా మార్చుకోవడం మంచి కాదని నిపుణులు సూచిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆటో పరిశ్రమలో ఎల్ఈడీ హెడ్ లైట్ల వాడకం సర్వసాధారణంగా మారింది. గతంలో ఇవి ప్రీమియం ఫీచర్ గా ఉండేవి. హై ఎండ్ కార్లలో మాత్రమే కనిపించేవి. అయితే కొన్నేళ్లుగా తక్కువ ధరకు లభించే మాస్ మార్కెట్ కార్లలోకి కూడా అందుబాటులోకి వచ్చాయి. కారులోని ఎల్ఈడీ హెడ్ ల్యాంపుల నుంచి కాంతి బాగా వస్తుంది. ప్రయాణం సమయంలో రోడ్డుపై చాలా దూరం ప్రసరిస్తుంది. హాలోజెన్ హెడ్ ల్యాంపుల నుంచి విడుదలయ్యే కాంతి పసుపు రంగులో ఉంటుంది. కానీ ఎల్ ఈడీల నుంచి తెల్లని కాంతి బయటకు వస్తుంది. కాంతి ఎక్కువగా రావడం వల్ల ప్రయాణానికి చాలా వీలుగా ఉంటుంది. దీంతో చాలా మంది తమ కార్లలోని ఓఈఎం హాలోజన్ హెడ్‌లైట్ బల్బులను మార్చి ఎల్ ఈడీ బల్బులను ఏర్పాటు చేసుకుంటున్నారు.

# వంద విమానాలకు ఎయిరిండియా ఆర్డర్

టాటా గ్రూపులో భాగమైన ఎయిరిండియా కొత్తగా 100 విమానాలను కొనుగోలు చేయనుంది. ఇందుకోసం ఫ్రెంచ్‌కు చెందిన ఎయిర్‌బస్‌కు ఆర్డర్ ఇచ్చింది. ఇందులో పది ఎ350, 90 నారోబాడీ ఎ320తో పాటు ఫ్యామిలీ ఎయిర్‌క్రాఫ్ట్ ఎ321 నియో విమానాలున్నాయి. గతేడాది దేశీయ విమానయాన కంపెనీ ఎయిర్‌బస్‌కు 250 విమానాల కోసం ఆర్డర్ ఇచ్చింది. దీంతో మొత్తం విమానాల ఆర్డర్ సంఖ్య 350కి పెరిగింది. ప్రస్తుత నిర్వహణ అవసరాల కోసం ఎయిర్‌బస్ ఫ్లైట్ అవర్ సర్వీసెస్ కాంపోనెంట్‌ను ఎంచుకున్నట్లు టాటా సన్స్, ఎయిర్ ఇండియా ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ పేర్కొన్నారు. భారతదేశ ప్రయాణికుల సంఖ్య ప్రపంచంలోని ఇతర దేశాల కంటే వేగంగా పెరుగుతోందన్నారు. కొత్తగా ఆర్డర్ ఇచ్చిన వంద ఎయిర్‌బస్ విమానాలు.. ఎయిర్‌లైన్స్‌ను వృద్ధి పథంలో తీసుకెళ్లడంతో పాటు భారతదేశాన్ని అనుసంధానించే ఎయిర్ ఇండియాను ప్రపంచ స్థాయి విమానయాన సంస్థగా మార్చే తమ మిషన్‌కు దోహదం చేయనుందన్నారు.






# మార్కెట్లలో ఒడిదుడుకులు

బ్యాంకింగ్, ఎఫ్ఎంసిజి స్టాక్స్‌ల్లో అమ్మకాల ఒత్తిడి మార్కెట్లను నష్టాలకు గురి చేశాయి. రోజంతా ఒడుదొడుకులను ఎదుర్కొన్న.. బిఎస్ఇ సెన్సెక్స్ తుదకు 201 పాయింట్లు లేదా 0.25 శాతం కోల్పోయి 81,508.46కు పడిపోయింది. ఇంట్రాడేలో 81,783-81,412 మధ్య కదలాడింది. నిఫ్టీ 58.80 పాయింట్ల నష్టంతో 24,619.00 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ స్వల్పంగా తగ్గి 84.74 వద్ద నమోదయ్యింది. సెన్సెక్స్ 30లో హిందుస్థాన్ యూనిలీవర్, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, నెస్లే ఇండియా షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. మరోవైపు ఎల్అండ్‌టి, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌డీఎఫ్‌సి బ్యాంక్, అదానీ పోర్ట్స్ షేర్లు అధికంగా లాభపడ్డాయి. నిఫ్టీలో ఫైనాన్సియల్ సర్వీసెస్, ఐటి, లోహ, రియాల్టీ సూచీలు రాణించాయి.

# జాతీయం - అంతర్జాతీయం




## ఆర్బీఐ నూతన గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా

న్యూఢిల్లీ: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా నియమితులయారు. ప్రస్తుతం ఆయన కేంద్ర రెవెన్యూ శాఖ కార్యదర్శిగా పని చేస్తున్నారు. ప్రస్తుత గవర్నర్ శక్తికాంత దాస్ పదవీ కాలం డిసెంబర్ 10తో ముగియనుంది. శక్తికాంత 2018లో ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన పదవీ కాలం 2021లోనే ముగియగా మోడీ సర్కార్ మరో మూడేండ్లు పొడిగించింది. ప్రధాని మోడీకి అప్తమిత్రుడిగా గుర్తింపు పొందిన దాస్ పదవీకాలం నేటితో ముగియడంతో క్యాబినెట్ నియామకాల కమిటీ నూతన గవర్నర్‌గా మల్హోత్రాను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. 1990 బ్యాచ్ రాజస్థాన్ కేడర్‌కు చెందిన మల్హోత్రా ఆర్బీఐకి 26వ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. డిసెంబర్ 11 నుంచి మూడేండ్ల పాటు ఆయన ఈ పదవీలో కొనసాగుతారు. ఐఐటీ కాన్పూర్‌లో కంప్యూటర్ సైన్స్‌లో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. అమెరికా ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ చేశారు. మైన్స్, పన్నులు, ఆర్థిక, విద్యుత్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి రంగాల్లో మూడు దశాబ్దాలకు పైగా సర్వీసు అనుభవం కలిగి ఉన్నారు.

## మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించాలి



న్యూఢిల్లీ: ఏడాదిన్నర కాలంగా అల్లర్లతో అల్లాడుతున్న మణిపూర్‌లో శాంతి, సాధారణ పరిస్థితులను పునరుద్ధరించాలని సీపీఐ(ఎం) సమన్వయకర్త ప్రకాష్ కరత్ డిమాండ్ చేశారు. మణిపూర్‌లో శాంతి, సామరస్యం, సాధారణ పరిస్థితులను నెలకొనేలా కేంద్రం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం జంతర్ మంతర్ వద్ద ఇండియా బ్లాక్ పార్టీల ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. అనంతరం ఇండియా బ్లాక్ నేతలు.. తక్షణమే మణిపూర్‌లో పర్యటించాలని ప్రధాని మోడీకి వినతిపత్రం సమర్పించారు. అలాగే, మణిపూర్‌లో హింసకు ప్రధాని బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో ప్రాణాలకు, ఆస్తులకు భద్రత లేకుండా పోయిందన్నారు. సుదీర్ఘంగా కర్ఫ్యూ, ఇంటర్నెట్ నిషేధం, ధరల పెరుగుదల, మందుల కొరత, జాతీయ రహదారుల దిగ్బంధనం, కిడ్నాప్‌లు ప్రజలను అభద్రతా స్థితిలోకి నెట్టాయని అందులో పేర్కొన్నారు. కేంద్ర హౌం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌ను అగ్నిగుండంగా మారడానికి అనుమతిచ్చిన ముఖ్యమంత్రిని వెంటనే తప్పించాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సమన్వయకర్త ప్రకాష్ కరత్.. మాట్లాడుతూ బీజేపీ ప్రజలను విభజించి పాలించే సూత్రంపై పని చేస్తోందని విమర్శించారు. మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు లేకుండా అక్కడి ప్రజలను హింసిస్తున్నారన్నారు. ప్రజలపై హింస మంచిది కాదనీ, మణిపూర్ కూడా ఇండియాలోనే భాగమని ప్రధాని తెలుసుకోవాలని సూచించారు. ఏడాదన్నరగా అక్కడ అరాచకం జరుగుతుంటే, కేంద్రం ఏమీ జరగనట్టు వ్యవహరిస్తోందని విమర్శించారు. వెంటనే మణిపూర్‌లో సాధారణ పరిస్థితులను తీసుకురావాలని డిమాండ్ చేశారు. సీపీఐ ప్రధాన కార్యదర్శి, మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి ఓక్రమ్ ఇబోబీ సింగ్, డి. రాజా, కాంగ్రెస్ లోక్‌సభ ఉపనేత గౌరవ్ గొగోరు, ఎంపీలు జాన్ బ్రిట్టాస్, ఎఎ రహీం, రాజారామ్ సింగ్ కుష్వాహ,అంగోమ్‌చా బిమోల్, జోతిమణి, శశి థరూర్, ఎన్‌కె ప్రేమచంద్రన్, రబీకుల్ హుస్సేన్, సలోంగ్ సంగ్మా, సుపోన్ మెరిన్ జమీర్, ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, ఉపాధ్యక్షులు హన్నన్ మొల్లా, సీపీఐ(ఎం) మణిపూర్ రాష్ట్ర కార్యదర్శి శాంత క్షత్రిమయం, సామాజిక కార్యకర్త యోగేంద్ర యాదవ్, గిరిష్ చోదంకర్, కన్నయ్య కుమార్ (ఏఐసీసీ ఇన్‌ఛార్జులు), మయూక్ బిస్వాస్, ఆరిఫ్ సిద్ధిక్ (ఎస్ఎఫ్ఐ), వరుణ్ చౌదరి (ఎన్ఎస్‌యూఐ), ఉదరు చిబ్ (యూత్ కాంగ్రెస్) పాల్గొని మాట్లాడారు.

## ప్రపంచం వేడెక్కుతోంది
## ప్రతికూల వాతావరణ పరిస్థితులే కారణం

న్యూఢిల్లీ: ఈ ఏడాది జనవరి-నవంబర్ మధ్యకాలంలో అంతర్జాతీయంగా ఉష్ణోగ్రతలు 1.5 సెల్సియస్ డిగ్రీలు పెరిగాయి. గత సంవత్సరం అనేక దేశాల్లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. ఈ ఏడాది ఉష్ణోగ్రతలు ఆ రికార్డును అధిగమించే అవకాశం ఉంది. నవంబరులో కూడా వాతావరణం వేడిగా ఉన్నదని సీ3ఎస్ తెలిపింది. అసాధారణ ఉష్ణోగ్రతలకు ఇది ఉదాహరణ. ఇటలీ, దక్షిణ అమెరికాలో కరువు విలయతాండవం చేసింది. నేపాల్, సూడాన్‌తో పాటు యూరప్‌లోని కొన్ని ప్రాంతాలను వరదలు ముంచెత్తాయి. మెక్సికో, మాలీ, సౌదీ అరేబియాలోని కొన్ని చోట్ల వీచిన తీవ్రమైన వడగాల్పులు వేలాది మందిని బలి తీసుకున్నాయి. అమెరికా, ఫిలిప్పీన్స్‌లో సంభవించిన తుపానులు విధ్వంసాన్ని సృష్టించాయి. మానవ ప్రేరేపిత వాతావరణ మార్పుల కారణంగానే ఇలాంటి విపత్తులు సంభవిస్తున్నాయి. కార్బన్ ఉద్గారాలను సున్నా స్థాయికి తీసుకురావాలని ప్రపంచ దేశాలు ప్రతినబూని నప్పటికీ ఈ ఏడాది సీఓ2 ఉద్గారాలు రికార్డు స్థాయికి చేరే అవకాశం ఉంది. భవిష్యత్తులో సంభవించే వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడానికి తక్షణ చర్యలు అవసరమని నిపుణులు సూచించారు. లా నినా వృద్ధి చెందితే ఈ ఏడాది కంటే వచ్చే సంవత్సరం వాతావరణం కొంత చల్లగా ఉండవచ్చునని, అయితే ఇప్పటికీ ప్రమాదకరమైన వడగాల్పులు, తీవ్ర వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూనే ఉన్నామని లండన్‌లోని ఇంపెరియల్ కళాశాల సీనియర్ అధ్యాపకుడు ఫ్రెడ్రిక్ ఒట్టో హెచ్చరించారు. వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు ఐరాస ఇటీవల జరిపిన చర్చల సందర్భంగా 300 బిలియన్ డాలర్ల ఒప్పందం కుదిరింది. అయితే పెరుగుతున్న ఖర్చుల దృష్ట్యా ఇది ఏ మాత్రం సరిపోదని పేద దేశాలు పెదవి విరిచాయి.

## మణిపూర్ హింసాకాండ
## రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన సుప్రీం

న్యూఢిల్లీ: మణిపూర్‌లో గత ఏడాది మే నుంచి కొనసాగుతున్న హింసాకాండలో నేపథ్యంలో పూర్తిగా, పాక్షికంగా దగ్ధమైన భవనాలు, లూటీలు, అక్రమణలు గురించి పూర్తి వివరాలు ఇవ్వాలని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. అలాగే అక్రమంగా ఆస్తులను అక్రమించిన వారిపై తీసుకున్న క్రిమినల్ చర్యలు, యజమానులకు చెల్లించిన పరిహారం వంటి వివరాలను కూడా అందించాలని పేర్కొంది. హింసాకాండ కారణంగా నిరాశ్రయులైన ప్రజలు దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. పిటిషన్‌దారుల తరఫున న్యాయవాదులు 'మణిపూర్‌లో హింసాకాండ అంతం కాలేదు. భారత ప్రభు త్వంపై అక్కడి ప్రజలు విశ్వాసం కొల్పోయారు' అని తెలిపారు. 'అది మాకు తెలుసు' అని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. మణిపూర్ రాష్ట్రం తరుపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు పైన తెలిపిన ఆదేశాలను జారీ చేసింది. పూర్తి వివరాలను సీలు చేసిన కవరులో అందించాలని తుషార్ మెహతాను ఉద్దేశించి ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. వివరాలను అందిస్తామని తుషార్ మెహతా సమాధానం ఇచ్చారు. అయితే ఇలాంటి పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించనవసరం లేదని, కోర్టు నియమించిన జస్టిస్ గీతా మిట్టల్ ప్యానెల్ ముందు కూడా ఉంచవచ్చునని తెలిపారు. హింసాకాండను ఆపడానికి, ఆందోళనకారుల నుంచి ఆయుధాలను, మందుగుండును స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. తదుపరి విచారణను 2025 జనవరి 20 నుంచి ప్రారంభమయ్యే వారానికి ధర్మాసనం జాబితా చేసింది.

## రష్యాలో అసద్‌కు ఆశ్రయం



మాస్కో : సిరియా మాజీ అధ్యక్షుడు బషర్ అసద్‌కు రష్యా ఆశ్రయం కల్పించింది. అధ్యక్షుడు పుతిన్ స్వయంగా దీనికి ఆమోదం తెలిపారని క్రెమ్లిన్ (రష్యా అధ్యక్ష భవనం) ప్రకటించింది. రాజకీయ ఆశ్రయం కల్పించాలన్న అసద్ అభ్యర్థనకు రష్యా అధ్యక్షుడు పుతిన్ స్వయంగా ఆమోద ముద్ర వేశారని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ సోమవారం వెల్లడించారు. ప్రస్తుతానికి ఈ నేతల మధ్య ఎలాంటి సమావేశం లేదని స్పష్టం చేశారు. అసద్ ఆచూకీ గురించి వివరాలు చెప్పేది కూడా ఏమీ లేదన్నారు. అసద్‌కు రాజకీయ ఆశ్రయం ఎలా లభించిందని ప్రశ్నించగా ఇటువంటి నిర్ణయాలు దేశాధినేత జోక్యం లేకుండా జరగవని, ఇది పుతిన్ సొంత నిర్ణయమని చెప్పారు. సిరియాలోని రష్యా మిలటరీ స్థావరాల భవితవ్యం గురించి ప్రశ్నించగా దాని గురించి ఇప్పుడే మాట్లాడడం తొందరపాటు అవగలదని పెస్కోవ్ వ్యాఖ్యానించారు. ఈ స్థావరాల గురించిన చర్చలు సిరియా కొత్త నేతలపై ఆధారపడి వుంటుందన్నారు. ప్రస్తుతం అక్కడ అస్థిరత నెలకొందన్నారు. సిరియాలో అకస్మాత్తుగా తలెత్తిన పరిణామాలు రష్యా సహా యావత్ ప్రపంచాన్ని దిగ్ర్భాంతికి గురి చేశాయన్నారు. ఎవరెక్కితే అధికారంలో వున్నారో వారితో చర్చలు జరిపేందుకు ఇంకా సమయముందన్నారు.

తమకు కూడా దేశంలోని దౌత్య కార్యాలయాలను అస్థిరపరిచే ఆలోచన లేదని సిరియా ప్రతిపక్ష బలగాలు స్పష్టం చేశాయి. సాయుధ తిరుగుబాటు దళాల ఆక్రమణతో సిరియా నుండి పారిపోయిన అసద్ రష్యా చేరుకున్నారని వచ్చిన వార్తల నేపథ్యంలో ఈ ప్రకటనతో ఒక స్పష్టత వచ్చింది.ల

అసద్ ప్రభుత్వం కూలిపోయిన నేపథ్యంలో మాస్కోలోని సిరియన్ ఎంబసీపైన సిరియా ప్రతిపక్షం పతాకం ఎగిరింది. ఎంబసీ చుట్టూ పరిస్థితులు ప్రశాంతంగా వున్నాయని, అంతా సాధారణంగా సాగిపోతోందని మీడియా వ్యాఖ్యానించింది. స్పెయిన్, గ్రీస్, సెర్బియా, స్వీడన్‌లతో సహా పలు దేశాల్లో సిరియా ఎంబసీలపై కొత్త పతాకం రెపరెపలాడింది.

## ఉక్రెయిన్‌కు అమెరికా నుంచి డాలర్ల వరద

వాషింగ్టన్ : అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ ఉక్రెయిన్‌కు సాయాన్ని వేగవంతం చేశారు. ఆ దేశానికి మళ్లీ డాలర్ల వరదను పారించారు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేసే రోజు దగ్గరపడే కొద్దీ.. బైడెన్ సర్కారు ఉక్రెయిన్‌కు సాయాన్ని వేగవంతం చేస్తుండటం గమనార్హం. తాజాగా ఉక్రెయిన్‌కు దీర్ఘకాలంలో దాదాపు బిలియన్ డాలర్లు (రూ. 8.4వేల కోట్లు) సాయం చేస్తామని అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ప్రకటించారు. ఇప్పటికే దేశ కాంగ్రెస్ ఆమెదముద్ర వేసిన ప్యాకేజీల మొత్తాన్ని ట్రంప్ కార్యవర్గం అధికారం చేపట్టకముందే.. కీవ్‌కు అందజేసేందుకు తొందరపడుతోంది. "త్వరలోనే ఈ బాధ్యత కొత్త ప్రభుత్వం చేతికి వెళ్తుంది.


వారే ఈ యుద్ధం ఏ మార్గంలో వెళ్లాలో నిర్ణయిస్తారు. మేము కొన్నేండ్లుగా వేసిన బలమైన పునాదిపై వారూ ముందుకెళతారని ఆశిస్తున్నాను" అని లాయిడ్ ఆస్టిన్ వివరించారు. ఈ తాజా ప్యాకేజీల్లో డ్రోన్లు, హిమార్స్ రాకెట్ వ్యవస్థల్లో వాడే మందుగుండు సామగ్రి వంటివి ఉన్నాయి. ప్రస్తుతం ఉక్రెయిన్ యుద్ధం ఉన్న దశను బట్టి వీటి అవసరం చాలా ఉందని నిపుణులు చెబుతున్నారు. ఉక్రెయిన్ సెక్యూరిటీ అసిస్టెన్స్ ఇనీషియేటివ్ కార్యక్రమం కింద వీటిని అందిస్తున్నారు. భవిష్యత్తులో యుద్ధాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ఆయుధ సామగ్రి అందజేస్తున్నామని అమెరికా వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే 725 మిలియన్ డాలర్ల ప్యాకేజీని ఇటీవలే ప్రకటించారు. తాజాగా దానికి అదనంగా 988 మిలియన్ డాలర్ల సామగ్రిని ఇస్తామని బైడెన్ కార్యవర్గం ఉక్రెయిన్‌కు హామీ ఇచ్చింది. అమెరికా నుంచి కీవ్‌కు 2022 నుంచి ఇప్పటి వరకు 62 బిలియన్ డాలర్లు ఆయుధాలు, ఇతర సాయం అందించారు. ఇటీవల కాలంలో ఉక్రెయిన్‌పై రష్యా దాడులను గణనీయంగా పెంచంది. దీనికి తోడు ఉత్తర కొరియా దళాలు కూడా వచ్చి పోరాడటం మొదలు పెట్టాయి. అమెరికా మిత్ర దేశమైన డెన్మార్క్ ఇప్పటికే ఉక్రెయిన్‌కు రెండో విడత సాయం కింద ఎఫ్-16 యుద్ధ విమానాలను ఇటీవలే అందించింది. వీటి సాయంతో తాము రష్యా క్షిపణులను కూలుస్తున్నట్టు జెలెన్‌స్కీ కూడా ధ్రువీకరించారు. రెండేండ్ల నుంచి జరుగుతున్న భీకర యుద్ధంలో నాటో కూటమి ఉక్రెయిన్‌కు అండగా నిలిచింది. ఇటీవల రష్యా భూభాగంలో దాడులకు వీలుగా దీర్ఘశ్రేణి ఆయుధాల వినియోగానికి కూడా అమెరికా నుంచి కీవ్‌కు అనుమతులు లభించాయి.

## 43 వేల మంది సైనికుల్ని కోల్పోయాం



కీవ్: ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో ఇరువైపుల భారీ సంఖ్యలో ప్రాణనష్టం జరిగినట్టు నివేదికలు అంచనా వేస్తున్నాయి. వీటికి సంబంధించి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కీలక ప్రకటన చేశారు. దాదాపు మూడేండ్లుగా చేస్తున్న యుద్ధంలో 43వేల మంది సైనికులను కోల్పోయామన్న ఆయన.. మరో 3.70లక్షల మది సైనికులు గాయాలపాలయ్యారని వెల్లడించారు. డోనాల్డ్ ట్రంప్ మక్రాన్‌లతో భేటీ అయిన ఆయన.. భవిష్యత్తులో మరోసారి రష్యా దాడి చేసే అవకాశం లేనివిధంగా శాంతి ఒప్పందం అవసరమన్నారు. "శాంతికి విఘాతం కలిగించడానికి రష్యా ప్రయత్నాలు చేసింది. మాపై దురాక్రమణకు పాల్పడింది. మాకు న్యాయమైన, శాశ్వత శాంతి అవసరమని డోనాల్డ్ ట్రంప్‌తో చెప్పా. గతంలో మాస్కో పదే పదే వ్యవహరించినట్టుగా కాకుండా మరో సారి తమ శాంతికి విఘాతం కలగకుండా ఆ ఒప్పందం ఉండాలి" అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లో తక్షణమే కాల్పుల విరమణ అమల్లోకి తేవాలని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ పిలుపునిచ్చారు.

## కర్నాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ ఎం కృష్ణ ఇకలేరు



బెంగళూరు: కర్నాటక మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ మంత్రి ఎస్ ఎం కృష్ణ(92) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బెంగళూరులోని తన నివాసం తుదిశ్వాస విడిచారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. 1999 నుంచి 2004 మధ్య కర్నాటక ముఖ్యమంత్రిగా ఎస్ ఎం కృష్ణ పని చేశారు. 2004-08 మధ్య మహారాష్ట్ర గవర్నర్‌గా సేవలందించారు. 2009-12 మధ్య విదేశాంగ శాఖ మంత్రిగా విధులు నిర్వర్తించారు. రాజకీయ నాయకుడిగా సేవలందించినందుకు 2023లో పద్మవిభూషణ్ అవార్డు ఆయనను వరించింది. 1932 మే 1న కర్నాటక రాష్ట్రం మైసూర్ జిల్లాలోని సోమనహళ్లి గ్రామంలో జన్మించారు. ఆయన భార్య ప్రేమ, కూతురు మాళవిక కృష్ణ ఉన్నారు. 1967లో పిఎస్‌పి నుంచి ఎంఎల్‌ఎగా గెలిచారు. అనంతరం 1968లో మాండ్య లోక్ సభ్య సభ్యుడిగా గెలిచారు. ఆయన కేంద్ర పరిశ్రమల, ఆర్థిక శాఖ సహాయ మంత్రి, కర్నాటక శాసన సభ స్పీకర్, కర్నాటక ఉప ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవకుడిగా పని చేశారు.

# చక్కని ఆరోగ్యం

## తులసి ఆకులు తింటే ఈ రోగాలన్నీ మాయం..



తులసి ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. తులసి ఆరోగ్యకరమైన రక్త ప్రవాహాన్ని నిర్వహించడానికి, కొలెస్ట్రాల్ సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రోజూ ఉదయాన్నే. మన ప్రకృతిలో ఉన్న అనేక మొక్కలు, వృక్షాలలో ఎన్నో ఔషధ గుణాలు నిండివున్నాయి. అందులో అతి ముఖ్యమైనది అత్యంత పవిత్రమైనది తులసి మొక్క. మన పూర్వీకుల కాలం నుంచి తులసిని అత్యంత పవిత్రమైనదిగా కొలుస్తూ వస్తున్నారు. పురాణాలలో కూడా తులసి మొక్కను విష్ణుమూర్తికి అత్యంత ప్రీతిపాత్రమైనదిగా భావిస్తారు. ఇలాంటి తులసిని నేడు ఔషధాల తయారీలో ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. తులసిలోని ఔషధ గుణాలు ఆరోగ్యంతోపాటు సౌందర్య పోషణలో కూడా మేలు చేస్తాయి. తులసిలోని కొమ్మలు, ఆకులు, విత్తనాలు, కాడలు, వేర్లు, వేర్ల దగ్గరి మట్టి కూడా ఔషధ గుణాలను కలిగి ఉంటాయని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. అలాంటి తులసిలోని మరిన్ని లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. ఆయుర్వేదం ప్రకారం తులసి అనేక ఔషధ గుణాలు కలిగిన మొక్క. ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి, చర్మ వ్యాధులను నివారించడానికి తులసిని ఉపయోగిస్తారు. తులసిలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లతో పోరాడుతాయి. తులసిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ దెబ్బతినకుండా శరీరాన్ని రక్షిస్తాయి. ముఖ్యంగా ఈ చలికాలంలో తులసి ఆకులను తేనెలో ముంచి ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే జలుబు, తుమ్ములు, దగ్గు, గొంతునొప్పి మొదలైన వాటి నుండి ఉపశమనం పొందవచ్చు. తులసిలో శరీరంలో మంటను తగ్గించే సమ్మేళనాలు ఉన్నాయి. తులసి ఆకులతో టీ తయారు చేసుకుని తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి శరీర, మానసిక ఒత్తిడి తగ్గుతుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో తులసి ఆకులను నమలడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఖాళీ కడుపుతో తులసి నీటిని తాగడం వల్ల బరువు తగ్గుతారని నిపుణులు చెబుతున్నారు. ఇది జీర్ణక్రియను కూడా సులభతరం చేస్తుంది. తులసిలో ఉండే యూజీనాల్ అనే సమ్మేళనం టైప్ 2 డయాబెటిస్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. తులసి ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. తులసి ఆరోగ్యకరమైన రక్త ప్రవాహాన్ని నిర్వహించడానికి, కొలెస్ట్రాల్ సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రోజూ ఉదయాన్నే తులసి టీ తాగడం వల్ల చెడు కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది



## మాగిన అరటిపండ్లలో పోషకాలు..!


సాధారణంగా పండిన అరటి పండ్లతో పోలిస్తే బాగా పండిన అరటి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. కణ నష్టాన్ని నిరోధిస్తుంది. అంతర్గత డ్యామేజీలు, ఫ్రీ రాడికల్స్ వలన కలిగే కణాల నష్టాన్ని తగ్గించడానికి బాగా పండిన అరటి పండు ఉపయోగపడుతుంది. అరటి పండ్లు అల్సర్స్ సమస్యతో బాధపడుతున్న వారికి, అత్యంత లాభదాయకమైన పండుగా ఉంటుంది. అల్సర్ సమస్యతో ఉన్న వ్యక్తి నిస్సంకోచంగా ఈ పండిన అరటి పండును తినొచ్చంటున్నారు. అలాగే, పండిన అరటి పండ్లలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. మరియు సోడియం నిక్షేపాలు తక్కువగా ఉంటాయి. ఇది మీ కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడంలో మేలుచేస్తుంది. ఒక మోస్తరుగా పండిన అరటి పండ్ల కన్నా బాగా పండిన అరటి పండ్లలోనే పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. బాగా పండిన అరటి పండ్లను తింటే శక్తి బాగా లభిస్తుంది. దీంతో అలసిపోకుండా పనిచేయవచ్చు. వీటిలో ఐరన్ కూడా అధికంగా ఉంటుంది. ఇది అనీమియా సమస్యను నివారిస్తుంది. రక్త స్థాయిలను సహజ సిద్దంగా పెంచడానికి సహాయపడుతుంది.

## క్యాన్సర్‌ని కూడా ఖతం చేసే శక్తివంతమైన పండు..!



సపోటా పండు ఇష్టపడని వారంటూ ఉండరనే చెప్పాలి. భిన్నమైన తీపి రుచితో ఉండే ఈ పండులో ఎన్నో ఆరోగ్యకరమైన పోషకాలు నిండివున్నాయి. ముఖ్యంగా ఐరన్, కాపర్, పొటాషియం, ఫైబర్ ఇతర పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే సపోటా మన దేశం పండు కాదని తెలిస్తే ఆశ్చర్యపోతారు. ఇది స్పెయిన్‌కు చెందినది. ఈ చెట్లు మధ్య అమెరికాలో పుష్కలంగా కనిపిస్తాయి. స్పెయిన్ నుండి నావికులు ఈ పండు విత్తనాలను భారతదేశానికి తీసుకువచ్చి ఇక్కడ పెంచడం ప్రారంభించారని సమాచారం. చలికాలంలో సపోటా లాభాలు తెలిస్తే అస్సలు విడిచిపెట్టరు. శీతాకాలంలో తరచూ సపోటా తింటే చాలా లాభాలున్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సపోటాలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటికి మేలు చేస్తుంది. సపోటాలో సహజమైన గ్లూకోజ్ పుష్కలంగా ఉంటుంది. ఇది పుష్కలంగా శక్తిని అందిస్తుంది. ముఖ్యంగా మలబద్ధకం సమస్యతో బాధపడుతున్న వారు ప్రతిరోజు సపోటా పండు తీసుకోవడం వల్ల సమస్య నుంచి బయటపడవచ్చునని నిపుణులు చెబుతున్నారు. రోగనిరోధక శక్తిని పెంచడంలో సపోటా పండు సహాయపడుతుంది. సపోటాను తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తుంది. రాత్రి పూట నిద్ర సమస్యతో బాధపడేవారు ఈ పండు తినడం వల్ల సుఖంగా నిద్రపోతారు. సపోటా పండు తినడం వల్ల వృద్ధాప్య ఛాయలు దూరం అవుతాయి. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు కూడా సపోటా తీసుకోవడం వల్ల మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నరాల ఒత్తిడిని, బలహీనతను తగ్గించడంలో సపోటా పండ్లు సహాయపడతాయి. సపోటా పండ్లు తినడం వల్ల మూత్రపిండాల్లో రాళ్ల సమస్య తగ్గుతుంది. అధిక బరువు తగ్గడంలో, జుట్టు రాలడాన్ని తగ్గించడంలో ఉపయోగపడుతుంది. శరీరంలో వచ్చే ఇన్ ఫ్లామేషన్ ను తగ్గించడంలో అనేక విధాలుగా సపోటా పండ్లు సహాయపడతాయి. సపోటాలో లభించే విటమిన్ ఎ ఊపిరితిత్తులు– నోటి క్యాన్సర్ నుండి రక్షిస్తుంది. ఎముకలను బలపరిచే కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ కూడా సపోటాలో ఉన్నాయి. సపోటాలో రక్తస్రావ నివారిణి, విరేచన నిరోధక లక్షణాలు ఉన్నాయి. ఇది తింటే రక్తస్రావం ఆగిపోతుంది, పైల్స్, విరేచనాలలో ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. సపోటాలో మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి, ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. సపోటాలో యాంటీఆక్సిడెంట్లు, టానిన్లు ఉన్నాయి. ఇవి వాపు– నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి.

## డైలీ ఇలాంటి తప్పులు చేస్తేనే కిడ్నీల్లో రాళ్లు మళ్లీ మళ్లీ వస్తాయంట..



కిడ్నీలో రాళ్లు బాధాకరమైన సమస్య.. కాల్షియం, ఆక్సలేట్లు, యూరిక్ యాసిడ్, ఇతర మూలకాలకు సంబంధించిన స్ఫటికాలు మూత్రపిండాలలో పేరుకుపోయినప్పుడు ఇలా (కిడ్నీల్లో రాళ్లు ఏర్పడటం) జరుగుతుంది. కిడ్నీ స్టోన్స్ అనేది ఆరోగ్య పరిస్థితి.. ఇది ఒకసారి నయమైతే, మళ్లీ మళ్లీ పునరావృతమవుతుంది. కిడ్నీలో రాళ్లు బాధాకరమైన సమస్య.. కాల్షియం, ఆక్సలేట్లు, యూరిక్ యాసిడ్, ఇతర మూలకాలకు సంబంధించిన స్ఫటికాలు మూత్రపిండాలలో పేరుకుపోయినప్పుడు ఇలా (కిడ్నీల్లో రాళ్లు ఏర్పడటం) జరుగుతుంది. కిడ్నీ స్టోన్స్ అనేది ఆరోగ్య పరిస్థితి.. ఇది ఒకసారి నయమైతే, మళ్లీ మళ్లీ పునరావృతమవుతుంది. అయితే, కిడ్నీ స్టోన్స్ పరిణామం, నొప్పి తదితర అంశాల ప్రకారం చికిత్సను అందిస్తారు.. మూత్రపిండాల్లో రాళ్ల సంకేతాలు, లక్షణాలు మీరు మూత్రం పోసే సమయంలో తీవ్రమైన నొప్పి, వికారం, వాంతులు, జ్వరం, చలి, ఇన్ఫెక్షన్ తదితర విషయాలను కలిగి ఉంటాయి. కిడ్నీ నొప్పి ఎక్కువగా వెన్ను పైభాగాన్ని ప్రభావితం చేస్తుంది.. ఇది తరచుగా లోతుగా అనిపిస్తుంది. ఇది వెన్నెముక కుడి లేదా ఎడమ చుట్టూ, పక్కటెముక క్రింద, దిగువ వెనుక పొత్తికడుపు ప్రాంతంలో.. సాధారణంగా ఒక వైపున తీవ్రమైన నొప్పి వస్తుంది.. ఇది రెండు వైపులా అరుదుగా సంభవిస్తుంది. అటువంటి పరిస్థితిలో, మీరు కొన్ని నెలలకొకసారి కిడ్నీలో రాళ్లతో ఇబ్బంది పడుతుంటే, ఈ కథనం మీకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీనికి గల కారణాన్ని.. దీనిని నివారించడానికి కొన్ని ప్రభావవంతమైన చర్యలను ఇక్కడ మేము మీకు తెలియజేస్తున్నాము. అవేంటో తెలుసుకోండి.

తక్కువ నీరు త్రాగడం: నీటిని తీసుకోకపోవడం వల్ల శరీరంలో నీటి లోపం ఏర్పడుతుంది.. దీని కారణంగా మూత్రపిండాలలో ఖనిజాలు పేరుకుపోతాయి. ఈ మూలకాలు క్రమంగా రాళ్లుగా మారుతాయి. మీరు తగినంత నీరు త్రాగకపోతే, మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం పెరుగుతుంది.. ఇది చాలా తరచుగా జరగవచ్చు. తప్పుడు ఆహారపు అలవాట్లు: కొవ్వు, ఉప్పు, చక్కెర, అధిక ప్రొటీన్‌లు అధికంగా ఉండే ఆహారం మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని పెంచుతుంది. ముఖ్యంగా బచ్చలికూర, చాక్లెట్, మాంసాహారం వంటి ఆక్సలేట్లు, యూరిక్ యాసిడ్ అధికంగా ఉండే ఆహారాలు మూత్రపిండాల్లో రాళ్లను ప్రోత్సహిస్తాయి. వారసత్వం: కుటుంబంలో ఎవరికైనా కిడ్నీలో రాళ్ల సమస్య ఉంటే, మీకు కూడా ఈ సమస్య వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఇది జన్యుపరమైన సమస్య కావచ్చు.. దీనిని నివారించడం కొంచెం కష్టం కావచ్చు. కిడ్నీ ఇన్ఫెక్షన్: పదేపదే కిడ్నీ ఇన్ఫెక్షన్ రాళ్ల సమస్యను కూడా కలిగిస్తుంది.. ఎందుకంటే ఇన్ఫెక్షన్ కారణంగా కిడ్నీలో రాళ్లు ఏర్పడటం ప్రారంభిస్తాయి.

## పసుపు నీళ్లు తాగితే ఇన్ని ప్రయోజనాలా?



మన దేశంలో పసుపు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. ఆధ్యాత్మికం, సంప్రదాయం, ఆరోగ్య పరంగా పసుపు అత్యంత కీలకమైన సుగంధ ద్రవ్యంగా చెబుతారు. అందుకే ఎన్నో ఏళ్లుగా పసుపును ఓ సంప్రదాయ మెడిసిన్ గా మన దేశంలో ఉపయోగించబడుతుంది. పసుపులో ఉండే అనేక ఔషధ గుణాలు ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయి. అందుకే పసుపుతో చేసిన వంటకాలు తినడం వల్ల కూడా మెరుగైన ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అయితే పరగడపున పసుపు నీళ్లు తాగడం ద్వారా కూడా అనేక లాభాలు పొందవచ్చు. అవేంటో తెలుసుకుందాం. పరగడపున పసుపు నీళ్లు తాగడం వలన శరీర బరువును నియంత్రించుకోవచ్చు. పసుపులో ఉండే యాంటీఆక్సిడెంట్ గుణాలు శరీర బరువు పెరగకుండా కాపాడతాయి. పసుపులో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ డ్యామేజ్ నుంచి కాపాడుతాయి. ప్రతిరోజూ పసుపు నీటిని తీసుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతూ ఇన్ఫెక్షన్లతో పోరాడటంలో సహాయపడుతుంది. పసుపు నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల జీర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుంది. గ్యాస్ సమస్య తగ్గుతుంది. పసుపు జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో పసుపు నీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. డయాబెటిక్ బాధితులకు మంచిది. పసుపులో కర్కుమిన్ అనే శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలతో కూడిన పదార్థం ఉంటుంది. పసుపు నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల మీ శరీరంలో మంట తగ్గుతుంది. దీర్ఘకాలిక వ్యాధులను నివారించడంలో ఇది మీకు సాయపడుతుంది. కర్క్యుమిన్‌కు క్యాన్సర్‌ను నిరోధించే సామర్థ్యం ఉందని ప్రయోగశాలల్లో నిర్వహించిన అనేక అధ్యయనాల్లో తేలింది. పసుపు నీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. పసుపు నీళ్లు తాగడం ద్వారా కొలెస్ట్రాల్ శాతం తగ్గి శరీరంలో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అల్జీమర్స్ వ్యాధి బారినపడకుండా మనల్ని మనం కాపాడుకునేందుకు పరగడపున పసుపు నీళ్లు తాగడం అలవాటు చేసుకోవాలి. అంతేకాదు.. పసుపు నీళ్లు తాగడం వల్ల రక్తాన్ని శుద్ధి చేసుకోవచ్చు. తద్వారా శరీరంలో విషపదార్థాలను తొలగించి చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. పసుపు నీళ్లను తాగడం ద్వారా శరీరంలో గాల్‌బ్లాడర్ ద్వారా బైల్ ఉత్పత్తి పెరుగుతుంది. పసుపు నీళ్లలోని యాంటీ క్యాన్సర్ గుణాలు శరీరంలో క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుంటాయి.

## అన్నం లేదా రోటి..ఏది తింటే బరువు తగ్గుతారు?




చాలా మందికి బరువు తగ్గాలని ఉంటుంది..అయితే త్వరగా వెయిట్ లాస్ అవ్వడానికి రోటి తింటే మంచిదా లేక అన్నం తింటే మంచిదా..ఈ డౌట్ మీకు ఉందా.. అయితే అన్నం లేదా రోటి ఏది తింటే బరువు తగ్గుతారంటే? బరువు తగ్గాలంటే కార్బోహైడ్రేట్ల తక్కువ ప్రోటీన్‌ను ఎక్కువ తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తూ ఉంటారు. అయితే మన భారతదేశంలో ప్రతి భోజనంలో బియ్యం లేదా రోటీలు ఉండాల్సిందే.. కానీ అందులో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. అయితే బరువు తగ్గేదేలా అని అనుకుంటున్నారా? బరువు తగ్గాలంటే కార్బోహైడ్రేట్ల తక్కువ ప్రోటీన్‌ను ఎక్కువ తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తూ ఉంటారు. అయితే మన భారతదేశంలో ప్రతి భోజనంలో బియ్యం లేదా రోటీలు ఉండాల్సిందే.. కానీ అందులో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. అయితే బరువు తగ్గేదేలా అని అనుకుంటున్నారా? బరువు తగ్గాలని అనుకునేవారు రాత్రి పూట తేలికపాటి భోజనం తీసుకోవాలి. అయితే వారికి ఒక్క డౌట్ ఉంటుంది. అన్నం రోటీలో ఏది తీసుకుంటే బెటర్ అని..వరిలో అతితక్కువ సోడియం కంటెంట్ ఉంటుంది. అలాగే 120 గ్రాముల గోధుమలలో 190 %ఎస్త్ర% సోడియం ఉంటుంది. 60 గ్రాముల బియ్యంలో 80 కేలరీలు, 1 గ్రా ప్రోటీన్, 0.1 గ్రాముల కొవ్వు, 18 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. రోటీని గోధుమల నుండి తయారు చేస్తారు కాబట్టి బియ్యంతో పోలిస్తే ఇందులో ఎక్కువ పోషకాలు ఉంటాయి. అంతేకాకుండా, బియ్యం గోధుమలు రెండూ ఒకే పరిమాణంలో ఫోలేట్, ఐరన్ కలిగి ఉంటాయి.అన్నం, రోటీ రెండూ వాటి స్వంత ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. బియ్యం పప్పు కలిసి అందులో అన్ని అమైనో ఆమ్లాలు ఉంటాయి. జొన్న, బార్లీ, వేలు లేదా ముత్యాల మిల్లెట్‌తో చేసిన రోటీ వల్ల కాల్షియం, ఫాస్పరస్, జింక్ వంటి పోషకాలు మీకు అందుతాయి. రెండూ మంచి ఎంపికలే కావడంతో.. ఒక్కరోజు అన్నం మరోరోజు రోటి తింటే బాగుంటుంది. అయితే బరువు తగ్గాలనుకునే వారు మాత్రం వారు తీసుకునే పోర్షన్ సైజ్‌ల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రాత్రి 8 గంటలలోపు డిన్నర్ చేసేలా చూసుకోవాలి.



# సినిమా








## 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమాపై డాక్యుమెంటరీ

దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ చిత్రం ఆర్‌ఆర్‌ఆర్ అగ్ర కథానాయకులు ఎన్టీఆర్, రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించగా బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ కథానాయికగా నటించింది. డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ చిత్రం ఈ సినిమా 2021లో విడుదలై బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. అయితే ఈ సినిమా షూటింగ్ ప్రారంభించి నేటికి 6 ఏండ్లు అవుతున్న సందర్భంగా.. చిత్రయూనిట్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమాపై డాక్యుమెంటరీ రాబోతున్నట్లు ప్రకటించింది. ప్రపంచం మొత్తం ఈ సినిమా కీర్తిని చూసింది. ఇప్పుడు లోతులను చూస్తారు అంటూ RRR : Behind & Beyond పేరిటా డాక్యుమెంటరీ చిత్రంను అనౌన్స్ చేసింది. ఇక ఈ డాక్యును డిసెంబర్‌లో స్ట్రీమింగ్ చేయనున్నట్లు సమాచారం. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ ఈ మూవీ డాక్యుమెంటరీ హాక్కులను దక్కించుకున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## 'నైంటీస్' దర్శకుడితో ఆనంద్ దేవరకొండ సినిమా?

టాలీవుడ్ యువ కథానాయకుడు ఆనంద్ దేవరకొండ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. విజయ్ దేవరకొండ తమ్ముడిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి తక్కువ టైంలోనే హీరోగా మంచి గుర్తింపును సొంతం చేసుకున్నాడు. ఇక గతేడాది బేబి సినిమాతో బ్లాక్ బస్టర్ కూడా ఖాతాలో వేసుకున్నాడు. అయితే ఈ కుర్ర హీరో సినిమాలకు సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. 90'స్. ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ అనే వెబ్ సిరీస్‌తో సూపర్ హిట్ అందుకున్నాడు దర్శకుడు ఆదిత్య హాసన్ టాలీవుడ్ నటుడు శివాజీ కీలక పాత్రలో నటించిన ఈ సిరీస్‌లో వాసంతిక, రోహన్, స్నేహల్ కామత్ కీలక పాత్రల్లో నటించారు. ఈటీవీ విన్‌లో విడుదలైన ఈ సిరీస్ సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ వెబ్ సిరీస్ అనంతరం దర్శకుడు ఆదిత్య హాసన్ ఎటువంటి కొత్త ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేయలేదు. ఇప్పుడు తాజాగా ఆయన నెక్స్ట్ ప్రాజెక్ట్‌ను ఆనంద్ దేవరకొండతో చేయబోతున్నట్లు సమాచారం. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రానుండగా.. సితార ఎంటర్‌టైనమెంట్స్, ఫోర్చున్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌లపై నాగవంశీ ఈ సినిమాను నిర్మించబోతున్నాడు.







## విజయ్ దేవరకొండ హీరోగా పుష్ప 3

### నిజం సుకుమార్‌కే తెలియాలి!

సోషల్ మీడియా వచ్చాక జనాల్లో క్రియేటివిటీ పెరిగిపోయింది. వార్తలు వండటంలో ఒక్కొక్కరూ ఆరితేరిపోతున్నారనే చెప్పాలి. వాటిల్లో ఎక్కువ శాతం గాలివార్తలే ఉండటం చేత, నిజాలు చెప్పినా నమ్మే పరిస్థితి ప్రస్తుతం సమాజంలో లేదు. రీసెంట్‌గా ఓ ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నది. వివరాల్లోకెళ్తే.. 'పుష్ప 2' హిట్ అవ్వడంతో 'పుష్ప3' ప్రస్తుతం చర్చనీయాంశమైంది. 'పుష్ప2' ఎండింగ్‌లో 'పుష్ప 3–ర్యాంపేజ్' అంటూ మూడో పార్ట్‌ని దర్శకుడు సుకుమార్ ప్రకటించేశారు. దాంతో ఇప్పుడు 'పుష్ప 3' గురించి ఆసక్తికరమైన ఓ వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో హల్‌చల్ చేస్తున్నది. 'పుష్ప 3' విజయ్ దేవరకొండ కథానాయకుడిగా ఉంటుందనేది ఈ వార్త సారాంశం. బాంబ్ బ్లాస్టింగ్‌లో శ్రీవల్లి మినహా పుష్పరాజ్ అండ్ ఫ్యామిలీ చనిపోతారట. శ్రీవల్లికి విజయ్ దేవరకొండ పుడతాడట. మూడో పార్టంతా దేవరకొండ చుట్టూనే తిరుగుతుందట. ఇందులో నిజం ఎంతుందో తెలీదుకానీ.. వార్త మాత్రం బలంగానే వినిపిస్తున్నది. వినడానికి కూడా గమ్మత్తుగా ఉంది. మరి ఇందులో నిజం ఆ సుకుమార్‌కే తెలియాలి.

## బాక్సాఫీస్‌పై 'పుష్పరాజ్' విధ్వంసం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'పుష్ప ది రూల్' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన ఈ సినిమా డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ టాక్‌తో కలెక్షన్ల వర్షం కురిపిస్తుంది. ఈ సందర్భంగా నాలుగో రోజు కలెక్షన్స్‌కు సంబంధించి అప్‌డేట్ ఇచ్చింది చిత్రబృందం. 'పుష్ప ది రూల్' ప్రపంచవ్యాప్తంగా మొదటిరోజు రూ.294 కోట్ల వసూళ్లు రాబట్టిందని మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. రెండో రోజు ఏకంగా రూ.155 కోట్ల వసూళ్లను సాధించింది. దీంతో రెండు రోజుల్లో రూ.449 కోట్ల కలెక్షన్స్ సాధించింది ఈ చిత్రం. అయితే మూడో రోజు శనివారం కావడంతో రూ.172 కోట్ల వసూళ్లను రాబట్టగా.. 3 రోజులకు కలిపి రూ.621 కోట్ల వసూళ్లను సాధించింది. తాజాగా ఆదివారం నాడు సునామీ సృష్టించింది ఈ చిత్రం నాలుగో రోజు ఏకంగా.. 208 కలెక్షన్స్ రాబట్టి మొత్తం ఇప్పటివరకు రూ.829 కోట్ల వసూళ్లను సాధించింది. మరో రెండు రోజుల్లో ఈ చిత్రం రూ.1000 కోట్లు క్రాస్ చేస్తుందని ట్రేడ్ వర్గాల అంచనా. ఇదిలావుంటే నార్త్‌లో కూడా తన సత్తా చూపిస్తున్నాడు పుష్ప రాజ్. మొదటి రోజు హిందీలో రూ.72 కోట్ల కలెక్షన్లు రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు రూ.59 కోట్లు రాబట్టింది. ఇక మూడో రోజు అయితే ఏకంగా రూ.74 కోట్ల వసూళ్లను రాబట్టింది. దీంతో మొదటి రోజున సాధించిన రూ.72 కోట్ల కలెక్షన్లు అధిగమించి తన రికార్డును తానే తిరగరాశాడు అల్లు అర్జున్. అయితే ఆదివారం కూడా ఈ రికార్డులు బద్దలయ్యింది. ఆదివారం రోజున ఏకంగా రూ.86 కోట్ల వసూళ్లతో ప్రభంజనం సృష్టించాడు పుష్పరాజ్. దీంతో నాలుగు రోజుల్లోనే బాలీవుడ్‌లో రూ.294 కోట్ల వసూళ్లను రాబట్టి చరిత్ర సృష్టించాడు.

# ఆ బాధ్యత మీరే తీసుకోవాలి..

-మొదటిపేజీ తరువాయి

చర్చ జరగాలని కోరలేదని ఉండవల్లి అరుణ్‌కుమార్ తెలిపారు. అందుకే ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని పార్లమెంటు ఉభయ సభల్లోనూ విభజన జరిగిన తీరు, తద్వారా మనకు జరిగిన అన్యాయంపై చర్చకు నోటీసులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టులో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై త్వరితగతిన ఓ కొలిక్కి తీసుకురావాలని కోరారు.

ఉండవల్లి లేఖ..

గౌరవనీయులైన పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్ గారికి .

ది. 18-2-2014న రాష్ట్ర విభజన బిల్లు విషయమై ఏ విధమైన చర్చా జరగకుండా..ఎంతమంది విభజనకు అనుకూలమో%ఔ% ఎంతమంది వ్యతిరేకమో డివిజన్ ద్వారా లెక్క తేల్చకుండా, తలుపులు మూసేసి(డివిజన్ జరిగితేనే తలుపులు మూస్తారు) టెలివిజన్ ప్రత్యక్ష ప్రసారం నిలిపివేసి, రాష్ట్ర విభజన జరిగిపోయిందని లోక్ సభలో ప్రకటించిన విషయం మీకు తెలిసిందే.

ఈవిషయమై నేను సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పదేళ్లుగా నడుస్తూనే ఉంది. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం కనీసం కౌంటర్ దాఖలు చేయలేదు.

18-2-2018న మీ చే ఏర్పాటు చేయబడిన ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ, కేంద్రం నుంచి ఆంధ్రప్రదేశ్ కు రావాల్సిన బకాయిలు రూ. 74542 కోట్లుగా లెక్క తేల్చింది.

16-7-2018న అప్పటి ముఖ్యమంత్రి గౌరవ శ్రీ చంద్రబాబునాయుడు గారిని కలిసి లోక్ సభలో జరిగిన అఘాయిత్యం గురించి వివరించాను. నేను చూపించిన లోక్ సభ రికార్డులను పరిశీలించిన చంద్రబాబునాయుడు గారు నా వాదనతో ఏకీభవించి, లోక్ సభలో ఈవిషయం చర్చించేందుకు నోటీసు ఇవ్వాలని, అలాగే సుప్రీంకోర్టులో రాష్ట్రం తరుపున అఫిడవిట్ దాఖలు చేయాలని నిర్ణయించారు. కారణాలేమైనప్పటికీ అవి అమలు కాలేదు.

29-1-2019న విజయవాడలో నేను ఏర్పాటు చేసిన సమావేశానికి వైఎస్సార్సీపి, మార్క్సిస్టు పార్టీలు తప్ప మిగిలిన ముఖ్యమైన పార్టీలకు చెందిన నాయకులంతా హాజరయ్యారు. జనసేన పార్టీ అధ్యక్ష హెరీదాలో మీరే ఈసమావేశానికి స్వయంగా హాజరవడంతో సమావేశం ప్రాముఖ్యతను సంతరించుకుంది. 2019 ఎన్నికల తరువాత ఎవరు అధికారంలోకి వచ్చినా, మనకు జరిగిన అన్యాయం విషయమై పార్లమెంటులో చర్చించాలని, సుప్రీంకోర్టులో ప్రస్తావించాలని ఆ రోజున సమావేశంలో తీర్మానించుకున్నాం. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీపి అధికారంలోకి వచ్చింది. వెంటనే నేను ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి(చంద్రబాబుగారికి రాసినట్టే) ఒక లేఖ రాశాను. ఆంధ్రప్రదేశ్ కు జరిగిన అన్యాయం గురించి ప్రస్తావించాలని, సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరుపున అఫిడవిట్ దాఖలు చేయాలని, నాటి ప్రధాని రాజ్యసభలో ఇచ్చిన హామీల



విషయమై గట్టిగా నిలదీయాలని కోరాను. గౌరవ జగన్మోహన్ రెడ్డి గారి కార్యాలయం నుంచి నాకే సమాధానమూ రాలేదు.

4-3-2022న సుప్రీంకోర్టు విచారణలో ఉన్న నా రిట్ పిటిషన్ లో మార్పులు చేశాను. రాజ్యాంగ విరుద్ధంగా జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను దృష్టిలో ఉంచుకుని 'ఇక ముందు రాష్ట్రాల విభజన ఎలా చేయాలో స్పష్టమైన గైడ్ లైన్స్ ఇవ్వమని, విభజన ద్వారా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ కు విభజన చట్ట ప్రకారం ఇస్తామన్నవి, రాజ్యసభలో ప్రధాన మంత్రి ఇస్తామని వాగ్దానం చేసినవి ఇప్పించమని, ఆర్థిక ఒడిదుడుకుల నుంచి బైటపడేసేలా తగు ఆర్డర్లు ఇమ్మని కోరాను.

28-11-2022న సుప్రీంకోర్టులో ఒక అనూహ్యమైన సంఘటన జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున కోర్టుకు హాజరైన సీనియర్ అడ్వకేట్ శ్రీ అభిషేక్ సింఘ్వీ వాదిస్తూ%ఔ% ఇన్నేళ్ల తరువాత ఈకేసును విచారించడం తేనెతుట్టెను కదిలించినట్టవుతుంది కాబట్టి ఈకేసును ఇక మూసివేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున హాజరైన న్యాయవాది ఈవిధమైన వాదన చేయడం నన్నే కాకుండా ఆరోజు కోర్టులో ఉన్న తెలుగు లాయర్లందర్నీ విస్మయానికి గురిచేసింది. సింఘ్వీ చేసిన వాదనను నాతో పాటు మిగతా లాయర్లందరూ గట్టిగా వ్యతిరేకించారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా జరిగిన ప్రక్రియపై విచారణే అనవసరమనడం, కేంద్రం కనీసం కౌంటర్ కూడా" దాఖలు చేయకపోవడం కోర్టు దృష్టికి తెచ్చాం.

23-2-2023న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూణ్ణాళ్ల క్రితం అభిషేక్ సింఘ్వీ చేసిన వాదనతో ఏకీభవించకుండా, ఆంధ్రప్రదేశ్ కు రాజ్యాంగ విరుద్ధంగా జరిగిన విభజన వల్ల జరిగిన నష్టాలన్నీ వివరిస్తూ, నా వాదనను బలపరుస్తూ కౌంటర్ దాఖలు చేసింది.

అటు పార్లమెంటులో%ఔ%.ఈపదేళ్లలో, ఫిబ్రవరి 2014 నాడు ఉభయ సభల్లో జరిగిన ప్రహసనం గురించి టిడిపి వారు గానీ, వైఎస్సార్సీపీ వారు గానీ చర్చకు నోటీసు ఇవ్వలేదు. నేను మన సభ్యులందరినీ ఈవిషయం పార్లమెంటులో చర్చించవలిసిందిగా కోరుతూనే ఉన్నాను. మనందరమూ ఆంధ్రకు జరిగిన అన్యాయం గురించి నిరంతరం మాట్లాడుతూనే ఉంటాం గానీ పార్లమెంటులో ఆ సంఘటన మీద, ఎందుకో గానీ చర్చించేందుకు ఇష్టపడటం లేదు. 7.2.2018న సాక్షాత్తూ భారత ప్రధాని నరేంద్రమోడీ గారు లోక్ సభలో మాట్లాడుతూ "మీరు పార్లమెంటు తలుపులు మూసేశారు. సభ ఆర్డర్ లో లేదు. ఆంధ్రప్రజల మనోభావాలను విస్మరించారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మీరే విత్తనాలైతే ఆంధ్రాలో నాటారో%ఔ%. నాలుగేళ్లయినా విభజన సమస్యలు ఇంకా రగులుతూనే ఉన్నాయి." అన్నారు.

8-2-2022న నరేంద్రమోడీ గారు రాజ్యసభలో మాట్లాడుతూ "మైకులా పేశారు, చిల్లీ స్ప్రే వాడారు. అసలు చర్చే లేదు. ఇదేనా ప్రజాస్వామ్యం%ఔ% ఇలాగేనా చేయటం" అంటూ నిలదీశారు.

5-8-2019న కేంద్ర హెరీంమంత్రి అమిత్ షా గారు రాజ్యసభలో " ఒక్కసారి కళ్లుమూసుకుని ఆరోజున రాష్ట్ర విభజన మీరెలా చేశారో గుర్తుకు తెచ్చుకోండి%ఔ%సభ్యులందర్నీ బైటకు పంపేసి, తలుపులు మూసేసి, ప్రత్యక్ష టీవీ ప్రసారాలు ఆపేసి, ఆంధ్ర-తెలంగాణాలను విడదీశారు. అంటూ దుయ్యబట్టారు.

6-8-2019న అమిత్ షా గారు లోక్ సభలో " ఈసభ ద్వారా ఆంధ్ర-తెలంగాణా ప్రజలకే కాక యావత్ దేశ ప్రజలకూ చెప్పదలిచాను. ఏమి చర్చించారు. ఒక ప్రతిపాదన పంపారు. మూడింట రెండొంతుల మెజార్టీతో అసెంబ్లీ తిరస్కరించింది. ఉభయ సభలూ తిరస్కరించాయి. ముఖ్యమంత్రి రాజీనామా చేశారు. అయినా రాష్ట్ర విభజన చేసేశారు. ఏం చర్చించారు.!? లోక్ సభ తలుపులు మూసేసి, మార్షల్స్ ఎంపిలను ఎత్తి బయట పారేసి, బ్లాక్ డే ఈ వేళ కాదు. ఆరోజు బ్లాక్ డే. ఆరోజున మీరు పార్లమెంటు పవిత్రతను దిగజార్చిన రోజు" అంటూ ధ్వజమెత్తారు.

పార్లమెంటులో దేశ ప్రధాని, హెరీంమంత్రి ఆంధ్రప్రదేశ్ కు ఏ విధంగా అన్యాయం జరిగిందో పలుమార్లు ప్రస్తావించారు గానీ%ఔ% మన రాష్ట్ర ఎంపిలు మాత్రం సభలో ప్రధాని, హెరీంమంత్రుల ప్రకటనలపై చర్చ జరగాలని కోరలేదు. "ఇన్నేళ్లయి పోయాక ఇప్పుడిక ఏం లాభం" అంటూ కొందరంటారు. ఎక్కడైతే మన నోరునొక్కి సభా నిబంధనలను తుంగలో తొక్కి భారత రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించారో%ఔ% అక్కడే మనకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటాలి అనేదే నా వాదన. చంద్రబాబు గారికి, మీకూ పార్లమెంటు రికార్డులు చూపించి మనఎంత తీసిపారేశారో వివరించడం జరిగింది. ఇప్పుడు మీరిద్దరూ భారతీయ జనతా పార్టీతో కలిసి రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ అధికారంలోకి రావడం%ఔ% విభజన సమయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణాలోనూ, సహకరించిన భారతీయ జనతా పార్టీ కేంద్రంలోనూ అధికారంలో ఉండటం%ఔ%. మన రాష్ట్రానికి రావాల్సినవి రాబట్టుకోవడానికి, జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ఇదే సరైన సమయమని నా భావన. మీరీ విషయమై శ్రద్ధ తీసుకుని, పార్లమెంటు ఉభయ సభల్లోనూ విభజన జరిగిన తీరూ తద్వారా మనకు జరిగిన అన్యాయం విషయమై చర్చకు నోటీసులిప్పించాలనీ, సుప్రీంకోర్టులో చాలా కాలంగా పెండింగ్ లో పడిపోయిన రాష్ట్ర విభజన అంశాన్ని త్వరితగతిన ఒక కొలిక్కి తీసుకురావాలని కోరుతున్నాను.

# అసలు జగన్‌కు మతిస్థిమితం ఉందా

-మొదటిపేజీ తరువాయి

శాఖామంత్రి మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రశ్నించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. అసెంబ్లీలో తీర్మానం చేసి చప్పట్లు కొట్టారు తప్ప గత ప్రభుత్వం దిశాచట్టం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అసలు దిశకు దిశానిర్దేశం ఏమైనా ఉందా... ఒక అమ్మాయి బలైనప్పుడు ఏడు రోజుల్లోగా ఎంక్వైరీ అయిపోవాలన్నారు. 14 రోజుల్లో చార్జి షీట్ వేయాలని... ఇలా ఒక్క కేసు అయినా ఇన్వెస్టిగేషన్ చేయగలిగారా అని నిలదీశారు.

**కఠినమైన శిక్షలు...**

2023లో భారతీయ న్యాయ సంహిత అమలులోకి వచ్చాక కఠినమైన శిక్షలు ఇలాంటి నేరాలకు అందులో పొందుపర్చారని తెలిపారు. మాజీ సీఎం జగన్ పప్పు, తుప్పు అన్నారని.. చివరకు తుక్కు ఊడి పోయి 11 సీట్లతో మిగిలారంటూ ఎద్దేవా చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడంతో మాజీ ముఖ్యమంత్రికి మతి స్థిమితం ఉందా లేదా అనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. తాము మరోసారి అధికారంలోకి వస్తే చంద్రబాబును జైల్లో పెడతాను అంటున్నారని.. ఒక సారి పెట్టినందుకు ఏమైందో ఇంకా తెలిసి రాలేదా అని ప్రశ్నించారు.

**మందుల రూపంలో అవినీతి...**

కార్మిక శాఖలో అయిదు సంవత్సరాలు గత ప్రభుత్వ నిర్వాకంతో కేంద్రం నిధులు వెనెక్కి వెళ్లిపోయాయన్నారు. 2021-22 లో 3593మంది భీమా అప్లై చేస్తే 953 మందికే



ఇచ్చారని తెలిపారు. కార్మికుల దేహాలపై చిల్లర ఏరుకున్నారంటూ మండిపడ్డారు. సూళ్లూరుపేటలో ఒకే సంవత్సరంలో 48 మెడికల్ క్యాంపులు పెట్టాన్నారు. అక్కడ ఏది బడితే అది మందుల రూపంలో ఇచ్చి దుర్వినియోగం, అవినీతికి పాల్పడ్డారని వ్యాఖ్యలు చేశారు. కార్మికుడి ఆరోగ్యంపై ఎలాంటి చిత్తశుద్ధి గత ప్రభుత్వానికి లేదన్నారు. అప్పట్లో ప్రతి శాఖలో అవినీతిమయమే అని వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు నాయుడు మొదటి మీటింగ్‌లోనే కక్షసాధింపులు ఉండవు అని తెలిపారన్నారు. ఫ్యాక్టరీలలో జరిగే ప్రమాదాలపై వసుద మిశ్రా ఆధ్వర్యంలో ఓ కమిటీ వేశారని తెలిపారు. ఆవిడ నివేదిక అందించాక దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు.

**వారిని ఉపేక్షించం...**

ఫ్యాక్టరీల్లో యాక్సిడెంట్స్ జరగకుండా చూస్తామన్నారు. మహిళలను ఇబ్బంది పెడుతూ పోస్టులు పెట్టేవారిని ఉపేక్షించేది లేదని సీఎం స్పష్టం చేశారన్నారు. జగన్ అవగాహన లేని మాటలు మాట్లాడి ప్రజల్లో చులకన అవ్వద్దంటూ హితవుపలికారు. 96 డిస్పన్సరీలు ఉన్నాయని... వీటికి సంబంధించి ఇండెండ్‌లు పెట్టామన్నారు. యలమంచిలిలో ఈఎస్ఐ ఆసుపత్రికి శంఖుస్థాపన చేశామన్నారు. అమరావతిలో 150 బెడ్ల ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న ఫ్యాక్టరీలలో 256 హైరిస్క్ అని గత ప్రభుత్వంలో గుర్తించారన్నారు. ఈ ఫ్యాక్టరీల భద్రతపై సేఫ్టీ ఆడిట్ చేయడానికి 70 కంపెనీలు ఉండగా కేవలం 4 కంపెనీలకు ఇచ్చారన్నారు. దీంతో ఆయా కంపెనీలు తప్పుడు రిపోర్టులు ఇచ్చాయని తెలిపారు. అందుకే ఎలాంటి పొరపాటు జరగకుండా సేఫ్టీ ఆడిట్ విషయంలో నిబంధనలు కఠినతరం చేశామని చెప్పారు. ఆడిట్ చేసే సంస్థకు 25 సంవత్సరాలు ఎక్స్పీరియన్స్ ఉండాలనే నిబంధనను పెట్టామన్నారు. టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు లేఖ రాయవచ్చని.. సీఎం దృష్టికి తన అభిప్రాయాన్ని తీసుకెళ్లవచ్చని.. సీఎం దానిపై పరిశీలించి చర్యలు తీసుకుంటారని తెలిపారు. గత అయిదేళ్లు భవన నిర్మాణ కార్మికులకు పథకాలు కూడా జగన్ సర్కార్ తీసేసిందన్నారు. ఇసుక దొరకకుండా చేసి భవన నిర్మాణ కార్మికులకు పనులు లేకుండా చేశారని మంత్రి వాసంశెట్టి సుభాష్ వ్యాఖ్యలు చేశారు.

# ఆపరేషన్ గరుడలో దిమ్మ తిరిగే నిజాలు

**విశాఖపట్టణం :** ఈ ఏడాది మార్చిలో కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ 'ఆపరేషన్ గరుడ' చేపట్టి విశాఖపట్నం పోర్టులో 25 టన్నుల ఇనాక్టివ్ డ్రైడ్ ఈస్ట్ ఉన్న కంటైనర్‌ని స్వాధీనం చేసుకుంది.డ్రైడ్ ఈస్టులో డ్రగ్స్ సబ్‌స్టాన్స్ ఉన్నట్లు అనుమానం ఉందని, అందుకే ఈ కంటైనర్‌ని సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు అప్పుడు సీబీఐ పేర్కొంది.ఎనిమిది నెలల తర్వాత.. అంటే డిసెంబర్ మొదటి వారంలో ఈ కంటైనర్‌లో ఉన్నది కేవలం ఇనాక్టివ్ డ్రైడ్ ఈస్ట్ మాత్రమేనని, డ్రగ్స్ కాదని విశాఖ కోర్టు (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్ కోర్టు)కు సీబీఐ రిపోర్టు అందించింది.దీని ఆధారంగా ఆ కంటైనర్‌ను విడుదల చేసినట్లు విశాఖపట్నం కస్టమ్స్ ప్రిన్సిపల్ కమిషనర్ ఎన్.శ్రీధర్ చెప్పారు.ఈ కంటైనర్‌లోని డ్రైడ్ ఈస్ట్‌లో డ్రగ్స్ కలిపివున్నట్లు అనుమానిస్తున్నామని, అందులో భాగంగానే కంటైనర్‌ను సీజ్ చేసినట్లు మార్చి 21న విడుదల చేసిన ప్రకటనలో సీబీఐ పేర్కొంది.ఎనిమిది నెలల తర్వాత, ఆ కంటైనర్‌లో ఎలాంటి డ్రగ్స్ ఆనవాళ్లు లేవని, కేవలం డ్రైడ్ ఈస్టేనని కోర్టుకు సమర్పించిన పత్రాల్లో పేర్కొంది. పోర్టులో డ్రైడ్ ఈస్ట్ కంటైనర్‌లో డ్రగ్స్ అనవాళ్లు ఉన్నట్లు అనుమానించామని, ఆ తర్వాత శాంపిల్స్‌ను పరీక్షకు పంపగా.. వాటిలో డ్రగ్స్ అవశేషాలేమీ లేవని రిపోర్టు వచ్చినట్లు కోర్టుకు ఇచ్చిన నివేదికలో సీబీఐ పేర్కొంది.డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్, 1985 ప్రకారం 2024 మార్చి 22న కేసు (బీ/ఐ 52-ం) నమోదు చేసి కంటైనర్ నుంచి సేకరించిన 100 శాంపిల్స్‌ను పరీక్షల కోసం పంపించాం. దీనికి సంబంధించిన ఫలితాలను దిల్లీలోని సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ (సీఎఫ్ఎస్ఎల్) జూన్ 21న అందజేసింది. ఇందులో ఎటువంటి నార్కోటిక్ డ్రగ్స్ కానీ, సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ కానీ లేవని పేర్కొంది" అని సీబీఐ విశాఖ ఎన్డీపీఎస్ కోర్టుకు తెలిపింది.ఆ తర్వాత, సీజ్ చేసిన కంటైనర్‌ను సంధ్య ఆక్వాకు అప్పగించాలని కోర్టు ఆదేశాలిచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు, సంధ్య ఆక్వా కంపెనీకి అప్పగించినట్లు విశాఖ కస్టమ్స్ అధికారులు తెలిపారు."సీబీఐ విచారణ ముగిసింది. కంటైనర్‌లోని డ్రైడ్ ఈస్ట్‌లో ఎలాంటి డ్రగ్ సబ్‌స్టాన్స్ ఉన్నట్లు తేలలేదని సీబీఐ కోర్టుకు సమర్పించిన క్లోజర్ రిపోర్టులో పేర్కొంది. దాంతో మేం కంటైనర్‌ని విడుదల చేశాం" అని విశాఖపట్నం కస్టమ్స్ ప్రిన్సిపాల్ కమిషనర్ ఎన్.శ్రీధర్ తెలిపారు.ఏపీలో ఎన్నికల హడావుడి ఉన్న సమయంలో.. అంటే, ఈ ఏడాది మార్చి 21న విశాఖ పోర్టులో 25 టన్నుల డ్రగ్స్ దొరికాయంటూ వార్తలు గుప్పుమన్నాయి. ఆ తర్వాత రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా విశాఖలో దొరికిన అనుమానిత డ్రగ్స్ కంటైనర్ పైనే చర్చ జరిగింది.మరోవైపు రాజకీయ పార్టీలు ఈ కంటైనర్ మీదంటే, మీదంటూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నాయి.ఆ కంటైనర్‌ను ఆర్డర్ చేసిన సంధ్య ఆక్వా కంపెనీ ప్రతినిధులు మాత్రం తమకు రాజకీయ పార్టీలతో ఎలాంటి సంబంధం లేదని చెప్పారు.బ్రెజిల్‌లోని డ్రైడ్ ఈస్ట్ సప్లై చేసే కంపెనీకి విశాఖపట్నంలోని సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ కంపెనీ 25 టన్నుల డ్రైడ్ ఈస్ట్‌ను విశాఖకు డెలివరీ

## 17న మంగళగిరికి రాష్ట్రపతి

-మొదటిపేజీ తరువాయి



ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఇందుకు సంబంధించి వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్రపతి పర్యటన విజయవంతానికి చర్యలు తీసుకోవాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. తాత్కాలిక కార్యక్రమం ప్రకారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17వ తేదీన ఉ.11.20గం.లకు భారత వాయుసేన విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారు.తదుపరి అక్కడి నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి మధ్యాహ్నం 12.05 గం.లకు మంగళగిరి ఎయిమ్స్ కు చేరుకుని అక్కడ జరిగే ఎయిమ్స్ ప్రథవ స్నాతకోత్సవంలో పాల్గొన్న అనంతరం గన్నవరం విమానాశ్రనం నుండి తిరిగి ప్రయాణం అవుతారని తెలిపారు. భారత రాష్ట్రపతి పర్యటనలో రాష్ట్ర గవర్నర్,రాష్ట్ర ముఖ్యమంత్రి,కేంద్ర,రాష్ట్ర మంత్రులు తదితర ప్రముఖులు పాల్గోనున్నందున అందుకనుగుణంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. అనంతరం ఆయా శాఖల పరంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై శాఖల వారీగా ఆదేశాలు జారీ చేశారు.గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతం పలికే ఏర్పాట్లు సహా మంగళగిరి ఎయిమ్స్ లో స్నాతకోత్సవం పూర్తయి వెళ్ళే వరకూ గల ఏర్పాట్లన్నీ పటిష్టంగా చేపట్టాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. ఈసమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి.కృష్ణబాబు వైద్య ఆరోగ్యశాఖ పరంగా చేపట్టనున్న ఏర్పాట్లను సిఎస్ కు వివరించారు.ఈసమావేశానికి వర్చువల్ గా పాల్గొన్న డిజిపి ద్వారకా తిరుమల రావు పోలీస్ బందోబస్తు ఇతర ఏర్పాట్ల గురుంచి వివరించారు.అలాగే కృష్ణా,ఎన్టిఆర్,గుంటూరు జిల్లాల కలక్టర్లు బాలాజీ,లక్ష్మీష,నాగలక్ష్మి రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను సిఎస్ కు వివరించారు.ప్రోటోకాల్ విభాగం అనదపు సంచాలకులు మోహన్ తొలుత రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి వివిధ శాఖల పరంగా చేయాల్సిన ఏర్పాట్లను వివరించారు. ఈసమావేశంలో మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్,గన్నవరం విమానాశ్రయం డైరెక్టర్ సహా పలువురు వివిధ శాఖల అధికారులు వర్చువల్ గా పాల్గొని వారి వారి శాఖల చేస్తున్న ఏర్పాట్లను సిఎస్ కు వివరించారు.

## నేటి నుంచి కలెక్టర్ల సమావేశం

-మొదటిపేజీ తరువాయి

నెలల్లోనే రెండవ సారి సమావేశం నిర్వహిస్తోంది. సమావేశం మొదటి రోజున ఆర్టీజీఎస్, వినతుల పరిష్కారం, గ్రామ-వార్డు సచివాలయాలు, వాట్సాప్ గవర్నెన్స్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌పై చర్చిస్తారు. మధ్యాహ్నం నుంచి వ్యవసాయం, పశుసంవర్ధక, హార్టికల్చర్, పౌర సరఫరాలు, అడవులు, జలవనరులు, పంచాయతీరాజ్, నరేగా, రూరల్ వాటర్ సప్లై, సెర్ప్, పట్టణాభివృద్ధి, సీఆర్డీయే, శాంతి భద్రతలు వంటి అంశాలపై కాన్ఫరెన్స్‌లో చర్చిస్తారు. రెండో రోజు పరిశ్రమలు, ఐటీ, ఇండస్ట్రీస్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్, విద్యుత్, మానవవనరులు, ట్రాన్స్ పోర్ట్, రోడ్లు-భవనాలు, హౌసింగ్, హెల్త్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమం, రెవిన్యూ, ఎక్సైజ్, మైన్స్, డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ ప్లాన్స్ వంటి వివిధ అంశాలపై అధికారులతో సీఎం చర్చిస్తారు. ఈ సమావేశంలో మంత్రులు, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారు.

## ఇప్పటికైనా మీ ముసుగు తీయండి సార్..



-మొదటిపేజీ తరువాయి

కడప ఉక్కు సీమ ప్రజల హక్కు అని షర్మిల తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో కేంద్రమే SAIL ఆధ్వర్యంలో నిర్మించి ఇచ్చేలా కాంగ్రెస్ సారథ్యంలోని %ఖూా% ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. విభజన చట్టంలోనూ పెట్టిందని తెలిపారు. కానీ అధికారంలోకి వచ్చిన బీజేపీ సర్కార్ విభజన హామీలను కాల రాసిందని మండిపడ్డారు. సీమ ప్రజల మనోభావాలను దెబ్బతీసిందని అన్నారు. కడప ప్రజలకు తీరని ద్రోహం చేసిందని.. తిరుపతి వేదికగా కడప స్టీల్ పై హామీ ఇచ్చిన మోదీ తర్వాత సాధ్యం కాదని, సొంత గనులు లేకుండా కష్టమని, లాభదాయకంగా లేదని సన్నాయి నొక్కులు నొక్కారని విమర్శించారు. కడప స్టీల్‌పై మీ వైఖరి ఏంటి ? కేంద్ర ఉక్కు శాఖ మంత్రి ప్రకటనకు మీరిచ్చే సమాధానం ఏంటి ? అసలు కేంద్రం పరిశీలనలో లేదనడం మీరు సమర్ధిస్తారా ? కడప స్టీల్ ప్లాంట్ కడతారా ? కట్టరా? దీనిపై సూటిగా సమాధానం చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నించారు. ఇప్పటికైనా స్టీల్ ప్లాంట్‌పై మీ ముసుగు తీయండి సార్ అని వ్యాఖ్యానించారు. అనాడు బీజేపీ మోసం చేసిందని, కేంద్రం సహకరించకపోయినా.. రాష్ట్ర ప్రభుత్వమే ప్లాంట్ కడుతుందని ఒకసారి మీరు కొబ్బరి కాయ కొడితే%ఔ% రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ భాగస్వామ్యం ఉండాలని మాజీ ముఖ్యమంత్రి జగన్ రెండు సార్లు టెంకాయలు కొట్టారని అన్నారు. నాలుగు సార్లు శంకుస్థాపన జరిగి ఒక్క అంగుళం కూడా ముందుకు కదలని ప్రాజెక్టు ప్రపంచంలో ఏదైనా ఉందంటే అది కడప స్టీల్ మాత్రమే అని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ మూడో సారి అధికారంలో ఉందంటే మీ మద్దతు తోనే అని చంద్రబాబును ఉద్దేశించి షర్మిల అన్నారు. మీకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం అనుకుంటే, మోదీ ఇచ్చిన పదవులు ముఖ్యం కాకపోతే, విభజన హక్కు ప్రకారం కడప స్టీల్ ను కేంద్రం నిర్మించి ఇచ్చేలా ప్రకటన చేయించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. లేకుంటే భేషరతుగా రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పి బీజేపీ కి ఇచ్చిన మద్దతు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రం సహాయం లేకుండా రాష్ట్రమే నిర్మించే పనికి మోదీకి భజన చేయాల్సిన అవసరం ఉందా.. తేల్చుకోవాలని హెచ్చరించారు.

## రాజ్యసభ స్థానాలకు నామినేషన్ వేసిన కూటమి అభ్యర్థులు

ఏపీలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలకు సీఎం చంద్రబాబు నిన్న కూటమి తరఫున అభ్యర్థులను ప్రకటించడం తెలిసిందే. టీడీపీ నుంచి బీదా మస్తాన్ రావు, సానా సతీశ్, బీజేపీ నుంచి ఆర్.కృష్ణయ్య కూటమి తరఫున బరిలో దిగుతున్నారు. ఈ నేపథ్యంలో, కూటమి అభ్యర్థులు నేడు నామినేషన్లు దాఖలు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. ఏపీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర సమస్యలను పెద్దల సభలో లేవనెత్తుతామని తెలిపారు. కాగా, కూటమి అభ్యర్థులకు మద్దతుగా మూడు పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు భారీగా తరలి వచ్చారు. ఖాళీగా ఉన్న ఈ మూడు రాజ్యసభ స్థానాలకు ముగ్గురు మాత్రమే నామినేషన్లు వేయడంతో వీరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.